ANDHRA BHOOMI Phones: Editorial — 74003
SECUNDERABAD ANDHRA PRADESH Office — 72244

Largest Circulated Telugu Daily Published From The Capital

ఉదయం * * Regd. A-309

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

సంపుటి 6: సంచిక 298 ★ సికిందరాబాద్ 2-8-1966 మంగళవారం ★ 6 పేజీలు: 8 పైసలు

ఆంధ్రభూమి చందా రేట్లు

	నేరుగా ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
	రు.	రు.	రు.
సంవత్సరానికి	33-00	38-00	40-00
అర్ధ సంవత్సరానికి	16-50	17-50	21-00
మూడు నెలలకు	8-25	9-25	11-00
ఒక నెలకు	2-75	—	—

గొప్ప తగ్గింపు అమ్మకం
10% నుంచి 30% వరకు
1వ తారీఖు నుంచి ఆగస్టు నెలాఖరు వరకు
కంచి, బెంగుళూరు, బనారసు, ధర్మవరం, సిల్కు చీరలు, అన్నిరకాల హాండ్‌లూమ్ కాటన్ చీరలు దొరుకును
బెజుగం వెంకయ్య
(B. VENKIAH)
పట్టుల వ్యాపారం న్యూ ప్రతిరోడ్డు సికింద్రాబాద్
ఫోన్: షాపు: 72848 రెసిడెన్సు: 72896
(kuchi)

ప్రభుత్వ ఆర్థిక విధానాలు దేశ స్వాతంత్ర్యానికే హానికరం

అవిశ్వాసతీర్మానంపై చర్చసందర్భంగా లోక్‌సభలో హీరేన్ ప్రభృతుల హెచ్చరిక

న్యూఢిల్లీ, ఆగస్టు 1 (యు. ఎన్. ఐ)

శ్రీమతి ఇందిరాగాంధి ప్రభుత్వంపై కమ్యూనిస్టు సభ్యులు ప్రతిపాదించిన విశ్వాసరాహిత్య తీర్మానంపై నేడు లోక్‌సభలో చర్చ ప్రారంభమైంది. కమ్యూనిస్టుపార్టీ, స్వతంత్ర పార్టీల నాయకులు నేడు ప్రభుత్వంపై అతి తీవ్రంగా దాడిచేశారు.

ప్రధాని విదేశాంగ వ్యవహారాల మంత్రి, ప్రధానిశాఖామంత్రి, వాణిజ్య మంత్రి చాలామంది కూర్చొని చర్చలో అత్యధిక భాగాన్ని ఆలకించారు.

తీర్మానాన్ని ప్రతిపాదించిన మిత వాద కమ్యూనిస్టు పక్షం నాయకుడు శ్రీ హిరేన్ ముఖర్జీ చర్చను ప్రారంభిస్తూ రూపాయి విలువను తగ్గించడం వెన్నుపోటు వంటిదనీ, దీనివల్ల దేశ ఆర్థికస్వాతంత్ర్యాన్ని అమ్మివేయడంఆరిగిందనీ, అన్నారు.

మనఆర్థికమంత్రి మరొకరుకాబాయిందే దోలును మోసుకొని తిరిగే వ్యక్తివంటి వాడని ఆయన అన్నప్పుడు సభలో గొల్లుమని నవ్వులు వినిపించాయి.

భారతదేశ అపారవిదేశాల దిగుమతి, విదేశీ సహాయాన్ని నిరసిస్తూ యంగా స్వీకరించడాన్ని ఆయన నిశితంగా విమర్శించారు. నియత్నామ్‌సమస్యపై ప్రభుత్వ విధానాన్ని మార్చుకొన్నందుకుకూడా ఆయన విమర్శించారు. ప్రభుత్వం తన ఆత్మగౌరవాన్ని అమ్మకానికి పెట్టి దేశంలోని ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని ఆయన అన్నారు.

ప్రధానిని, ఆమె సహచరులనూ ఆయన అతితీవ్రంగా విమర్శిస్తూ, ప్రభుత్వం నిర్వర్తించిన అపకీర్తి పాలైందనీ, ప్రజల సహనం నిజంగా నే నశించిపోయిందనీ, దేశంలో ఎక్కడచూచినా, ప్రతి వర్గాన్ని కదలించివా ఆక్రందనలు, అరుపులు, ప్రభుత్వాన్ని విమర్శించడమేనని వినిపిస్తున్నాయి, కనిపిస్తున్నాయని ఆయన అన్నారు.

దేశ గౌరవం, ఆర్థిక స్వాతంత్ర్యాలు అమ్మడం దోపడాన్ని ప్రజలు సహించలేరు అంతర్జాతీయ కుమ్మక్కు దారుల పక్షానికి ప్రభుత్వంలోని ఒక 'ముఠా' ఈ చర్యకు పూనుకోవడాన్ని పార్లమెంటు సహించడానికి వీలులేదు. ఈ దోషులను శిక్షించడం పార్లమెంటు కర్తవ్యం-విధి అని ఆయన అన్నారు.

విశ్వాస రాహిత్య తీర్మానాన్ని అనుమతించాలా, వద్దా అన్న విషయంపై ఇతర ప్రతిపక్షాలను సమర్థించని స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ ఎన్. జి. రంగా శ్రీ ముఖర్జీ పూర్తిగా కమ్యూనిస్టు పద్ధతి విమర్శనే పూనుకొన్నా "రంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించారు.

తన పార్టీకి కూడా ప్రస్తుత ప్రభుత్వంలో విశ్వాసంలేదని ఆయనచెప్పారు. పరిశ్రమల రంగం దేశాన్ని పూర్తిగా బలహీనం చేసిందనీ అది ఒక శాపం కూడా లాభాన్ని సంపాదించలేక పోయిందని ఆయన అన్నారు.

శ్రీ రంగా తన విమర్శను హోమ్ మంత్రి శ్రీ నందా పై కేంద్రీకరిస్తూ, ఒక సంవత్సరకాల వ్యవధిలోగా దేశంలో అవినీతిని అంతా మొదలంతా లేకపోతే తాను రాజీనామా చేస్తానన్న ఆయన మాటను ఎందుకు నిలబెట్టుకోలేదని ప్రశ్నించారు.

పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి పోటీచేసి ఓడిపోయిన వ్యక్తిని ఒక కమిషన్‌కు అధ్యక్షుడుగా నియమించడంలో ఔచిత్యమేమిటి అని ఆయన సవాల్ చేశారు.

"పర్మిట్లు, లైసెన్సులు, కోటాల జబ్బుతో అధికారం చలాయిస్తున్న ప్రభుత్వం ప్రజావిశ్వాసాన్ని చూరగొనలేదని ఆయన అభిప్రాయ పడ్డారు.

ప్రజల ప్రథమ ప్రధాని నివసించిన గృహాన్ని ఒక వస్తుప్రదర్శన శాలగా చేశారు. ప్రస్తుత ప్రధాని రెండవ ప్రధాని నివసించిన గృహాలలో ఉండడంలేదు. నిజామ్ భవనంవంటి మరొక భవనంలో ఉండాలని ఆమె అనుకుంటున్నట్లు ఇవన చెప్పుకొంటున్నారు అని ఆయన అన్నారు

ప్రధాని ఇటీవల ఆంధ్రప్రదేశ్ పర్యటించినప్పుడు ఆమె నివసించిన గృహాలలో వర్షిస్తరు ఇత్యాదులు అమర్చడం కోసం ఒకలక్ష రూపాయలు ఖర్చు చేశారని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ఆరోపణను నీటిపారుదల విద్యుచ్ఛక్తి శాఖలో స్టేట్ మంత్రి డాక్టర్ కే. ఎల్. రావు ఖండించారు.

ప్రధాని సోవియట్ పర్యటనపూర్తి అయిన తరువాత మాస్కోలో విడుదల చేసిన సంయుక్త ప్రకటనను శ్రీ రంగా విమర్శించారు. 1962లో చైనా పశ్చిమ సెక్టార్‌లో ఆక్రమించుకొని, అతివాద కమ్యూనిస్టుల సహాయంతో ప్రభుత్వం నిర్వాటు చేసిఉంటే మన కు సహాయం చేయడానికి ముందుకు వచ్చిన ఇతర దేశాలను మీరు విమర్శించేవారా? అని ఆయన ప్రశ్నించారు.

శ్రీయుతులు హెచ్. ఎన్. మాథుర్, భగవత్ ఝా ఆజాద్ ప్రభుత్వాన్ని గట్టిగా సమర్థించారు. ప్రతిపక్షాలు చేయగలిగిందల్లా ప్రభుత్వంలో విశ్వాసం లేదని మాటాడడమేనని, కనీసం ఒక్క ప్రతిపక్షానికైనా ధైర్యమున్నయి ప్రభుత్వాన్ని నిర్వాటుచేసే బలంలేదని వారు అన్నారు.

తమ అధీనంలోగల శాఖల గురించి

(మిగతా పేజీలో)

లోక్‌సభనుండి ఇద్దరు సభ్యుల బహిష్కరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 1 (పి.టి.ఐ)

లోక్‌సభా కార్యక్రమాలకు పదేపదే అంతరాయం కలిగించారని, తాము అనుమతించని అనేక అంశాలను లేవదీశారని స్పీకర్ శ్రీ హుకుమ్‌సింగ్ నేడు శ్రీ హుకుమ్‌చంద్ కాస్వాయ్, స్వామిరామ్ మోత్ శాసనసభ్యులను లోక్‌సభ నుండి బయటకు వెళ్ళిపోవలసినదిగా ఆదేశించారు.

పార్లమెంటు సమయానంతరం స్పీకర్ ఎజెండాలోని తరువాత అంశాన్ని చేపట్టగా యీ ఇద్దరు సభ్యులు గోవధనిషేధం సమస్యపై ప్రభుత్వం ఎప్పుడు ప్రకటన చేస్తుందో చెప్పాలని పట్టుపట్టారు.

ఎజెండాలోలేని అంశాలను లేవదీయవద్దని స్పీకర్ విజ్ఞప్తి చేసినప్పటికీ వీరు కలతా వారు పట్టుదలచూపారు. స్పీకర్ వారిని బయటకు వెళ్ళిపోవలసినదిగా ఆదేశించారు. స్పీకర్ ఆదేశాన్ని గౌరవించి వారు బయటకు వెళ్ళిపోయారు.

తరువాత స్పీకర్ కోరికపై పరిశ్రమ, వ్యవసాయశాఖల మంత్రి శ్రీ ఫఖరుద్దీన్ అలీ అహ్మద్, గోవధ నిషేధించాలనే అభిప్రాయాన్ని సంతృప్తిపరచడానికై ప్రభుత్వం ఏమైనా చర్యగైకొనగలదా అని పరిశీలిస్తున్నదని చెప్పారు.

కేంద్రమంత్రులలో ఒక ముఠా ప్రధానిని పెడత్రోవ పట్టిస్తున్నట్టు ఆరోపణ

న్యూఢిల్లీ, ఆగస్టు 1 (యు. ఎన్. ఐ)

ప్రధాని విదేశాంగ వ్యవహారాల మంత్రి, ప్రధానిశాఖామంత్రి, వాణిజ్య మంత్రి చాలామందే కూర్చొని చర్చలో అత్యధిక భాగాన్ని ఆలకించారు.

తీర్మానాన్ని ప్రతిపాదించిన మితవాద కమ్యూనిస్టు పక్షం నాయకుడు శ్రీ హిరేన్ ముఖర్జీ చర్చను ప్రారంభిస్తూ రూపాయి విలువను తగ్గించడం వెన్నుపోటు వంటిదనీ, దీనివల్ల దేశ ఆర్థికస్వాతంత్ర్యాన్ని అమ్మివేయడంఆరిగిందనీ, అన్నారు.

మనఆర్థికమంత్రి మరొకరుకాబాయిందే దోలును మోసుకొని తిరిగే వ్యక్తివంటి వాడని ఆయన అన్నప్పుడు సభలో గొల్లుమని నవ్వులు వినిపించాయి.

భారతదేశ అపారవిదేశాల దిగుమతి, విదేశీ సహాయాన్ని నిరసిస్తూ యంగా స్వీకరించడాన్ని ఆయన నిశితంగా విమర్శించారు. నియత్నామ్‌సమస్యపై ప్రభుత్వ విధానాన్ని మార్చుకొన్నందుకుకూడా ఆయన విమర్శించారు. ప్రభుత్వం తన ఆత్మగౌరవాన్ని అమ్మకానికి పెట్టి దేశంలోని ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని ఆయన అన్నారు.

ప్రధానిని, ఆమె సహచరులనూ ఆయన అతితీవ్రంగా విమర్శిస్తూ, ప్రభుత్వం నిర్వర్తించిన అపకీర్తి పాలైందనీ, ప్రజల సహనం నిజంగా నే నశించిపోయిందనీ, దేశంలో ఎక్కడచూచినా, ప్రతి వర్గాన్ని కదలించివా ఆక్రందనలు, అరుపులు, ప్రభుత్వాన్ని విమర్శించడమేనని వినిపిస్తున్నాయి, కనిపిస్తున్నాయని ఆయన అన్నారు.

దేశ గౌరవం, ఆర్థిక స్వాతంత్ర్యాలు అమ్మడం దోపడాన్ని ప్రజలు సహించలేరు అంతర్జాతీయ కుమ్మక్కు దారుల పక్షానికి ప్రభుత్వంలోని ఒక 'ముఠా' ఈ చర్యకు పూనుకోవడాన్ని పార్లమెంటు సహించడానికి వీలులేదు. ఈ దోషులను శిక్షించడం పార్లమెంటు కర్తవ్యం-విధి అని ఆయన అన్నారు.

విశ్వాస రాహిత్య తీర్మానాన్ని అనుమతించాలా, వద్దా అన్న విషయంపై ఇతర ప్రతిపక్షాలను సమర్థించని స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ ఎన్. జి. రంగా శ్రీ ముఖర్జీ పూర్తిగా కమ్యూనిస్టు పద్ధతి విమర్శనే పూనుకొన్నా "రంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించారు.

తన పార్టీకి కూడా ప్రస్తుత ప్రభుత్వంలో విశ్వాసంలేదని ఆయనచెప్పారు. పరిశ్రమల రంగం దేశాన్ని పూర్తిగా బలహీనం చేసిందనీ అది ఒక శాపం కూడా లాభాన్ని సంపాదించలేక పోయిందని ఆయన అన్నారు.

శ్రీ రంగా తన విమర్శను హోమ్ మంత్రి శ్రీ నందా పై కేంద్రీకరిస్తూ, ఒక సంవత్సరకాల వ్యవధిలోగా దేశంలో అవినీతిని అంతా మొదలంతా లేకపోతే తాను రాజీనామా చేస్తానన్న ఆయన మాటను ఎందుకు నిలబెట్టుకోలేదని ప్రశ్నించారు.

పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి పోటీచేసి ఓడిపోయిన వ్యక్తిని ఒక కమిషన్‌కు అధ్యక్షుడుగా నియమించడంలో ఔచిత్యమేమిటి అని ఆయన సవాల్ చేశారు.

"పర్మిట్లు, లైసెన్సులు, కోటాల జబ్బుతో అధికారం చలాయిస్తున్న ప్రభుత్వం ప్రజావిశ్వాసాన్ని చూరగొనలేదని ఆయన అభిప్రాయ పడ్డారు.

ప్రజల ప్రథమ ప్రధాని నివసించిన గృహాన్ని ఒక వస్తుప్రదర్శన శాలగా చేశారు. ప్రస్తుత ప్రధాని రెండవ ప్రధాని నివసించిన గృహాలలో ఉండడంలేదు. నిజామ్ భవనంవంటి మరొక భవనంలో ఉండాలని ఆమె అనుకుంటున్నట్లు ఇవన చెప్పుకొంటున్నారు అని ఆయన అన్నారు

ప్రధాని ఇటీవల ఆంధ్రప్రదేశ్ పర్యటించినప్పుడు ఆమె నివసించిన గృహాలలో వర్షిస్తరు ఇత్యాదులు అమర్చడం కోసం ఒకలక్ష రూపాయలు ఖర్చు చేశారని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ఆరోపణను నీటిపారుదల విద్యుచ్ఛక్తి శాఖలో స్టేట్ మంత్రి డాక్టర్ కే. ఎల్. రావు ఖండించారు.

ప్రధాని సోవియట్ పర్యటనపూర్తి అయిన తరువాత మాస్కోలో విడుదల చేసిన సంయుక్త ప్రకటనను శ్రీ రంగా విమర్శించారు. 1962లో చైనా పశ్చిమ సెక్టార్‌లో ఆక్రమించుకొని, అతివాద కమ్యూనిస్టుల సహాయంతో ప్రభుత్వం నిర్వాటు చేసిఉంటే మన కు సహాయం చేయడానికి ముందుకు వచ్చిన ఇతర దేశాలను మీరు విమర్శించేవారా? అని ఆయన ప్రశ్నించారు.

శ్రీయుతులు హెచ్. ఎన్. మాథుర్, భగవత్ ఝా ఆజాద్ ప్రభుత్వాన్ని గట్టిగా సమర్థించారు. ప్రతిపక్షాలు చేయగలిగిందల్లా ప్రభుత్వంలో విశ్వాసం లేదని మాటాడడమేనని, కనీసం ఒక్క ప్రతిపక్షానికైనా ధైర్యమున్నయి ప్రభుత్వాన్ని నిర్వాటుచేసే బలంలేదని వారు అన్నారు.

తమ అధీనంలోగల శాఖల గురించి

(మిగతా పేజీలో)

అమెరికానుండి దిగుమతి చేసుకొన్న గోధుమలలో రాళ్ళు

న్యూఢిల్లీ, ఆగస్టు 1 (పి.టి.ఐ)

అమెరికానుండి పి. ఎల్. 480 ఒప్పందం క్రింద దిగుమతి చేసుకొన్న గోధుమలలో చిన్నచిన్న రాళ్ళు ఇసుక ముక్కలను ఎస్. ఎస్. పి. సభ్యుడు శ్రీ మదులిమాయే నేడులోక్‌సభలోమాపించారు.

అమెరికానుండి దిగుమతి చేసుకొన్న గోధుమలలో రాళ్ళు ఇసుక ముక్కలు ఉన్నట్టు లోకాయి కలకత్తానుండి తమకు ఇటీవల ఫిర్యాదులు వస్తున్నాయని ఆహారశాఖ సహాయమంత్రి శ్రీ గోవిందమీనన్ అంగీకరించారు గోధుమలను తీసుకువచ్చిన నౌక గోడలకు తుప్పుపట్టి యీ ఇసుకముక్కలు గోధుమలలో పడి ఉండవచ్చునని మంత్రి అన్నారు.

ఫిర్యాదులపై ఒక వంక సమగ్ర దర్యాప్తు జరుగుతున్నదని నౌకలకు పరకు ఎక్కించేముందుగా నౌకలను బాగా పరిశుభ్రం చేయించాలని, ఆహార ధాన్యాలను జాగ్రత్తగా తనిఖీ చేయాలని వాషింగ్టన్‌లోని మన పరపరా అధికారులకు ఆదేశాలు పంపించామని మంత్రి వివరించారు.

భారత-పాకిస్తాన్ల మధ్య పౌర విమాన సర్వీసుల పునరుద్ధరణకు చర్చలు

కేంద్ర ప్రభుత్వాధికారి త్వరలో కరాచీ వెడుతున్నట్టు సంజీవరెడ్డి వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 1 (యు.ఎన్.ఐ)

భారత-పాకిస్తాన్ల మధ్య పౌరవిమాన యానాల పునఃప్రారంభం విషయం చర్చించడానికి పౌర విమానయాన శాఖ కార్యదర్శి త్వరలో కరాచీ వెళ్లుతారని రవాణా మంత్రి శ్రీ ఎస్.నంజీవ రెడ్డి నేడు రాజ్యసభలో ప్రకటించారు.

పౌర విమాన యాన కార్యదర్శి కరాచీ పర్యటన భారత-పాక్ అధికారుల సమావేశం సందర్భంలోనే జరుగుతున్నదా అన్న ప్రశ్నకు శ్రీ సంజీవ రెడ్డి సమాధానమివ్వలేదు.

ఉభయదేశాల విమానాలు కొన్ని వరసలకు లోబడి ఉభయ దేశాల భూ భాగాల మీదుగా ప్రయాణాలు చేయడం ప్రారంభమైనదని, విమాన సర్వీసుల పునరుద్ధరణ విషయం ఇంకా చర్చల స్థాయిలో ఉందని ఆయన అన్నారు.

శ్రీయుతులు అరుణ్ చటర్జీ, వి. డి. మణి, సేన్ గుప్త అడిగిన అనుబంధ ప్రశ్నలకు సమాధానంచెప్తూ ఉభయ దేశాల మధ్య రాకపోకలు, రవాణా విషయంలో మామూలు పరిస్థితుల పునరుద్ధరించాలని ఇండియా ప్రయత్నిస్తున్నదని, పాకిస్తాన్ మాత్రం ఈ విషయాన్ని కూడా ఇతర సమస్యలతో కలిపివేస్తున్నదని శ్రీ సంజీవ రెడ్డి అన్నారు.

కాశ్మీర్‌లో రాజకీయ ఖైదీలను విడుదలచేసే యోచనలేదని వివరణ

(శ్రీనగర్, ఆగస్టు 1 (పిటిఐ)

రాజకీయ ఖైదీలను విడుదల చేసే ఉద్దేశ్యం ఇప్పుడు ప్రభుత్వానికి లేదని కాశ్మీర్ మంత్రి శ్రీ డి.పి.ధార్ నేడు పునరుద్ఘాటించారు.

పత్రికాగోష్ఠిలో ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆయన పై విషయం చెప్పారు.

సిబ్బంది అలక్ష్యమే కారణంగా రైలెయిన్ ప్రమాదానికి కారణం

రైల్వే భద్రత కమిషనర్ ప్రాథమిక నివేదికలో వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 1 (పి.టి.ఐ)

జూన్ నెల 18 వ తేదీన మాతుంగ (బొంబాయి) వద్ద రెండు సబర్బన్ రైలు మలు ఢీకొన్న ప్రమాదానికి సిబ్బంది అలక్ష్యమే కారణమని రైల్వే భద్రతల కమిషనర్ జాన్కీలాల్ నివేదికలో పేర్కొన్నారు ఈ ప్రమాదంలో 68 మంది మరణించారు 182 మంది గాయపడ్డారు.

ఏది ప్రజాస్వామిక పార్టీ?

న్యూఢిల్లీ, ఆగస్టు 1 (పి.టి.ఐ)

ఏది ప్రజాస్వామిక పార్టీ? స్వతంత్ర పార్టీయా కాంగ్రెసా?

కాంగ్రెసుపార్టీ అధ్యక్షుడు శ్రీ భగవత్ ఝా ఆజాద్ నేడు లోక్‌సభలో ఈ ప్రశ్న వేశారు.

అవిశ్వాస తీర్మానంపై చర్చలో పాల్గొంటూ స్వతంత్రపార్టీకి శ్రీ రాజగోపాలాచారి పదేపదే అది "ఫ్యూడల్" అవుతుందనీ కాంగ్రెసులో ప్రజాస్వామ్యం గురించి అసలు పరిచయమే లేదు అని శ్రీ ఝా అన్నారు

కాంగ్రెసుకు కామరాజ్ చెప్పేది ఫ్యూడల్ అని ఒక ప్రతిపక్ష సభ్యుడు అనగా కామరాజ్ చెప్పేది ఫ్యూడల్ కాదని శ్రీ ఝా అన్నారు.

పాకిస్తాన్‌లో చైనా అణ్వాస్త్ర పరీక్ష ప్రమాదం దృష్ట్యా ఆత్మరక్షణకు చర్యలు

లోక్‌సభలో ప్రధాని ఇందిర ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 1 (పి. టి. ఐ)

చైనా ఇటీవల జరిపిన అణ్వస్త్ర ప్రయోగం, అంతకంటే భారీ యెత్తున ప్రయోగం జరిపే అవకాశాలు, అణ్వస్త్రాల రవాణా విషయంలో పాటిస్తున్న ప్రయత్నాలు- వీటన్నిటినీ మన ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలిస్తున్నదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు లోక్‌సభలో శ్రీ భగవత్ ఝా ఆజాద్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు.

చైనా జరుపుతున్న అణ్వస్త్ర ప్రయోగాల దృష్ట్యా మన మనయుద్ధతంత్రాన్ని మార్చాలని ప్రతిపక్షం యోచిస్తున్నదా అని శ్రీ ఝా ప్రశ్నించగా "యుద్ధ తంత్రంపై నిరంతరం పరిశీలన సాగుతూనే ఉన్నదని ప్రధాని అన్నారు.

పాకిస్తాన్‌లో 1968 సంవత్సరంలో అణ్వస్త్ర ప్రయోగం జరపడానికై చైనా పాకిస్తాన్లు కలిసి ప్రయత్నాలు సాగిస్తున్న విషయం ప్రభుత్వానికి తెలుసునా? మరి ఈ కలయికను నిరోధించడానికి ప్రభుత్వం గైకొంటున్న చర్య లేమిటి? అని శ్రీ హోమ్‌బరువా ప్రశ్నించారు.

ప్రధాని ఈ ప్రశ్నకు సమాధానమిస్తూ ఆ రెండు దేశాల కలయికను మంచికే మెరుగుగానూ నిరోధించాలదని మనం చేయగలిగినదల్లా అత్యరుతగా కొంత జాగరూకత చర్యలు గైకొనడమేనని అన్నారు.

చైనా పాకిస్తాన్‌లో అణ్వస్త్రాన్ని ప్రయోగించినా అది చైనా అణ్వస్త్రమే అవుతుందిగాని పాకిస్తాన్ దిమాత్రం కాలేదని ఆమె అన్నారు అణ్వస్త్ర రవాణా విషయాన్ని పాకిస్తాన్ ఇంకా ఖండించడం గమనించ గలుగుతుందని వారు భావించడం లేదనికూడా ఆమె అన్నారు.

అణ్వస్త్రం చైనాదైనా, పాకిస్తాన్‌దైనా ప్రేల్చేది మన దేశానికి ప్రక్కనున్న పాకిస్తాన్‌లో కాబట్టి మన దేశ ప్రజలలో భయాందోళనలు వ్యాపించే ప్రమాదముందికదా అని శ్రీ ఝా అనగా సభ్యులకు వలెనే తనకుకూడా ఈ విషయం ఆందోళన కలిగిస్తున్నదని ప్రధాని అన్నారు.

అణ్వస్త్రాన్ని ఒకచోటినుండి మరొకచోటికి కొనిపోయే విషయంలో చైనా ఎంతవరకు విజయం పొందిందో తనకు ఇదమిత్థమైన సమాధానం తెలియదని ప్రధాని శ్రీ ఝా ప్రశ్నకు సమాధానమిస్తూ అన్నారు. ఇదివరకటిధానికంటె పెద్ద బాంబులు పేల్చాలని ప్రయత్నిస్తున్నట్టు మాత్రం తెలిసిందనిమాత్రమెఅన్నారు

అణ్వస్త్రాన్ని తయారు చేయడానికి పాకిస్తాన్ చైనా సహాయం తీసుకొంటున్నదికదా మనదేశం కూడా అందుకు మరొకదేశం సహాయం పొందడానికి ప్రయత్నించగలదా అని శ్రీ ఎం.ఎల్. ద్వివేది ప్రశ్నించారు!

మరొకదేశం సహాయం పొందకుండా పాకిస్తాన్‌ను ఎవరూ నిరోధించజాలరు. అయితే పాకిస్తాన్ తామ అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒడంబడికపైనపంతకం చేసిన విషయం గుర్తించుకోవాలని అని ప్రధాని అన్నారు.

అమెరికన్ గోధుమల ధరలో మార్పు

న్యూఢిల్లీ, ఆగస్టు 1 (పి.టి.ఐ)

రూపాయి విలువ తగ్గించిన అనంతరం అమెరికన్ గోధుమలధర క్వింటాలు 56 రూపాయల 78 పైసలు అంతకు పూర్వం: 38 రూపాయల 4 పైసలు.

ఆహారశాఖ స్టేట్ మంత్రి శ్రీ పి. గోవిందమీనన్ నేడు లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా పైవివరాలు చెప్పారు.

అణుశక్తి పరిశోధన కార్యక్రమాన్ని పాకిస్తాన్ తీవ్రతరం చేయలేదట

కరాచీ, ఆగస్టు 1 (రాయిటర్)

భారతదేశం అణ్వస్త్రాన్ని పరీక్షిస్తే తప్ప అణ్వాస్త్ర మూడు సేనల వ్యవధిలో తామకూడా అణ్వస్త్రాన్ని పరీక్షించేటట్టు పాకిస్తాన్ అణుశక్తి పరిశోధనల కార్యక్రమాన్ని తీవ్రతరంచేసినదనే వార్తలను పాకిస్తాన్ అణుశక్తి సంస్థ అధిపతి నేడు ఖండించారు.

ఇండియా "అణ్వస్త్ర పరీక్షలు" మరొకసారి జరపడానికి పాకిస్తాన్ సిద్ధంగా ఉన్నదని ఉర్దూపత్రిక "హారియత్" చేసిన ప్రకటనను దృష్టిలో పెట్టుకుని అణుశక్తి సంస్థ అధిపతి పైవిధంగా ఖండించారు.

ఈ వార్త "కార్యక్రమ రహితమైనదనీ" పాకిస్తాన్‌కు ఇందుకు కావలసిన సాధన సంపత్తి లేదనీ అయన వివరించారు.

లోక్‌సభలో ఎస్.ఎస్.పి సంఖ్య 11కు పెరుగుదల

న్యూఢిల్లీ, ఆగస్టు 1 (యు.ఎన్ ఐ)

సౌదరిల ఖన్ దాస్ సంయుక్త సోషలిస్టు పార్టీ పార్శ్వత్యం స్వీకరించారని, అయన తీరికలో లోక్‌సభలో తమ పార్టీ సభ్యుల 11 కు పెరిగినదని పార్టీ నాయకుడు శ్రీ మణిరాంబాగ్రీ నేడు లోక్‌సభలో ప్రకటించారు. శ్రీ ఖన్ దాస్‌కు తగు స్థానం కేటాయించగలనని స్పీకర్ హామీ ఇచ్చారు.

చైనాతో నిర్బంధ ఒడంబడిక కుదుర్చుకోవలసిన ఆలోచనలేదు

లోక్‌సభలో ప్రశ్నలపరంపరకు సమాధానమిస్తూ విదేశాంగ మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 1 (యు ఎన్ ఐ)

చైనాతో నిర్బంధ ఒడంబడిక కుదుర్చుకుంటామని ఇండియా ఎన్నడూ ఆలోచించలేదు. ఇప్పుడు ఆలోచించదలచుకో లేదు అనివిదేశాంగ మంత్రిసర్దార్ స్వరణ్ సింగ్ నేడు లోక్‌సభలో అన్నారు.

శ్రీ పి. కె. వాసుదేవ నాయర్ అడిగిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తున్న సర్దార్ స్వరణ్ సింగ్ పై విధంగా 20 నిమిషాలసేపు ప్రశ్నలవర్షం కురిపించారు. చైనా ఆక్రమణలోఉన్న భారత భూభాగాన్ని స్వాధీనపరచుకోవానికి ప్రభుత్వం ఏం చర్యగైకొంటుందో చెప్పాలని సభ్యులడిగారు.

"అశాంతులు చెలరేగుచ్చడం, ప్రార్థనలుచేయడం మానివేసి" ఏవాటికై నా ఆక్రమణలను స్వాధీనపరచుకోవాలన్న ఆలోచన ప్రభుత్వానికి ఉన్నదా లేదా అని శ్రీ ఎస్. జి రంగా సభ్యుల భావాలను కోరికలను ప్రశ్న వేశారు.

శ్రీ స్వరణ్ సింగ్: ఆక్రమణగా ఆక్రమించుకున్న మన భూభాగాలన్నీ మనకుకావాలన్నదే ప్రభుత్వ పాలసీ. మొదటిదశలో సంప్రదింపులు, చర్చల ద్వారా దీన్ని రాబట్టాలని యత్నిస్తున్నాము. ఇప్పుడున్న దశ ఇదే. ఈ విషయంలో అన్ని అవకాశాలు తరచి చూచిన తర్వాతకాని రెండవ దశకు వెళ్లరాదు.

శ్రీ స్వరణ్ సింగ్ ఈ మాటలు చెబుతుండగా సభ్యులు పెక్కుసార్లు అంతరాయం కల్పించారు.

శ్రీ యు. ఎమ్. త్రివేది: ఈ భూభాగం మనకెట్లు వస్తుంది? దానంతటదే నడిచి వస్తుందా యేమిటి?

శ్రీ హెచ్. వి. కామత్: చైనా వారు భూదానం చేస్తారా?

చైనా ఆక్రమించుకున్న భూభాగాన్ని ఎంత గడువులో నా పునఃస్వాధీనం చేసుకోగలమని ప్రభుత్వం భావిస్తున్నదని ఒక కాంగ్రెస్ సభ్యుడు ప్రశ్నించారు.

శ్రీ స్వరణ్ సింగ్: సమయాన్ని గురించి ఏమీ చెప్పలేము.

శ్రీ కృష్ణపట్నాయక్ ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ స్వరణ్ సింగ్ కొలంబో ప్రతిపాదనలను మాత్రప్రాయంగా అంగీకరించామని చైనా అంటున్నప్పటికీ వారు ఆ ప్రతిపాదనలను అంగీకరించే సూచనలు ఇప్పట్లో లేవు.

ఇకపోతే ఈ విషయంలోఇంకేమైనా చెయ్యాలా అనే విషయం కొలంబో రాజ్యాలే నిర్ణయించుకోవలసినది, ప్రతిపాదనలను అమలు చేయించడానికి మనం ఎటువంటి చర్యలు గైకొనవలెను, అనేవి ప్రధానంగా మన ప్రభుత్వం నిర్ణయించవలసినవి అని శ్రీ స్వరణ్ సింగ్ అన్నారు.

అరిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడు లోక్‌సభలో అన్నారు.

అనివిదేశాంగ మంత్రిసర్దార్ స్వరణ్ సింగ్ నేడు లోక్‌సభలో అన్నారు.

వీలైనంత త్వరలో బనారస్ యూనివర్సిటీ పునఃప్రారంభం

రాజ్యసభలో చాగ్లా హామీ

న్యూఢిల్లీ, ఆగస్టు 1 (పి.టి ఐ)

బనారస్ హిందూ యూనివర్సిటీ "వీలైనంత త్వరలో" తిరిగి పని ప్రారంభించేట్టు చూడ గలనని కేంద్ర విద్యా మంత్రి శ్రీ చాగ్లా నేడు రాజ్యసభలో హామీ ఇచ్చారు

యూనివర్సిటీ ఆవరణలో కొందరు విద్యార్థులు గత శుక్రవారంనాడు జరిపిన చర్యను ఆయన తీవ్రంగా నిరసించారు విద్యా ప్రమాణాల విషయంలో యూనివర్సిటీ అధికారులపై విద్యార్థుల ఒత్తిడులను సాగనీయడానికి మాత్రం వీలైదని ఆయన స్పష్టపరచారు,

బనారస్ హిందూ యూనివర్సిటీ మూసివేతకు దారి తీసిన సంఘటనలపై కేంద్ర విద్యా మంత్రి నేడు ఉభయ సభలలోనూ ప్రకటన చేశారు.

పరిస్థితులెట్లా జరగాలి గేసు మాట్కులు ఎన్ని ఉండాలి అనేవిషయాలపై విద్యార్థులు యూనివర్సిటీ అధికారులపై ఒత్తిడి తీసుకురావడం సమంజసం కాదని ఆయన అన్నారు.

కొందరు విద్యార్థులు ఇటీవల ప్రారంభించిన ఆందోళనకు ముఖ్య కారణం చెప్పాలంటే పబ్లిక్ సెంటరీ పరీక్షల నిలిపివేత నివారణ అని అధికారులు గైకొన్న చర్య కేవలం విద్యా ప్రమాణాల సమున్నతికోసమేనని శ్రీ చాగ్లా తన ప్రకటనలో పేర్కొన్నారు.

అధికారులు విద్యార్థుల ఒత్తిడులకు లొంగిపోయి ఉంటే విద్యాప్రమాణాల విషయం కలిగేదనీ, అంతేకాక యూనివర్సిటీ క్రమశిక్షణ కూడా దెబ్బతిని ఉండేదని ఆయన అన్నారు.

యూనివర్సిటీలో తిరిగి మామూలు పరిస్థితులు నెలకొనే విషయంలో అధికారులు, విద్యామంత్రిత్వశాఖ అత్యంతపడుతున్నట్టు ఆయన వెల్లడి చేసారు

యూనివర్సిటీ ఆవర

పంచాంగం

మంగళవారం-ఆగస్టు 2

స్వస్తిశ్రీ చంద్రమాన పరాభవనామ సంవత్సర అధిక శ్రావణ కృష్ణపాడ్యమి సాయంత్రం గం. 4-28 నిం॥ వరకు తదుపరి విదియ ప్రవేశం. ఉదయం గం. 6-38 నిం॥ వరకు నక్షత్రం ధనిష్ఠ వర్జ్యం ఉదయం గం. 10-58 నిం॥ మండి గం. 12-45 నిం॥ వరకు

ఉదయ మధ్యాహ్న సమయములు, వ్యాపార సంబంధ విషయములకూ, క్రీడారంగ సంబంధ విషయములకూ ప్రయాణములకూ మాత్రమే అనుకూలము. ఉద్యోగ ప్రయత్నములూ స్వేచ్ఛలేవన్. వ్యాపారపు ఒప్పందములు శుభఫలితముల నీయజాలవు.

సాయంకాలము బహిరంగసభలకు, స్వేచ్ఛలేవన్ కూ, గృహములు కొనుగోలు చేయుటకూ బంధుమిత్రుల మండి పరోయాపేక్షకూ శుభము.

వ్యాపారరంగం-బంగారము ప్రతి జనపదార స్టాకులు. పేరు ధర హెచ్చును. వెండి మాత్రం, మాత్రం గింజలు యథాతథముగా నుండును.

ఆంధ్రభూమి

మంగళవారం 2, ఆగస్టు 66

ప్రతిపక్షాల వారికి ఒక సూచన

మూడు మాసాలలోగా తిరిగి ఇంకొక్క "బంద్" ఉద్యమాన్ని నగరంలో కొనసాగించడానికి కొన్ని ప్రతిపక్షాల నాయకులు సమాలోచనమై తీసుకున్న నిర్ణయం జనసామాన్యంలో ఎట్టి అనుభూతినీ కలిగించదు. "బంద్" ఉద్యమాలవేవి యిప్పటికే దేశవ్యాప్తంగా చాలా జరిగాయి. వాటివల్ల జనసామాన్యానికి జరిగిన మేలు శూన్యం. అలజడీ, సంఘర్షణా, కొంత రక్తపాతం, శాంతిభద్రతల పేరిట ప్రభుత్వపు బలప్రదర్శన, అందులో ఘర్షణకు గురైన కొందరమాయకులకు అంగవైకల్యం, కొన్ని ఘట్టాలలో ప్రాణనష్టం,— మినహా, సత్ఫలితాలేవీ కలగలేదు. ఇలాంటి ఉద్యమాలకి అనివార్యంగా సంఘవ్యతిరేకులైన అల్లరిమూకలు ప్రవేశిస్తాయి. వాళ్లను దూరంగా ఉంచి, ఉద్యమాన్ని క్రమశిక్షణతో నడిపించే శక్తి ప్రతిపక్షాలకు లేకండా పోయింది.

అంచేత బంద్ ఉద్యమాలతో కూడా ప్రజలు విసుగెత్తిపోయారు.

అంతమాత్రాన అధికార పార్టీ విధానాలపట్ల ప్రజలకు వ్యతిరేకత నిస్పృహ లేవని కాదు. కాంగ్రెస్ అవినీతి పరిపాలనతో కూడా ప్రజలు పూర్తిగా విసుగెత్తిస్థాయారు. ఐనా చేసేదేముంది? తమకు సహాయం చేయగల్గే గట్టి ప్రతిపక్షం, తమను ఉత్తేజపరచి, భవిష్యత్తు పట్ల విశ్వాసాన్ని ఆశనూ పెంపొందించే ప్రతిపక్షం—దక్షత గలిగినది—ఏదైనా ఉంటే. వెలుగుబాట చూపించగలిగే నాయకులుంటే తప్పకండా అనుసరిస్తారు. ఏరీ అటువంటి ప్రతిపక్ష నాయకులు?

చెప్పుకోవడానికి సవాలక్ష ప్రతిపక్ష నాయకులున్నారు. కాని, మహోన్నతుడు, నైతిక శక్తితో ప్రజలను ఆకట్టుకోగల్గే మేరునగధీరుడు.— ఒక్కడు కానరాడు. వాళ్లలో వాళ్ళకే పడదు. ఏవేవో సిద్ధాంతాలు వల్లిస్తారు. అని ప్రజానీకానికి బోధపడక కాంగ్రెస్‌ను వ్యతిరేకించే పార్టీలు బహుళంగా చీలిపోయి తమలో ఎవరికి బలం లేకండా చేసుకున్నాయి. అటుచూస్తే సవాలక్ష వాదం, పదవీకాంక్ష తప్ప మరొక ఆలోచనలేని అధికారపార్టీ. ఇటుచూస్తే చిందరవందరగా చీలిపోయి దూరదృష్టి, రాజకీయ దక్షత రెండూ లేని ప్రతిపక్షాలు. రెండు దృశ్యాలనూ వరికిస్తున్న జనసామాన్యం క్రమక్రమంగా రాజకీయాలంటేనే విశ్వాసాన్ని పోగొట్టుకున్నది.

ఆరవై సంవత్సరాలనుండి పాలక వర్గం పరిశుద్ధమైన అవకాశవాదాన్ని అవలంబిస్తూంటే, ప్రతిపక్షాలు బితిరపోయి చూస్తున్నాయి గాని కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా బలాన్ని పుంజుకోలేకపోయాయి. ఎందుచేత? కాంగ్రెస్‌ను "ఇమిటేషన్" చేయడంతప్ప మౌలికమైన ప్రతిభ వారిలో మృగ్యమైంది కేవలం నినాదాలతో కాంగ్రెస్ పార్టీ కాలక్షేపం చేస్తూవస్తున్నది. ప్రతిపక్షాలు కూడా అదే పద్ధతిని అనుసరించి, అంతకన్న తియ్యతియ్యని నినాదాలను చేపట్టాయి. నినాదాలనేవి ఆలోచనాశక్తిని చదివేస్తాయి యదార్థాన్ని మరుగు పరుస్తాయి.

అలీన విధానం, ప్రజాస్వామ్యం సోషలిజమ్,— అంటే నిజంగా అర్థమేమిటి? నిర్దిష్టంగా ఎవరికీ తెలియదు. సమయానుకూలమైన అర్థాలను పాలకవర్గం చెపుతూ వచ్చింది. ప్రతిపక్షాలు కూడా అదే మాయాజాలంలో పడికొట్టుకున్నాయి. అవేమిటో తెలియని కొందరు వాటిని వ్యతిరేకిస్తే, తక్కిన వారు ఘాటుగా సమర్థించి వాటి మోతాదు ఎక్కువచేయాలని పట్టుబట్టారు. అంతేగాని ఓపికగా ప్రజానీకాన్ని సమీపించి, జాతీయావసరాలను తెలియచెప్పి ఆర్థిక, రాజకీయ పరిజ్ఞానాన్ని కలిగించే ప్రయత్నం ఎవరూ చేయలేదు.

ఆర్థిక సాంఘిక నైతిగతులను లెక్కలోకి తీసుకుని వాటిని మెరుగుపరచడానికి చేయవలసిన ప్రయత్నాలను చేపట్టడం కార్యవాదుల లక్షణం. అంతేగాని, తమకు ప్రియతమమైన ఒక సిద్ధాంతాన్ని తీసుకుని, దానిని జయప్రదంచేయడానికి సమాజాన్ని మార్చాలనుకుంటే సాధ్యంకాదు. యథార్థ పరిస్థితులను లెక్కలోకి తీసుకుని, తదనుగుణంగా సిద్ధాంతాలను తయారుచేసుకోవాలి.

వైదేశిక విధానంలోనూ, జాతీయ విధానాలలోనూ కాంగ్రెస్ పార్టీ అకారణంగానే తప్పటడుగులు వేసింది.

చివరకు అన్ని వికటించి విఫలమయే పరికి ఏం చెయ్యాలో తోచక తికమకలు పడుతున్నది. ప్రతిపక్షాలు అంతకన్నా అయోమయంలో పడ్డాయి. ఇద్దరూ కలిసి ఒకానొక కృతక ప్రపంచంలో జీవిస్తున్నారు.

అధికారపార్టీ నిర్లక్ష్యంగా ఉంది. దేశం ఏమైపోయినా, తమ పదవులు సురక్షితంగా ఉంటే వాళ్ళకు చాలును. ప్రజాహితరంగంలో కనీసపు నైతిక విలువలను కూడా ముక్కముక్కలుగా చేసి అవతల పారేశారు కళ్ళఎదుట కనబడే యథార్థాన్ని సైతం అంగీకరించకండా బూకరిస్తారు. ధరలు విపరీతంగా పెరుగుతున్నాయంటే, "లేదు లేదు, అది మీ భ్రాంతి!" అని కొట్టిపారేస్తారు. కులమతాతీతమైన సమాజాన్ని నిర్మిస్తామని పైకి చెపుతూనే పచ్చి కులతత్వంతో పరిపాలన సాగిస్తారు. పదవులకోసం తమలో తాము భీషణంగా పోరాడుకుంటూ, తమస్వార్థం కోసం పరిపాలనా యంత్రాంగాన్ని పూర్తిగా కలుషభూయిష్టం చేస్తూ, "ప్రజలు ఐకమత్యంగా ఉండాలి. త్యాగం చెయ్యాలి." అని ప్రబోధిస్తూంటారు.

అలాంటి పాలకవర్గాన్ని ఎదుర్కోవడ మెలాగో ప్రతిపక్షాలకు అంతుచిక్కక, ప్రజలకు స్ఫూర్తినివ్వడ మెలాగో తెలియక, ఉండుండి "బంద్" ఉద్యమాలనంటివి లేవదీసి దుమారం రేపుతూంటారు. ఎన్ని "బంద్"లు నిరవధికంగా అనలు సమస్యలు తీరవు.

అధిక ధరలను అరికట్టడ మెలాగ? ఎవరికీ తెలియదు. ప్రభుత్వం పట్టించుకోదు. నైతిక శక్తితో సంఘాన్ని మేల్కొలిపే శక్తిగాని, నిర్మాణాత్మకమైన పథకంగాని ప్రతిపక్షాలకు లేదు ఎందువల్ల? మూలంలోనే లోపం ఉన్నది. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రతిపక్షాలు వ్యవహరిస్తున్నాయి ప్రజల బాధలను ఆసరాగా తీసుకుని బలాన్ని చేకూర్చుకోవాలని వాళ్ళ తహతహ.

సాంఘిక నైతిక విలువలు పూర్తిగా శిథిలమైనాయి. వాటిని పునరుద్ధరించడం ఎలాగ? ప్రతిపక్షాలవారు నిజంగా త్యాగధనులైతే, కాంగ్రెస్ సృష్టించిన కల్మషాన్ని ప్రాణాళితం చేయాలన్న దీక్ష ఉంటే-అందరూ కలిసి ఒక్క పనిచేయగలరా? చేస్తే దేశంలో బ్రహ్మాండమైన నైతిక విప్లవం వస్తుంది.

అన్ని ప్రతిపక్షాలవారూ సమావేశమై, ధైర్యమైన ఒక్క నిర్ణయానికి రాగలరా? వచ్చే ఎన్నికలలో ఏ ఒక్క ప్రతిపక్షమూ పాల్గొనకూడదు. అభ్యర్థులను నిలబెటకూడదు. ఎన్నికల జోలికిపోకండా దూరంగా ఉండాలి. అందరూ కలిసి "ఇండిపెండెంటు" అభ్యర్థులు కూడా ఎవరూ నిలబడకండా కృషిచేయాలి. అలా నిలబడడానికి తయారైన వారి దగ్గరకు వెళ్లి వాళ్ల మనస్సును మార్చగల్గాలి. అప్పుడు కాంగ్రెస్ పార్టీ ఒక్కటే రంగంలో ఉంటుంది. ఉండనీ! పోటీ అనేది లేకండా పూర్తిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే ఎన్నికవుతారు. అవనీ!

అటువంటి పరిస్థితి గనక ప్రతిపక్షాలు తీసుకురాగల్గితే, దేశంలో బ్రహ్మాండమైన చైతన్యం వస్తుంది. "శాసన సభలలో సానాలు మాకక్కర లేదు. సంఘంలో నిలబడి, ఫలాపేక్షరహితంగా దేశసేవ చేస్తాము"—అని ప్రతిపక్షాల వారందరూ నిర్ణయం తీసుకుంటే అధికారపార్టీ వెలవెలబోతుంది. జాతిహృదయం ఒక్కసారిగా మేల్కొంటుంది. దేశానికే నవచైతన్యం వస్తుంది. దేశంకోసం యీమాత్రం త్యాగాన్ని ప్రతిపక్షాలన్నీ కలిసి చేయడానికి సంకల్పించగలవా? అటువంటి చర్య ఎంతటి నైతిక విప్లవాన్ని తీసుకురాగలదో ఆలోనిస్తే వారికే తెలుస్తుంది.

రష్యానుండి 69 హెలికాప్టర్ల ఖరీదు

మాస్కో, ఆగస్టు 1 (యు.ఎన్.ఐ)

సోవియట్ యూనియన్‌నుండి ఇండియా నగదు మొత్తంచెల్లించి 38 హెలికాప్టర్లను, వాయుదాల పద్ధతిపై మరో 36 హెలికాప్టర్లను కొనుగోలు చేసింది మరో 40 హెలికాప్టర్ల సరఫరాకు కంట్రాక్టు కుదుర్చుకున్నది. ఈ విషయాలు వేడు లోక్‌సభలో రక్షణ మంత్రి చెప్పారు.

యు. పి. సమ్మెలో కాంగ్రెసువాదుల పాత్ర

వివిధ రాష్ట్రాల నుంచి అందుతున్న వార్తలనుబట్టి చూస్తే, శాసనసభల్లో బలబాహుళ్యం కలిగి, స్వేచ్ఛకలిగిన సమ్మెలు అందోళనలు లేవదీసి ప్రభుత్వ కార్యకలాపాలను స్తంభింపచేయడమే కొన్ని ప్రతిపక్షాలు పనిగా పెట్టుకొని వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తున్నది. "నీతిబాహ్యమైన సామర్థ్య రాహిత్యానికి పేరెన్నికగన్న" కాంగ్రెసుపార్టీని కేవలం ఎన్నికలలో తన పరిశ్రమతో సమ్మెలుచేసి ఓడించడం కిల్లి అనే నిస్పృహ యీరకం ప్రతిపక్షాలలో ప్రోతకనవుతున్నది.

ఉత్తరప్రదేశ్‌లో జరిగింది నాందీ ప్రస్తావనగానే భావించవలసి ఉంటుంది. మచేశా కృషలాని ప్రభుత్వం సమ్మె దాన్ల కోరికలను మన్నించి లొంగిపోయిందికనుక ఇలాంటిరకం ఉద్యమాన్ని ఇతర రాష్ట్రాలలోను కేంద్రంలోను చేపట్టవలసిరావచ్చు. ఇదంతా సోషియలిస్టు ఈ పరిణామం మూలంగా సోషియలిస్టు భారత ప్రధానులు సంయుక్తంగా రోన ప్రకటన మూలంగాను రెండు విషయాలు విస్పష్టమవుతాయి. ఒకటి-శాశ్వత భవితవ్యగూర్చి కమ్యూనిస్టులతో కలిసి విద్యార్థులను కూడా రెచ్చగొట్టడానికి తొడ్పడ్డారని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం భావిస్తున్నది ఈ విషయాన్ని శ్రీమతి కృష్ణమేనన్ కేంద్రం దృష్టికి తీసుకువెళ్ళారని తెలుస్తున్నది. ఇలాంటి ప్రజా దోళనలనుండి విద్యార్థులను దూరంగా ఉంచాలని అన్ని రాజకీయ పక్షాలూ అగ్రీమెంటులకు కొందరు భావిస్తున్నారు

* * * * * *

జమ్ము, కాశ్మీరు రాష్ట్రానికి సంబంధించినంతవరకు సోవియట్ ప్రభావం తమవర్గాల విషయమై ప్రధాని ఇందిరా గాంధీ దేశీయ పత్రికల శ్రీనగర్ కిల్లికిచ్చిన ఈ పరిణామం మూలంగా సోవియట్, భారత ప్రధానులు సంయుక్తంగా రోన ప్రకటన మూలంగాను రెండు విషయాలు విస్పష్టమవుతాయి. ఒకటి-శాశ్వత భవితవ్యగూర్చి పాకిస్తాన్‌తో వాణిజ్యసంబంధాలు మెరుగుపడినప్పటికీ తక్కువడినుంచి ఇంకా తేవలసరాలు ఇరగడంలేదు. అలాగే నిలుపుకుంటున్న వియ్యం ధరలను అదుపులో పెట్టడానికి అసాధారణ ప్రభుత్వం కృషిచేస్తోంది. ప్రయత్నిస్తున్నది మరమ్ములకు పరదరబారిలకు హామీయము చేయడానికి కేంద్రం కోటి రూపాయలు మంజూరుచేసింది. ఇది చాలదు అపారధాన్యాలను విరివిగా ఆ రాష్ట్రానికి రవాణాచేయడం తప్పనిసరి. రాజకీయంగాకూడా కమ్యూనిస్టులను ఎదుర్కొనడానికి ఇది ఒకటే మార్గం.

ఉత్కృష్ట పరిస్థితిలో ధైర్యస్థయిర్యాలను విజ్ఞతను ప్రదర్శించి ముఖ్యమంత్రి శ్రీ చాలీహా రాష్ట్ర ప్రజల విశ్వాసాన్ని పొందారు.

* * * *

రాజస్థాన్ వాయకులు ఇటీవల ధిల్లీ వచ్చినప్పుడు ఆరాష్ట్ర కాంగ్రెసు వివాదాలను కేంద్ర నాయకులు సమసి పోయారు. ఉభయవర్గాలకూ విభేదాలను మరచి ఐక్యంగా ఉండమని వారికి ఇచ్చారు. ఇలా సమిమ్మా మంత్రి శ్రీ కుంభారామ్ అర్జున్ ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రగా ముఖాముఖి చర్చ ఎన్నికలను ఎదుర్కొనేటందుకు తన పేర్పాటును తిరిగి చేసుకుంటున్నారని ఇక్కడికి అందుతున్న సమాచారం. ఉభయ నాయకత్వం కల్పించి తిరుగుబాటుదారు తమ త్రిశ్యేత్వాన్నాయలను జరుపు పూర్తులోను ఇతర కేంద్రాలలోను పేర్పాటుచేస్తున్నారని తెలుస్తున్నది ఇది ఇందులో నిజం లేదని ఆ వర్గానికి చెందిన శ్రీరాజా పారిశ్యద్ర చెబుతున్నారు. ఈ ముఠాలాయిదాల వల్ల వచ్చే ఎన్నికలలో కాంగ్రెసు విజయావకాశాలు సన్నగిల్లుతాయనీ. ప్రతిపక్షాలన్నీ ముఖ్యంగా స్వతంత్ర, జనసంఘం పార్టీలు ఏకం కావడం కాంగ్రెసుకు ప్రమాదకరమని కాంగ్రెసు అగ్రనాయకులు భావిస్తున్నారు ఐనా అంత ప్రమాదమేమీలేదు కాంగ్రెసు గెలిచి తీరుతుందని ఉభయ వర్గాల వారూ హామీ ఇస్తున్నారు

ప్రతిపక్షాలవల్ల పూర్వంవలె అశక్తత పరిహరిస్తాయని మహారాష్ట్ర కాంగ్రెసు నాయకులు గుర్తించారు. కేంద్రమంత్రి శ్రీ వై.బి. చవాన్ శ్రీ బడీల్కర్ ఎమ్ పి. విరుధయలూ కూడా తమ ప్రస్తుత నియోజకవర్గాలనుమార్చుకోవాలని చూస్తున్నారు. ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ విజాయకరావు పాటిల్ యీ పరిస్థితి రాష్ట్ర కాంగ్రెసుకు పోటీ చేయాలని నిశ్చయించుకున్నారు. ఇది గమనార్హమని పరిశీలకుల భావన.

మధ్యప్రదేశ్ కాంగ్రెసులో తిరుగుబాటువారు పూర్తిగా దెబ్బతిన్నారు ఐనా శ్రీ దేశ్‌లేహరా చేస్తున్న ప్రయత్నాలు కాంగ్రెసుకు భంగకరమని అధికారవర్గం భావిస్తున్నది. ఈ ప్రయత్నాలను అగ్రనాయకుల దృష్టికి తెస్తారని అనుకోవచ్చు. (కాపిరైట్ ఇండియాన్యూస్ అండ్ ఫీచర్స్ ఎలయన్స్.)

ఐదుకోర్కెలతో రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు ఎ.పి.టి.యు.సి. చర్యలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 1

రాష్ట్రంలో పారిశ్రామికసంబంధాలు పూర్తిగా అధ్వాన్నస్థితికి దిగజారి, కార్మిక సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ యంత్రాంగం వివిధమైన కారణంగా పారిశ్రామిక శాంతి ఒప్పందానికి రాకుండా కట్టుబడి ఉండవలసిన అగత్యం లేదని ఆంధ్రప్రదేశ్ స్టేట్ యూనియన్ కాంగ్రెస్ పక్షాన కార్యదర్శి శ్రీ ఎన్. సత్యనారాయణరెడ్డి నేడిక్కడ చెప్పారు.

శ్రీ సత్యనారాయణరెడ్డి పత్రికా ప్రతినిధులు సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలోని కొన్ని ముఖ్య పారిశ్రామిక సంస్థలలో లాకౌట్లు, వెలలతరబడి పాడుతున్న సమ్మెలవల్ల కార్మికవర్గంలో సహనం పూర్తిగా నశించినట్టు కనుపు అవుతున్నదని. పారిశ్రామిక శాంతి ఒప్పందంలో కూడా విశ్వాసం కోల్పోయారని అన్నారు

సెప్టెంబర్ లేదా అక్టోబర్ నెల ప్రారంభంలో రాష్ట్రవ్యాప్తంగా ఒక రోజు పార్శ్వతిక సమ్మె జరపడంగురించి కార్యక్రమాన్ని రూపొందించే నిమిత్తం రాష్ట్రంలోని అన్ని కార్మిక సంఘాల ప్రతినిధుల సమావేశాన్ని ఏర్పాటుచేయడానికి ఎ.పి.టి.యు.సి. సంకల్పించిందని ఆయన ఎలిమ చేసారు.

ఈ క్రింద పేర్కొన్న ఐదుకోర్కెల ఆధారంగా సమ్మెజరపాలని ఎ.పి.టి.యు.సి. కార్యవర్గం నిశ్చయించినదని ప్రధానకార్యదర్శి చెప్పారు (1) పేతనాలను స్తంభింప చేయాలనే ప్రభుత్వపనను తీవ్రంగా ప్రతిఘటించడం, (2) జీవన వ్యయసూచికి అనుగుణంగా కరువు భత్యాన్ని తక్షణం పెంచడం. జీవన వ్యయ సూచిక పై నిపుణుల సమ నివేదికను ప్రకటించడం (3) యావన్మంది కార్మికులకు వర్తించేవిధంగా బోనస్ చట్టం సవరణ జరిపేటి పద్ధతి కింద కేటాయించవలసిన పొమ్ము పరిమితిని 60 శాతం నుండి 75 శాతానికి హెచ్చింపు, (4) రిక్రైంచిమెంటు. కాంట్రాక్టీకరణ పనిముడి నిలుపుదల, లాకౌట్లు, ఉద్యోగులు చేసే పనికి యంత్రసాధనాల చాడకం మొదలైన వాటికి తక్షణం స్వస్తిచెప్పడం, (5) అన్ని పారిశ్రామిక సంస్థలలో కనీస ధరల దుకాణాల ఏర్పాటు నిత్యావసర వస్తువుల ధరల తగ్గింపు.

సమ్మెకు సంబంధించి అందరి సహకారం పొందడానికి గాను రాష్ట్ర స్థాయిలో రాష్ట్రీయ సంగ్రామ సమితి అనే పేరుతో ఒక సంస్థ ఏర్పడిందని ఆయన చెప్పారు. జిల్లా స్థాయిలోను, పారిశ్రామిక కేంద్రాలలోను అట్టి సంస్థలను ఏర్పాటు చేస్తారని కూడా చెప్పారు

రాష్ట్రీయ సంగ్రామ సమితిలో ఎ.పి.టి.యు.సి. హిందీ మజ్దూర్ సభా యక్ష శ్రమ ఉద్యోగుల సంఘం కార్యకులకు ఉద్యోగుల సంఘం పరి ఉన్నాయనీ. ఇతర సంఘాలను చేర్చుకొనడానికై సంప్రతింపులు జరుపుతున్నారని ఆయన చెప్పారు.

ఐ.ఎన్.టి.యు.సి, ఎస్.టి.యు.సి. ఉపాధ్యాయులు, కార్యకులు ఉద్యోగులు, వ్యవసాయ కూలీలు మొదలైన అన్ని వర్గాల కార్మికులు ఈ సమ్మెలో సహకరించగలరని సత్యనారాయణ రెడ్డి విశ్వాసం వ్యక్తపరిచారు. ఈ సమ్మె "ఆంధ్రప్రదేశ్ బంద్" కాగలదని అన్నారు

ఒక వేళ ఈ సంఘాలు సహకరించకపోతే ఎ.పి.టి.యు.సి. అధ్యక్షులలో కార్మికసంఘాలు సమ్మె జరుపుతాయనీ మొత్తం ఎ.పి.టి.యు.సి. పక్షంగా 175 వేలు ఉన్నదని ఆయన చెప్పారు.

ఆగస్టు 25న ప్రభుత్వ కార్యాలయాల వద్ద జనసంఘ్ ప్రదర్శనలు

న్యూఢిల్లీ, జూలై 31 (యు.ఎన్.ఐ)

ప్రభుత్వ ఆర్థిక విధానాల పట్ల వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ఉద్యమం ప్రారంభించాలని భారతీయ జనసంఘ్ నిర్ణయించినదని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ నేడిక్కడ చెప్పారు.

ఈ ఉద్యమ కార్యక్రమాన్ని మూడు దశలుగా అమలు పరచదలచినట్టుఆయన విలేకరులతో చెప్పారు.

మొదటిదశలో నగరాలు, పట్టణాలు, గ్రామాలు, పంచాయతీలలో లక్ష బహిరంగ సభలు జరపడం, ఆగస్టు 25వ తేదీనజిల్లా ప్రధాన కేంద్రాలలో ప్రదర్శనలు జరపడం. మూడవ దశలో సెప్టెంబర్ 12వ తేదీనుండి మూడు రోజులపాటు ప్రభుత్వకార్యాలయాలముందు బైఠాయింపు సమ్మె జరపడం తమ కార్యక్రమమని శ్రీ ఉపాధ్యాయ వివరించారు

రూపాయి మారకం విలువ తగ్గింపు దిగుమతులకు ఆతోధిక సౌకర్యాలు, విదేశ పెట్టుబడులకు ప్రత్యక్ష పెట్టుబడులకు ఇవ్వడం వంటి ఆర్థిక విధానాలవల్ల మనవి దేశీ సహాయంపై ఇంకా ఎక్కువగా ఆధారపడవలసి వస్తుంది. ధరలు ఇంకా విపరీతంగా పెరిగిపోతాయని శ్రీ ఉపాధ్యాయ అన్నారు.

నిజామాబాద్ మున్సిపాలిటీ రద్దు కాలం పొడిగింపు

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, ఆగస్టు 1

నిజామాబాద్ పట్టణ పురపాలక సంఘాన్ని 1988 వ సంవత్సరం ఆగస్టు 5 వ తేదీవరకు ప్రభుత్వం రద్దుచేసిన విషయం పాఠకులకు విదితమే. ఈ రద్దు కాలపు పరిమితిని ప్రభుత్వం ఇప్పుడు తిరిగి పొడిగించినట్టు తెలుస్తుంది వచ్చే సంవత్సరం అక్టోబర్ నెల అనంతరం జనరల్ ఎన్నికల తరువాత మున్సిపల్ ఎలక్షన్లు జరుగవచ్చును.

ప్రజావాణి

సీతాఫలమండి పాఠశాల

అయ్యా!

సీతాఫలమండిలోని బాల బాలికలు ఉన్నత పాఠశాల భవనం శిథిలావస్థకు ఏనాడో చేరుకున్నది. భవన పునరుద్ధరణకై విద్యాశాఖాధికారులకు పత్రికాముఖంగా ఎన్ని విజ్ఞప్తులు చేసినా పెడచెవిన పెట్టడం జరిగింది. గాలికి పెద్దదెకలు లేచిపోవడం జరిగినా అధ్యాపకవర్గం అతి వరకూ ఎట్టి ప్రమాదం జరగలేదు. కానీనేమి వర్షాలు పడినా ప్రమాదం సంభవించవచ్చు. ప్రమాదం జరిగితే దానికి విద్యాశాఖ ఆ స్కూలు కమిటీ బాధ్యత వహించవలసి ఉంటుంది.

వర్షం పడే సూచనలు కనిపిస్తే చాలు అరోజు స్కూలుకు సెలవు ఇస్తారు. కిటికీలకు వెంటిలేటర్లకు తలుపులు లేవు. గోడలు కూడా ఒక పక్కకు ఒరిగిపోయేట్టు ఉన్నాయి. విద్యార్థులు ఇన్ని ఇబ్బందులను ఎదుర్కొంటూంటే పైగా ఉపాధ్యాయులు వెలల తరబడి కొన్ని పాఠాలను బోధించక పోవడం దురదృష్టకరం.

ముఖ్యమైన విషయమేమంటే ఆ స్కూలులో చదివే విద్యార్థులు హైస్కూల్, ఎస్.సి.ఎస్.టి.లు వెళ్లేటోటికి పోతే ఎందుకూ కొరగాకుండా పోతున్నారు. ఇటీవల రెండు మూడు సంవత్సరాల కాలంలో హైస్కూల్, ఎస్.సి. విద్యార్థులు సగటున అయిదారు శాతంకంటే ఎక్కువమంది పాసవడంలేదు. అంటే ఆ స్కూలులో విద్యాబోధన ఎంత పొంపుగా ఉన్నదో ఇలెఱ్ఱమవుతున్నది

విద్యాశాఖాధికారులు ఇకనైనా జరగవలసిన చర్యలు వెంటనే గైకొనవలసినదిగా ప్రజలలో తీవ్రసంచలనం. ప్రత్యక్ష చర్యలకు పూనుకోవలసి వస్తుందని హెచ్చరిస్తున్నాను,

వినీత్ రాజాబాబ్

ఎ. వి రావు

ప్రధానకార్యదర్శి

సీతాఫలమండి యూత్ లీగ్

* * * *

డెల్టాప్రాంతంలో పైర్లకు నష్టం

అయ్యా!

రాష్ట్రంలో గత పది రోజులుగా కురియుచున్న కుంభవృష్టివల్ల పరదలు వచ్చాయి. కృష్ణా, గుంటూరు, ఉభయ గోదావరి జిల్లాలలోని డెల్టా ప్రాంతమంతయూ పరదనీటి వల్ల జలమయమయింది పచ్చని మొన తిరిగిన పరిపైరుపై పరదనీరు ప్రవహించుచున్నది. కొన్ని ప్రాంతాలలో వాటుగు రోజులుగా మునిగిన పైర్లు బయటపడలేదు, సంగంపైరు నీటిపై తేలిపోయింది. ఇక అపగం పైరు కూడా చేతికి దక్కే అవకాశం కానరావడంలేదు.

గుంటూరు జిల్లాలో రొంపేరు ప్రాంతంలో కొన్ని చేల ఎకరాలలోని పరి వాటు దెబ్బతిన్నాయి. తేవాలి, రేవల్లె కాలువలలోని సంగంభద్ర, తీమరులు పొంగి పొలాలపైగా ప్రవహించుచున్నాయి. గుండ కమ్మ ఒంగోలు కాలువలపై విరుచుకుపడినది. ఇంకా వాట్లు చేయవలసిన లక్షలాది ఎకరాలలో మొలకలు నీరు నిలవ ఉండుట వల్ల ప్రస్తుతం పాగుచేయుటకు వీలుగా కున్నది. నారుమళ్లు మునిగి దెబ్బతిన్నాయి.

కృష్ణాజిల్లాలో మురుగు కాలువలు విపరీతంగా పొంగి మొత్తం లక్ష ఎకరాలకు పైగా పరదలపాలయి పోయాయి. ఈ జిల్లాలో ఏనుగుకోడు పొంగి విజయవాడ సమీపంలోని యనమల కుదురు గ్రామం మొదలు కొడవర్రు, వల్లూరు పాలెం భద్రాజిపాలెం, పెనమకూరువరకు గల అనేక గ్రామాలు జలమయమై పోయాయి. గుండేరు పరదలవల్ల కొడాలి మొదలు ఉల్లిపాలెంవరకూగల 14 గ్రామాలు విపరీతంగా దెబ్బతిన్నాయి. కూచివూడి డైక్కునువల్ల కూచివూడి, పెద్దవూడి కార్లపూడి గ్రామాల్లోని దాదాపు 8 వందల ఎకరాలు మునిగిపోయాయి.

కపిలేశ్వరపురం, కనుమూరు, గడ్డిపాడు కురుమద్దాలి, యేల్పూరు ఉరుటూరు ముళ్ళపూడి మంటాడ, అయినంపూడి దాదాపు 10 వేల ఎకరాలలో పైర్లు జలమయమై కనపడడంలేదు.

అయినంపూడి డైక్కును పరదలవల్ల చిన ముత్తేవి, పెదముత్తేవి కాజ ఇంకా దిగువ గ్రామాలలోని పరిపైర్లు బాగా దెబ్బతిన్నాయి.

ఇందరు, గుడివాడ, కైకలూరు కాలువలలో దాదాపు 60 వేల ఎకరాలలోని పైర్లు పనికిరాకుండాపోయే ప్రమాదం ఏర్పడింది

బురమేటి పరదలు హెచ్చాయి. విజయవాడలో అతీతనగర్ మునిగి దెబ్బతిన్నది

రామవరప్పాడు గుణదల యేనికపాడు ముస్తాబాదు గ్రామాల ఆయకట్టులలో పరిపైరు యావతూ బుడమేటి పరదలవల్ల పాడైపోయాయి. ఒకటి జగూడ పడవు. రెండు కపాడు తరిగొప్పల, ఉప్పులూరు ఇందుపల్లి అమరావతి, ఉండవల్లి, ఉంగుటూరు, లంకపల్లి కొయ్యగూడెంపాడు, చినలింగాల పెదలింగాల పుట్టగుంట అరుగాలను. అరికిరాల ఓగిరాల, రామాపురం రామనగూడెం కొనికి కూరదరపల్లి, యిలపర్రు మొదలైన బుడమేటివారి గ్రామాల్లో పరదలవల్ల హెచ్చుగా దెబ్బతిన్నాయి. ఉడ్చిన పొలాల్లో వేసిన రపాయనిక ఎరువులు కూడా వృథా అయ్యాయి.

పశ్చిమ గోదావరిజిల్లాలో రామిలేరు పరదలవల్ల సత్యవోలు కొనికి గుడిపాడు పెదపాడు పాయడుగూడెం గ్రామాలకు చాలా నష్టం వాటిల్లింది. కొట్నారు రొంజరో ఆ కూడా పొంగుచున్నది అందువల్ల పోతాంగి శ్రీపర్రు, జాలిపూడి కొవ్వలి చాటుపర్రు, పోతుపర్రు గుడిగొలను దోపాడు మొదలైన గ్రామాలలో ఉడ్చిన పొలాలు మునిగిపోవడంతో అయినవి. ఈ గ్రామాలలో ఇంకా కొన్ని చేల ఎకరాలలో వాటు వేయవలసి యుండగా అధికవర్షాలకు గట్టు మునిగి పొగుకు పాద్యంగాకున్నది యెనమదుర్రు మురుగుకాలువ పొంగి గట్లు పొరుచున్నది. ఈ కాలువ ఉప్పుటేరులో పడే చివరి భాగంలోని చాలా గ్రామాలకు వరద నీటివల్ల చాలా నష్టం వాటిల్లింది.

డెల్టా రైతులు పేరా వరదలవల్ల ఏర్పడిన నష్ట నష్టాలకు గురి అవుతూ వుంటే ప్రభుత్వము మురుగు వరద అభివృద్ధిపట శ్రద్ధచూపక పోవడం విచారకరం. వరద ఉధృతి నిరోధానికై మైనర్ కమిటీ బారు కృష్ణా ప్రారంభించి రెండు సంవత్సరాలైనా ఇంతవరకూ ఖచ్చితమైన నిర్ణయ పథకాలను రూపొందించి అమలు పర్చక పోవుటవల్ల కూడా రైతులు నిరాశ చెందిపోతున్నారు.

వెంటనే రాష్ట్రంలో వరద నిరోధక పథకాలను అమలు పర్చుటకు ప్రభుత్వం పూనుకోకపోతే అధికాహారోత్పత్తి కేంద్రాలు కేవలం నివాసాలుగానే మిగిలిపోతాయి.

విజయవాడ.

యలమంచిలి శాస్త్రిరావు.

అర్థసైఆర్.

ఆంధ్రప్రదేశ్ డెల్టా రైతు సంఘం

* * * *

గోవధను పూర్తిగా నిషేధించాలి

అయ్యా!

దేశంలో సంపూర్తిగా గోహత్యను నిషేధించవలసిందుకుగాను శ్రీ రామనవమినుండ

పార్లమెంట్‌లో 57 స్థానాలకు హిందూ మహాసభ పోటీ

న్యూఢిల్లీ, ఆగస్టు 1 (పి టి ఐ)

వచ్చే ఫిబ్రవరిలో జరుగనున్న జనరల్ ఎన్నికలలో హిందూమహాసభ 57 పార్లమెంటరీ స్థానాలకు 450 అసెంబ్లీ స్థానాలకు పోటీ చేస్తుందని అఖిలభారత హిందూ మహాసభ అధ్యక్షుడు శ్రీ నిత్యభారాయణ లెఫ్టి నేడు ఇక్కడ విలేకరులకు చెప్పిందింది. హిందూమహాసభ పోటీచేసే స్థానాల సంఖ్య పెరిగే అవకాశమున్నట్లు ఆయన తెలిపారు.

ప్రస్తుతం జరిగిన సార్వత్రిక ప్రచారం 7 రాష్ట్రాలలో పరిశీలించినట్లు పోటీ చేస్తారని శ్రీ నిత్య భారాయణ్ లెఫ్టి పేర్కొన్నారు. మధ్యప్రదేశ్‌లో 200 అసెంబ్లీ స్థానాలకు 20 పార్లమెంటరీ స్థానాలకు ఉత్తరప్రదేశ్‌లో 100 అసెంబ్లీ స్థానాలకు 15 పార్లమెంటరీ స్థానాలకు గుజరాతులో 50 అసెంబ్లీ స్థానాలకు 5 పార్లమెంటరీ స్థానాలకు పార్టి అభ్యర్థులు పోటీ పుంటుందని ఢిల్లీలోనిమూడుపార్లమెంటరీ స్థానాలకు తమపార్టి అభ్యర్థులు పోటీ చేస్తారని ఆయన వివరించారు.

కమ్యూనిస్టులు మినహా మిగతా అన్ని ప్రతిపక్షాలతోను తమ పార్టి ఎన్నికల ఒప్పందం కుదుర్చుకొంటుందని శ్రీ లెఫ్టి తెలిపారు. హిందూ మహాసభ ఎన్నికల ప్రణాళికలోని అంశాలు అతయాలను పేర్కొంటూ దేశంలో హిందూ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే ప్రణాళిక ప్రధాన లక్ష్యమన్నారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు కామరాజ్ బెర్లిన్ రాక

తూర్పు బెర్లిన్, ఆగస్టు 1 (పిటిఐ)

భారతజాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్, జర్మన్ రిపబ్లిక్ పర్యటనార్థమై మాస్కో నుండి విమానంలో బయలు దేరి నేటి రోజున ఉక్కడికి చేరారని ఎ.డి. వార్తా సంస్థ ప్రకటించింది.

బెర్లిన్‌లో పోలిస్ ఫిల్ విమానాశ్రయంవద్ద, శ్రీకామరాజ్‌కు, వేమన్ ప్రంట్ కౌన్సిల్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ ఎరిక్ జాకెస్ స్వాగతం పలికారు. కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్‌కు పౌరుల స్వాగతం చెప్పుతూ, ఈ పర్యటనవల్ల పరస్పర అవగాహన పెరిగి విషయాలపై ఒకరి అభిప్రాయాలొకరికి తెలియ పరచుకోవడానికి అవకాశం కలుగుతుందన్నారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకామరాజ్ మూడురోజులపాటు తూర్పు జర్మనీలో గడుపుతారు.

వేమన్ కౌన్సిల్ ప్రెసిడెంటు ప్రొఫెసర్ ఎరిక్ జాకెస్ అతిథిగా శ్రీకామరాజ్ బెర్లిన్‌లో రెండురోజులు ఉంటారని సోవియట్ వార్తా సంస్థ టాస్ ప్రకటించింది.

ఆగస్టు 15 నుండి జయప్రకాశ్ నారాయణ్ నాగాలాండ్ పర్యటన

షిలాంగ్, ఆగస్టు 1 (యు.ఎన్.ఐ)

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఆగస్టు 15 నుండి ఐదు రోజులపాటు నాగాలాండ్ పర్యటన గావిస్తారని నేడిక్కడ తెలియవచ్చింది.

శాంతి పాదక సంఘంతో రాజీ కుదుర్చేసిన తర్వాత అయన నాగాలాండ్ వెళ్ళడం ఇదే మొదలు.

నాగాలాండ్ సమస్యపై పరిష్కారం సాధించడంలో సహకరించవలసిందిగా అనేక నాగా నాయకులుచేసిన అభ్యర్థనల పురస్కరించుకొని శ్రీ జయప్రకాశ్ ఈ పర్యటనకు పూనుకున్నారు.

చారిత్రిక రికార్డుల సంఘ సమావేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 1

ఢిల్లీ విశ్వవిద్యాలయం అధ్వర్యం కింద భారత చారిత్రిక రికార్డుల సంఘ సమావేశం అక్టోబరు నెలలో 7 నుంచి 9 వ తేదీ వరకు ఇక్కడ జరుగుతుంది.

పైగతట మారు ఈ సమావేశం చండీగఢ్‌లో 1961 లో జరిగింది. అత్యవసర పరిస్థితి ఫలితంగా ఆ తర్వాత ఈ సమావేశం జరపటానికి వీలుగాలేదు.

శాంతియుతంగా నాగా సమస్య పరిష్కారం చేసుకోవడానికి కృషి

అజ్ఞాతవాగాలకు కొండజాతి నాయకుల విజ్ఞప్తి

కొహిమా, ఆగస్టు 1 (పి టి ఐ)

నాగా సమస్య శాంతియుతంగా భారత ప్రభుత్వంతో పరిష్కరించుకోవలసినదిగాను, ఎదటి వారితోనూ కూడా అవగాహన చేసుకోవడం అలవరచుకోవలసినదిగాను ట్యూయన్ సింగ్ లో జరిగిన కొండజాతుల సమావేశం అజ్ఞాత వాగాలకు విజ్ఞప్తిచేసింది.

రెండురోజులపాటు జరిగిన యీ సమావేశానికి ఆరుకొండ జాతుల నాయకులు, పెక్కుమందిఅజ్ఞాతవాగాలుకూడా హాజరైనారు.

భారతప్రభుత్వంతో శాంతి చర్చలు కొనసాగించవలసినదిగాను సమస్యను పరిష్కరించుకోవలసినదిగాను విజ్ఞప్తి చేస్తూ తీర్మానించారు.

పన్నుల హెచ్చింపునకు వ్యతిరేకంగా సిరిసిల్లలో హర్తాల్

సిరిసిల్ల ఆగస్టు 1

సిరిసిల్లలో ఇంటిపన్ను అధికహెచ్చింపు ప్రణాళిక పట్ల కమిటీ అధ్వర్యాన ఒకరోజు మరాడాలు మూసివేశారు అధిక పన్నులు రద్దు చేయాలని ఊరేగింపు జరిపారు. తర్వాత కాళేశ్వర టాకీస్‌లో జరిగిన సమావేశంలో పలువురు వక్తలు అధిక పన్నుల వ్యతిరేకంగా ఉపన్యసించారు. గ్రామ పంచాయితీకి ఒక మెమొరాండం అమర్పించారు.

పాక్ కుయుక్తి వల్ల ప్రపంచ కోర్టులో దక్షిణాఫ్రికా విజయం

న్యూఢిల్లీ, జూలై 31 (యు.ఎన్ ఐ)

నైరుతి ఆఫ్రికాపై పాలనాధికారానికి సంబంధించిన వివాదంలో ప్రపంచ న్యాయస్థానం జాత్యహంకార విధానాన్ని అనుసరిస్తున్న దక్షిణాఫ్రికాకు అనుకూలంగా తీర్పుచెప్పడానికి కారణం పాకిస్తాన్ ద్విముఖ విధేయంగ విధానమేనని కేసు వివరాలు వెల్లడి చేస్తున్నాయి.

పాకిస్తాని జడ్జి జఫ్రుల్లాఖాన్ కూడా అని బహుపూర్వకంగా కోర్టు విచారణలకు హాజరు కావడం మానివేశారు.

అన్యాయ్యమిటిలో ఈ విషయంపై చర్చలో పాల్గొన్న జడ్జీలు విచారణలకు హాజరుకావద్దని చైర్మన్ చేసిన సూచనను జఫ్రుల్లాఖాన్ పాటించి తీసుకున్నారు. సమితి చర్చలో పాల్గొన్న పెక్కిలో జడ్జిమాత్రం చైర్మన్ సూచనను త్రోసిరాజని దక్షిణాఫ్రికాకు వ్యతిరేకంగా వోటు చేసారు.

దక్షిణాఫ్రికాపై ఆర్థిక ఆంక్షలను విధించడానికి అంగీకరించిన ఐ రాష్ట్ర అధికారంతో వాణిజ్య వ్యవహారాలు సాగించా మొట్టమొదటి దేశం కూడా పాకిస్తానే.

చీరాలలో ఎస్.ఎస్.పి రాష్ట్ర సమావేశం 3న ప్రారంభం

హైదరాబాద్, ఆగస్టు 1 (ఎ.ఎన్.ఎస్)

జనరల్ ఎన్నికలు తదితర ముఖ్య విషయాలను చర్చించడానికి సంయుక్త సోషలిస్టుపార్టి రాష్ట్రశాఖ ఆగస్టు 3 4 తేదీలలో చీరాలలో సమావేశమవుతున్నది. రాష్ట్ర ఎస్.ఎస్.పి అధ్యక్షుడు శ్రీ టి కె ఆర్. శర్మ రేపు హాగార్జున సాగర్ మీదుగా చీరాలకు వెళ్ళుతారు. రాష్ట్రకమిటి సభ్యుడు శ్రీ బద్రీవిశాల్ పిట్టి కూడ రేపు చీరాలకు బయలుదేరుతారు. గుంటూరుజిల్లా యూనిట్ అధ్యక్షుడు జగన్ వివిధ కార్యక్రమాలలో ఆయన పాల్గొంటారు.

ఆకాశవాణి

బుధవారం 3-8-1966

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోహెర్ట్జ్)

ఉ 6-00 వందేమాతరం, కార్యక్రమ వివరణ 6-10 భక్తిరంజని 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 మాతృముక్తావళి 6-50 వాద్య గోష్ఠి (విజయవాడనుండి కేంద్రం) 7-00 తెలుగులో వార్తలు 7-15 వి.వి. నీలారాయ్ వీణ 7-45 కమలాబాయ్ పోడర్; ఖయాల్ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 బిస్మిల్లాఖాన్ షహనాయ్ 9-00 వార్తా వరణ మూడవ, ప్రసార సమాప్తి.

11-45 ఉన్నత పాఠశాలలకు ఉర్దూ 12-05 ప్రసారసమాప్తి.

మ: 12-30 శాస్త్రీయుల కార్యక్రమం (విజయవాడనుండి కేంద్రం) 1-00 మహిళా సమాజం స్త్రీల కార్యక్రమము 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 చిత్రపథి 1-50 తెలుగులో వార్తలు 2-00 వార్తా వరణ మూడవ, 2-10 ఉర్దూలో వార్తలు 2-20 కన్నడ పాటలు 2-30 ప్రసార సమాప్తి.

సా: 5-30 స్థానిక ప్రకటనలు 5-35 లలిత సంగీతం; 5-50 పద్య పఠనం 6-00 ఆంగ్లములో వార్తలు 6-00 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) (హైదరాబాద్, కడపలు మాత్రమే) 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 ప్రస్తుతాంశం 6-30 వ్యవసాయిక విషయాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష 7-25 ముఖ్య ప్రకటనలు, విశ్రామసంగీతం 7-30 భారత దర్శనం 7-45 శాలచక్రం; మన కర్తవ్యం ప్రసంగం 8-00 ఎండమావులు నాటిక 8-30 ప్రాదేశిక సంగీత: 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-45 కమలాబాయ్ పోడర్; ఖయాల్ 10-00 వరకు ఉర్దూలో కార్యక్రమము 10-30 ఆంగ్లంలో వార్తలు 10-35 వార్తావరణ మూడవ, అనగణమన, ప్రసారసమాప్తి

హైదరాబాద్-బి

6-00 హైదరాబాద్ ఎ వరె 7-42 ప్రసార సమాప్తి.

49.42 మీ (6120 కిలోహెర్ట్జ్)

5-00 హైదరాబాదు ఎ వరె 9-00 వార్తావరణ మూడవ, ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోహెర్ట్జ్)

(హైదరాబాద్ మాత్రమే)

11-45 శ్యామశాస్త్రి; కీర్తనలు 12-05 ప్రసార సమాప్తి.

మ: 12-30 హైదరాబాదు ఎ వరె 2-10 గానమధుర 2-30 పాటసమాప్తి

60.12 మీ (4990 కిలోహెర్ట్జ్)

సా 5-30 హైదరాబాద్ ఎ వరె 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ ఎ వరె 9-20 విశ్రామ సంగీతం (ఢిల్లీనుండి కేంద్రం) 9-30 హైదరాబాదు ఎ వరె 9-45 వి. వి. నీలారాయ్: వీణ 10-30 హైదరాబాద్ ఎ వరె 10-35 వార్తావరణ మూడవ, అనగణమన, ప్రసారసమాప్తి.

విజయవాడ

367.1 మీ (840 కిలోహెర్ట్జ్)

ఉ 6-00 వందేమాతరం, తులోదయం ప్రసారవిశేషాలు 6-10 భక్తిరంజని 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 మాతృముక్తావళి 6-50 బజారు రేటులు 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ వరె 7-46 హిందీపాఠం 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 హైదరాబాద్ వరె 9-15 ప్రసార సమాప్తి.

మ: 12-15 వార్తలు—వ్యాఖ్యలు దేశభక్తి గేయము 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 మహిళాసమాజం (హైదరాబాద్ నుండి కేంద్రం) 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వార్తావరణ మూడవ, ప్రసార సమాప్తి.

సా: 5-30 స్థానిక ప్రకటనలు 5-35 లలితసంగీతం, పద్యపఠనము (హైదరాబాద్ నుండి కేంద్రం) 6-00 ఆంగ్లములో వార్తలు 6-06 వాద్యబృందం 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 ముఖ్యప్రకటనలు విశ్రామసంగీతం 6-30 పంటసీమలు 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష 7-30 మన ఆహార సమస్య జాతీయ సమస్య కాని పార్టి సమస్య కాదు ప్రసంగం 7-40 ఊపిరి పాట 7-46 లలిత సంగీతం: శ్రీ. భావరాయుడురావు 8-00 వాటిక (హైదరాబాద్ నుండి కేంద్రం) 8-30 చిత్ర తరంగిణి ఫిల్మ్ సంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు 9-20 విశ్రామ సంగీతం 9-45 అమృత వాణి 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 వార్తావరణ మూడవ, అనగణమన, ప్రసారసమాప్తి.

కడప

388.6 మీ (900 కిలోహెర్ట్జ్)

సా: 5-30 నుండి రా: 10-35 వరకు

(శనివారములు మాత్రము)

సా: 5-30 నుండి రా: 11-05 వరకు

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోహెర్ట్జ్)

సా: 5-30 నుండి రా: 10-35 వరకు

89.42 మీ (8365 కిలోహెర్ట్జ్)

(హైదరాబాద్ మాత్రమే)

రానున్న జనరల్ ఎన్నికల తేదీలు

లోక్‌సభలో న్యాయశాఖ మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 1 (యు.ఎన్ ఐ)

వచ్చే సాధారణ ఎన్నికలను ఫిబ్రవరి 19 నుండి 26వ తేదీలలో జరపాలని ఎన్నికల కమిషన్ నిర్ణయించినట్లు న్యాయశాఖ మంత్రి శ్రీ జి ఎస్. పాఠక్ నేడు రాజ్యసభలో శ్రీ జగన్ నాథ్ రాయ్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ తెలిపారు.

వివిధ నియోజక వర్గాలలో పోలింగ్ తేదీలు మాత్రం క్రమంగా నిర్ణయించలేదని ఆయన అన్నారు.

వోటర్ల సంఖ్య చాలా హెచ్చుగా ఉన్నందువల్ల బ్యాలట్ పత్రాల ముద్రణను విశేషీకరించవన్నట్లు ఆయన వెల్లడించారు. అవసరమైతే పైన పేర్కొన్న పెద్దలలో కూడా బ్యాలెట్ పత్రాలను అచ్చు వేయించగలమని అన్నారు.

ప్రతిపక్షాన్ ఆరోపణ ఈ పనిని ప్రైవేట్ ప్రింటర్లకు అప్పగిస్తే చాలా ప్రమాదం

మంత్రి: అమాట దృష్టిలో ఉంచుకుంటాము.

శ్రీ జగన్ నాథ్ రాయ్: పంజాబ్ రాష్ట్ర విభజనబిల్లు ఇంకా సిద్ధంకాలేదు. పంజాబ్ సూబా హరియానాలలో కూడా ఇతర రాష్ట్రాలతో పాటే ఎన్నికలు జరపడానికి వీలుంటుందా?

మంత్రి: ఎన్నికల కమిషన్ ఆవిషయం పరిశీలించవలసి ఉంటుంది.

శాసన సభకు పి. కె. అత్రె రాజీనామా

బొంబాయి, ఆగస్టు 1 (యు. ఎన్. ఐ)

మహారాష్ట్ర—మైసూరు సరిహద్దు వివాదాన్ని పరిష్కరించడంలో జరుగుతున్న జాప్యంపట్ల నిరసనగా బొంబాయి రాష్ట్ర అసెంబ్లీలో డెమొక్రాటిక్ ప్రముఖుడు, స్థానిక మహారాష్ట్ర దినపత్రిక మరాఠా సంపాదకుడు శ్రీ పి. కె. అత్రె నేడు అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామాను సమర్పించారు.

ఏర్పాటుచేయదలచిన ఏకసభ్య కమిషన్ నిబంధనలపై రెండు నెలల లోపల తుది నిర్ణయం చేయాలని మైసూరు, మహారాష్ట్ర ముఖ్యమంత్రులను కోరుతూ కాంగ్రెస్ పరిశీలన కమిటి జూలై 5 వ తేదీనాడు తీర్మానించిన దాన్ని ఆగస్టు 1 వ తేదీనుండి లోక్ మాన్యతిలక్ జయంతివాటినుండి అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామాచేయదలచినట్లు గెకొనిన నిర్ణయాన్ని శ్రీ అత్రె ప్రకటించారు.

నేడు శాసన సభా కార్యాలయం మూసివున్నందువల్ల శ్రీ అత్రె, రాజీనామా పత్రాన్ని స్పీకర్ కు పంపడానికి వీలులేకపోయింది. మరాఠా పత్రికా కార్యాలయంలో తిలక్ విగ్రహం పాదాలవద్ద ఆయన తన రాజీనామా పత్రం ఉంచారు. రేపటి రోజున తన రాజీనామా పత్రాన్ని స్పీకర్ కు పంపుతానని శ్రీ అత్రె చెప్పారు.

నిజామాబాద్‌లో కేంద్ర ప్రభుత్వ సిబ్బంది సహాయక దినం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, ఆగస్టు 1

స్థానిక తంతి తపాలాశాఖ కార్యాలయ ఆవరణలో తంతి తపాలాశాఖ సిబ్బంది కేంద్ర ప్రభుత్వపు ఇతరశాఖల సిబ్బంది మధ్య అధ్యర్యాన జూలై 27వ తేదీన జాతీయ సహాయ దినం జరిపి, బహిరంగ సభను ఏర్పాటు చేశారు. న్యాయవాది శ్రీ బి మాడిశ్యారెడ్డి సభకు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు పి. హుసేన్, అమీలుద్దీన్ రహమాన్, బి. జి. త్రివేది, టి. కాళాకృష్ణమూర్తి ప్రభృతులు ఉపన్యసించారు.

దాతృత్వానికి సహాయంగా "వెంటనే కరువు భత్యం హెచ్చించాలని" తపాలాశాఖ పోస్టుమన్, లైన్‌మన్, మోటారు వర్కు వాడంతా బాడ్జీలు ధరించి తమ పనులు నిర్వహించారు.

విదేశాలలో చదువుకొనే భారతీయ విద్యార్థులకు ఋణ సహాయం

న్యూఢిల్లీ, ఆగస్టు 1

విదేశాలలో వివిధ కళాశాలలలోనూ విద్యాసంస్థలలోనూ సీట్లు సంపాదించి, ఉన్నత విద్యాధ్యయనం నిమిత్తం ఈ సంవత్సరమే ఇక్కడ నుంచి బయలుదేరి వెళ్ళనున్న విద్యార్థులకు ఋణ సౌకర్యాలు కల్పించాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది. దీనిమీద అప్పు అయిదు సంవత్సరాలలో తీరిస్తే అయితే 2 శాతం వడ్డీ సంవత్సరాలలో తీరిస్తే 4 శాతం వడ్డీ ఉంటుంది. విద్యార్థుల తల్లిదండ్రుల లేదా సంరక్షకుల వెలవరి ఆదాయం రూ. 8,000లు లేదా అంతకు ఎక్కువగానీ ఉంటే ఈ అప్పు ఒక సంవత్సరానికి మాత్రమే ఇస్తారు.

ఇండియా స్టేట్ బ్యాంకు, దాని శాఖలు, విదేశీ మారక ద్రవ్య వ్యవహారాలు చూచే ఇతర బ్యాంకుల ద్వారా ఈ పథకం నిర్వహిస్తారు. అహమ్మదాబాదు, బొంబాయి, కలకత్తా, న్యూఢిల్లీ, కాన్పూరు, మద్రాసు, హైదరాబాదు నగరాలలోని ఇండియా స్టేట్ బ్యాంకు ప్రధానశాఖాలయాలకుగాని అహమ్మదాబాదు, బొంబాయి, కలకత్తా, న్యూఢిల్లీ, కాన్పూరు, మద్రాసు నగరాలలోని ఇండియా రిజర్వు బ్యాంకు కార్యాలయాలలో విదేశీమారక ద్రవ్య వ్యవహారాలు చూచే విభాగాలకుగాని ప్రాసి దరఖాస్తు ఫారాలు తెప్పించుకోవచ్చును.

అభివృద్ధిసాధన కృషిలో సాంకేతిక విజ్ఞాన శాస్త్రాల వినియోగం

న్యూఢిల్లీ, ఆగస్టు 1

అభివృద్ధి సాధనకు జరిగే కృషిలో విజ్ఞానశాస్త్రం, సాంకేతికతలను వినియోగించుకునేందుకు రూపొందించబడిన సమగ్ర పథకాన్ని యునైటెడ్ నేషన్స్, తత్సంబంధమైన సంస్థలద్వారా ప్రపంచవ్యాప్తంగా అమలు పరచాలి.

అభివృద్ధి సాధన కృషికి విజ్ఞాన శాస్త్రం, సాంకేతికతలను వినియోగించటంలో నిలకడలేనందుకు యే ఏర్పాటు చేయబడిన సంఘం లేనేవి సిఫారసులలో ఇది ప్రభావమేంది. ప్రణాళికా సంఘం సభ్యుడు ప్రొఫెసర్ ఎం. ఎస్. ఆచార్, ఈ సంఘానికి అధ్యక్షుడు.

ఈ సంఘపు నివేదికను యునైటెడ్ నేషన్సు అతర్వాత సమర్పిస్తారు.

పరకాలలో సారస్వత ఉపన్యాసాలు

పరకాల ఆగస్టు 1

హిందీ ప్రచారసభ ఆధ్వర్యాన ఖర్. హిందీ రచయిత అగు శ్రీ పెమ్మూరి రాధాకృష్ణమూర్తి గత వెల జరిపిన తదీన స్థానికజిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో "సాహిత్యము-సాంస్కృతిక సమన్వయము" అనే విషయంపై ప్రసంగించారు. పాఠశాలవిద్యార్థులు కూడా విశేషంగా విచ్చేసి వినియోగించారు. శ్రీ పెరుమాళ్ళయ్య ధన్యవాద సమర్పణతో సమావేశం ముగిసింది. ఈ సమావేశానికి పాఠశాల ప్రధానాధ్యాపకులు శ్రీ వెంకటనారాయణ యాదవ అధ్యక్షత వహించారు.

స్థానిక మాధ్యమిక పాఠశాలలో గూడా శ్రీ రాధాకృష్ణమూర్తి మాతృభాష ప్రాధాన్యమునుగూర్చి హిందీ సాహిత్యమునుగూర్చి ఉపన్యసించారు సమావేశానికి ప్రధానోపాధ్యాయులు శ్రీ సమ్మయ్య అధ్యక్షత వహించారు మాతృభాషలవలో అతిథిని సత్కరించారు. శ్రీ జగన్ మోహన్ వందన సమర్పణచేశారు.

నిజామాబాద్ హోటల్ యజమానుల సంఘం ఎన్నికలు

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, ఆగస్టు 1

నిజామాబాద్ హోటల్, కాఫీ క్లబ్ యజమానుల సంఘం ద్వితీయ వార్షికోత్సవం శ్రీ ఎం. పి అనంద్ అధ్యక్షతన ఇక్కడ జరిగింది. కార్యదర్శి శ్రీ బి. రాజారావు వార్షిక నివేదిక జమా ఖర్చుల పట్టికను సమర్పించారు. అటు తరువాత జరిగిన ఎన్నికలలో దిగువ పేర్కొనిన వారు ఏకగ్రీవంగా కార్యవర్గానికి ఎన్నికైనారు.

అధ్యక్షుడు: శ్రీ పి అనంద్ కాలు ఉపాధ్యక్షుడు: శ్రీ డి. రాములు. ప్రధాన కార్యదర్శి: శ్రీ బి రాజారావు కోశాధికారి: శ్రీ జాన్ దంద్. ఇంకా 11 మంది కార్యవర్గ సభ్యులుగ ఎన్నికైనారు.

చట్టవిరుద్ధ చర్యల నిరోధక బిల్లును అటకాయించాలని లోక్‌సభలో ప్రతిపక్షాల నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 1 (యు. ఎన్. ఐ)

చట్టవిరుద్ధ కార్యకలాపాల (నిరోధక) బిల్లుకు ప్రతిదళలోనే అవరోధాలు కల్పించగలమని ప్రతిపక్షం నేడు ప్రభుత్వానికి హెచ్చరిక చేసింది.

జూలై 27 వ తేదీ నాడు జారీచేసిన చట్ట విరుద్ధ కార్యకలాపాల (నిరోధం) ఆర్డినెన్సుకు బదులుగా ఈ బిలు అమలులోకి వస్తుంది. పేర్పాటు ధోరణులను, దేశ ప్రాదేశిక సమగ్రతకు భంగం కలిగించే ఇతర చర్యలను, చట్టవిరుద్ధమైన చర్యల ద్వారా ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి జరిగే యత్నాలను నిరోధించడానికి ఈ బిల్లు అధికారాలు ఇస్తుంది.

ఈ బిల్లుపై జరిగిన చర్చలో ప్రతిపక్షాలవారు ధ్వజ మెత్తారు. బిలు ప్రవేశపెట్టే సమయంలోనే తొలిసారి దీనిపై చర్చ జరగాలని వారు కోరారు. బిలును ప్రవేశపెట్టడానికి హోమ్ మంత్రి శ్రీ నందా సభ అనుమతిని కోరినప్పుడు సభ్యులు ఆక్షేపణలు తెలిపారు. మంత్రిని అవహేళన చేశారు.

కాంగ్రెస్ సభ్యులు హర్షధ్వానాలు చేసి మంత్రిని ప్రోత్సహించారు. 218 వోట్ల బిలు ప్రతిపాదనకు అనుకూలంగా 68 వోట్లు వ్యతిరేకంగావచ్చి ఒక సభ్యుడు తటస్థంగా ఉండిపోయినందున బిల్లు ప్రవేశపెట్టడానికి అనుమతి లభించినది.

రక్షణ నిబంధనల అమలును కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితం చేయడానికి ఉద్దేశించిన భారత రక్షణ (సవరణ) బిల్లును సభలో ప్రవేశపెట్టడానికి హోమ్ మంత్రి తెలిపినప్పుడు, సభ్యులు మరోసారి గొడవ చేసారు.

ఈ బిల్లు విషయంలో మాత్రం ప్రతిపక్షాలు డివిజన్ కోరలేదు,

సరియైన రీతిలో రైలు ప్రమాదాల నివారణకు కృషి

ఉత్తర రైల్వే సిబ్బంది విజ్ఞప్తి

లక్నో, జూలై 31 (యు. ఎన్. ఐ)

రైలు ప్రమాదాలు సంభవించకుండా నిరోధించే విషయంలో వాస్తవిక దృక్పథం ప్రదర్శించాలని ఉత్తర రైల్వేలోని స్టేషన్ మాస్టర్ల సంఘం రైల్వే బోర్డుకు విజ్ఞప్తిచేసింది.

జీవన వ్యయం సూచికి అనుగుణంగా వేతనాలు మంజూరుచేయాలని కోరుతూ ఆ సంఘం తీర్మానించింది.

స్వల్ప వేతనాలు, పైఉద్యోగాలకు పోయే అవకాశాలు లేకపోవడం వల్ల సిబ్బందిలో అసంతృప్తి పెరిగివదనీ అరికట్టే ప్రమాదాలకు దారితీస్తున్నదనీ అంతకు ముందు సంఘ సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ రాజ్ దేవ్ సింగ్ అన్నారు.

రైలు ప్రమాదాలకు అధికారుల కారణమని సంఘాధ్యక్షుడు పార్లమెంటు సభ్యుడు అయిన శ్రీ యధ్ వీర్ సింగ్ అన్నారు.

డన్‌లప్

సైకిల్ టైర్లు, ట్యూబ్‌లను ఎక్కువ ధర పెట్టి కొనబోకండి

డన్‌లప్ సైకిల్ టైరులు, ట్యూబ్‌లు కొనేవారి సౌకర్యంకోసం వాటి చిల్లర ధరలు కింద వివరించబడినవి. అధికార నియుక్తులైన డన్‌లప్ డీలర్‌ల వద్దనే వీటిని కొనండి. ఎక్కువ ధర పెట్టకండి.

డన్‌లప్ రోడ్‌స్టర్

టైరు రు. 6.84

ట్యూబ్ రు. 2.96

బేట్స్ డన్‌లప్

టైరు రు. 5.69

ట్యూబ్ రు. 5.67

బేట్స్ డన్‌లప్ సైకిల్ రిక్షా

టైరు రు. 8.13

అమ్మకం స్థానిక పన్నులు అదనం

అధికార నియుక్తులైన డన్‌లప్ డీలర్ వద్దనే మీకు కావలసిన వాటిని కొనుక్కోండి

ప్రజా సంక్షేమం దృష్ట్యా ప్రకటన చేసినవారు

ది డన్‌లప్ రబ్బర్ కంపెని (ఇండియా) లిమిటెడ్

DCTC-31 TM.

కుటుంబము అంతటికి ఫోస్‌ఫోమిన్ వల్ల ఆరోగ్యము కలుగును

ఫోస్‌ఫోమిన్ పండు రుచిగల ఆకుపచ్చ విటమిన్ టానిక్. దీనిలో విటమిన్ బి కాంప్లెక్స్ మరియు అవేక్ గ్లుయిసరోల్ పాస్ఫేట్లు గలవు. వాటివలన మీకుటుంబము దారుఢ్యముగా, సరదాగా, ఆరోగ్యముగా నుండును. ఇంట్లో ఫోస్‌ఫోమిన్ ఉంచండి. దానితో అలసట, ఆయాసము ఇక ఎంత మాత్రమూ వుండవు. ఫోస్‌ఫోమిన్ శక్తి నిచ్చును. ఆకలిని అధికము చేయును. సహన శక్తిని పెంపొందించును. మరియు శరీరము యొక్క రోగ నిరోధక శక్తిని ఎక్కువ చేయును. కుటుంబములో అంతా ఆరోగ్యముగా వుండడానికి రహస్యం ఫోస్‌ఫోమిన్

SQUIBB ®

® ఇ. ఆర్. స్క్విబ్ & సన్స్, ఇన్కార్పొరేటెడ్ వారి ట్రేడ్ మార్కులు సిస్టాలం మీద రిజిస్టర్ అయినవి. ఆమోదయోగ్యత కలదని గ్రేటర్ ప్రయోజనాలు అనుపాటు.

SARABHAI CHEMICALS

Squibb SC 881 Tel

సౌబర్ జెట్ విమానాల కొనుగోలుకుపాక్ యత్నంపై లోక్ సభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, ఆగస్టు 1 (యు ఎన్ ఐ)

అమెరికాలో నిర్మాణం చేసిన అయుధాలను, పరికరాలను ఇతర దేశాల ద్వారా ప్రత్యేకంగా యస్ 86 సాబరి జెట్ యుద్ధ విమానాలను పాకిస్తాన్ "తెప్పించుకోవడానికి ప్రయత్నిస్తోందని కొంత సరుకు చేరిందని" ప్రభుత్వానికి సమాచారం చేరినట్లు నేడు లోక్ సభ ప్రశ్నోత్తర కాలంలో రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ చెప్పారు.

ఈ విషయాన్ని అమెరికా ప్రభుత్వానికి భారత ప్రభుత్వం తెలియపరచిందని. అమెరికా ప్రభుత్వం ఈ సందర్భంలో చర్య తీసుకోవచ్చునని కూడా రక్షణ మంత్రి అన్నారు.

మారణాయుధాల అమ్మకం విషయంలో అమెరికా విధానానికి సంబంధించినంతవరకు తమ విధానంలో ఎట్టి మార్పులేదని భారత దేశానికి పోమిని ఇచ్చినట్లు శ్రీ చవాన్ చెప్పారు.

ఈ విషయాన్ని గురించిలోక్ సభలో పలువురు ప్రతిపక్ష సభ్యులు. కొందరు కాంగ్రెసు సభ్యులు తీవ్రంగా ప్రశ్నను వ్యక్తపరచినపుడు రక్షణమంత్రి శ్రీ చవాన్ పై సమాధానం చెప్పారు.

పాకిస్తాన్ ఇతర దేశాలనుండి సాబర్ జెట్ యుద్ధవిమానాలను తెప్పించుకోకుండా నివారించటానికి నిర్దిష్టమైన చర్యను తీసుకొన్నది వెల్లడించాలని కొందరు సభ్యులు పట్టుపట్టినపుడు ఈసందర్భంలో వాషింగ్టన్‌కు లేఖ ప్రాసిన ఉదంతాన్ని శ్రీ చవాన్ పునరుద్ఘాటించారు.

అమెరికా విమానాలను పడేలాలు పాకిస్తాన్‌కు సరఫరా చేస్తున్నాయని శ్రీమతి రేణుచక్రవర్తి ప్రశ్నించారు. సైనిక సహాయ కార్యక్రమాల క్రింద అమెరికా ఇటువంటి విమానాలను ఇరాన్ టర్కీ దేశాలకు సరఫరా చేస్తూందని రక్షణ మంత్రి జవాబు చెప్పారు పాకిస్తాన్ ఈదేశాలనుండి సాబర్ జెట్ యుద్ధవిమానాలను తెప్పించుకోగలుతూంది

మొగిలిగిద్ద గ్రామంలో విద్యార్థుల సమ్మె విరమణ

మొగిలిగిద్ద ఆగస్టు 1

పూర్వనగర్ తాలూకాకు చెందిన మొగిలిగిద్ద గ్రామంలో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు. వి ఇడి. పట్టభద్రుడైన హెడ్మాస్టరును నియమించాలని నిజాదాబులచేస్తూ జూలై 26 వ తేదీ ఉదయం 10 గంటలకు శాంతియుతంగా సమ్మె జరిపారు. ప్రస్తుత పాఠశాల 7 సంవత్సరాల క్రితం మాధ్యమిక పాఠశాలగా ఉండేది. అటు తరువాత జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలగా మారినది. సమ్మె జరిగిన మరుసటి రోజు గ్రామపెద్దలు. ఒక వారం రోజులలో వి. ఇడి డిగ్రీపొందిన ప్రధానోపాధ్యాయుని నియమించగలందులకు కృషి చేయగలమని వాగ్దానం చేశారు. విద్యార్థులు సమ్మెను విరమించి 27 వ తేదీనుండి పాఠశాలకు మామూలుగా వెడుతున్నారు.

కడప పట్టణంలో కుటుంబ నియంత్రణ కేంద్రంఏర్పాటుకైకృషి

(ఆంధ్రభూమి విలేకరి)

కడప, ఆగస్టు 1

కడప పట్టణంలో వివిధ పారిశ్రామికులగల కుటుంబ నియంత్రణ కేంద్రమును నెలకొల్పడానికి కడప పురపాలక సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని 48,700 రూపాయలు గ్రాంటు రుణరూపంలో కోరినట్లు మున్సిపల్ ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ కె. రామానులు రెడ్డి మీ విలేకరికి చెప్పారు. పది వేల రూపాయల వ్యయంతో బుగ్గవాడి వద్ద దోబీఘాటాలు నిర్మించాలని నిర్ణయించి ప్రభుత్వ సహాయం కోరినట్లు కూడా ఆయన చెప్పారు

సింగిల్లలో గాంధీ మైదానం

సిరిసిల్ల, ఆగస్టు 1

సిరిసిల్ల గ్రామ పంచాయతీ పర్వతగిరి సమావేశంలో గాంధీ మైదానాన్ని ప్రజల పాఠశ్యార్థమై వెంటనే ఉద్యానవనంగా రూపొందించాలని తీర్మానించినట్లు.

నగరంలోని పలువురు దొంగ వ్యాపారులకు శిక్షలు, జరిమానాలు

హైదరాబాద్ జూలై 30(ఎ.ఎన్.ఐ)

దొంగ రేషన్ కార్డులు పెట్టి బియ్యం తీసుకొని బ్లాక్ మార్కెట్‌లో అమ్మిన కారణానికి భాగ్యలక్ష్మి హియర్ద్దీన్ అనే అతనికి రెండవ నగర మేజిస్ట్రేట్ ఆరు నెలల కఠిన శిక్షతోను విధించారు.

బ్లాక్ మార్కెట్‌లో బియ్యం అమ్మినందుకు మల్లేపల్లిలోని శరణప్పకు పదవ నగర మేజిస్ట్రేట్ 150 రూపాయల జరిమానా విధించారు.

రేషనింగ్ అమలులోఉన్న ప్రాంతానికి దొంగతనంగా బియ్యం రవాణా చేసిన కాలయ్య అనే అతనికి హైదరాబాద్ జిల్లాలోని ఒక మేజిస్ట్రేట్ 200 రూపాయల జరిమానా విధించారు.

బ్లాక్ మార్కెట్‌లో బియ్యం అమ్మిన నేరానికిపర్యంగ దాసు అనేవ్యక్తికి ఎనిమిదవ నగర మేజిస్ట్రేట్ 400 రూపాయల జరిమానా విధించారు

లేగంబజారులోని మదనలాల్ అనే అతడు కాల్దానప్పతిని బ్లాక్ మార్కెట్‌లో అమ్మినందుకు వాలుగవ మేజిస్ట్రేట్ 160 రూపాయల జరిమానావిధించారు.

ఈ కేసులన్నిటిని పోలీస్ మాపరిండెంట్ శ్రీ రంగయ్యనాయుడు పర్యవేక్షణలో ప్రత్యేక నేర పరిశోధన బృందం పి బృందం దర్యాప్తుచేసి కోర్టులో ఆరోపణలను దాఖలు చేసింది.

చక్కెరపై కంట్రోలు తొలగించే విషయమై నవంబర్‌లో నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 1 (యు ఎన్ ఐ)

చక్కెరపై కంట్రోలు తొలగించడం సాధ్యమా అనే విషయం నవంబర్ లో మాత్రమే చెప్పడానికి వీలవుతుందని ఆహారశాఖ డిప్యూటిమంత్రి శ్రీ ఎ పి. సింధే నేడు రాజ్యసభలో అన్నారు.

ఈయేడు ఉత్పత్తి శరీరకలుటన్నులు ఉన్నదున సరఫరా పరిస్థితి బాగానే ఉన్నదని ఆయనఅన్నారు కానిరాబోయే సంట పరిస్థితి అంతబాగా ఉండకపోవచ్చునని రాష్ట్రాల నుండి అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

పరిరక్షణ టన్నులసిల్వలు ఉన్నప్పుడే కంట్రోలు రద్దుచెయ్యాలని చక్కెర ఉత్పత్తిపై దర్యాప్తు జరిపిన కమిషన్ సిఫార్సు చేసినదని అడుగుతే చక్కెరపై వెంటనే కంట్రోలుతొలగించడం సాధ్యం కాదని ఆయన అన్నారు, ఇప్పుడు చక్కెర నిల్వలు 8 లక్షల టన్నుల నుండి 9 లక్షల టన్నుల వరకే ఉన్నాయి,

నిజామాబాద్ కాలేజీలో 16 వేల రొఖ్కంతో గుప్తనాస్తా పరారీ

నిజామాబాద్, ఆగస్టు 1

స్థానిక గిర్నాక్ ప్రభుత్వ కళాశాలలో అకౌంటెంటుగా పనిచేస్తున్న అప్పర్ డివిజన్ గుమాస్తా ఎ శేషయ్య కాలేజీకి చెందిన 16 వేల రూపాయలు రొఖ్కంతోపరారైనాడు. ఎ శేషయ్య రెండు రోజులు మాత్రమే సెలవుతీసుకొని వారం రోజులవరకు పనికి రాలేదని తెలుస్తుంది. ఈ వ్యవహారంలో మోసం ఉన్నట్లు అనుమానించి అతడు ఇటీవల ఉన్నది. కాలేజి, కాలేజి అధికారులు దర్యాప్తు చేశారు. వారంరోజుల నుండి అతడు కనబడడంలేదని అతడి ఇల్లు వాళ్ళు పేన ఉన్నదని పొరుగువారు చెప్పినట్లు తెలుస్తుంది పంచనామాజరిపి, క్యాష్ పెట్టెను తనిఖీచూడగా, కాలేజి కాలూకు 16 వేల రూపాయలు ప్రధ్యం గల్గిన పత్రాలు కనిపించి. వెంటనే ప్రయత్నపట్టుబడినది. వెంటనే ఈ విషయం నిజామాబాద్ 2 వ టౌన్ పోలీసు స్టేషన్‌కు ఫిర్యాదుచేశారు.

రామగుండంవద్ద పారిశ్రామిక ప్రాంతానికి 395 వేల యకరాల స్థల సేకరణ

(ఆంధ్రభూమి విలేకరి)

కరీంనగర్, ఆగస్టు 1

రామగుండం పారిశ్రామిక ప్రాంతాభివృద్ధికై, కరీంనగర్ జిల్లా కలెక్టరు శ్రీ పి. వి రావు అధ్యక్షతన ఇటీవల రామగుండం అతిథిగృహంలో జిల్లా అధికారుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో పారిశ్రామిక పరిశ్రమల శాఖ డైరెక్టరు శ్రీవి. ప్రభాకరెడ్డి చిన్నతరహా పరిశ్రమల అధికారి డైరెక్టరు శ్రీ కె చక్రవర్తి చేనేత మగ్గములు, టెక్స్‌టైల్స్ శాఖ డైరెక్టరు శ్రీ వి. కె శాస్త్రి. కరీంనగర్ జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ కె. లక్ష్మారావు స్పెషల్ ఆఫీసర్ ఇండస్ట్రీస్ సర్కిల్ (హైదరాబాద్) మాపరిటెండింగు ఇంజనీరు శ్రీ హనీఫ్ అలీ పారిశ్రామిక పరిశ్రమల శాఖ ప్రాంతీయ జాయింటు డైరెక్టరు శ్రీ జి. వి. ధర్మారెడ్డితదితరులు పాల్గొన్నారు.

అప్పర్ మిల్లుల పట్టణప్రాంతం, పరిశ్రమ మూలు మిలుల ప్రాంతం, పారిశ్రామికాభివృద్ధి ప్రాంతం రూపొందించడానికి 396001 యకరాల భూమిని సేకరించడానికి వీలుగా కరీంనగర్ గనిమ్యా డివిజనల్ అధికారి ముపాయిరా ప్రకటన రూపొందించి కరీంనగర్ జిల్లా కలెక్టరుద్వారా ఆగస్టు 1 నాడిలోగా సమర్పించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు ఈ యేడు సెప్టెంబర్ 20 వ తేదీ బాటికి పరిశ్రమలశాఖ భూమిని స్వాధీన పరచుకొవడానికి వీలుకలుగుతుంది.

రామగుండంవద్ద 4000 యకరాల భూమి పర్యేమ తనిఖీచేయడానికి వేలల పర్యటనం సివిల్ ఇంజనీరింగు స్పెషల్ సర్కిల్ డివిజన్ కొంతమంది అధికారులతో నిర్వహించాలనికూడా నిర్ణయించారు.

తనిఖీ కార్యక్రమం పూర్తయిన తరువాత ఒక లృహత్పథకాన్ని రూపొందించాలని మాపరిటెండింగు ఇంజనీరును కోరారు

ప్రాంతీయ పరిశ్రమలపై చర్చాగోష్ఠిని ఏర్పాటుచేసే విషయమై పరిశ్రమలశాఖ డైరెక్టరు జిల్లాకలెక్టరు అనగామవద్ద చర్చలు జరిపారు.

కరీంనగర్ పారిశ్రామిక వాడను కూడా. పరిశ్రమలశాఖ డైరక్టర్ సందర్శించారు.

బేగంపేట స్టేషన్‌లో రెండువందల తులాల బంగారం స్వాధీనం

హైదరాబాద్, ఆగస్టు 1 (పి టి ఐ)

బేగంపేట రైల్వే స్టేషన్‌లో విన్న లెయిన్ దిగిన ఒక ప్రయాణికునివద్ద 200 తులాలకు పైగా బరువు కలిగిన 20 బంగారు కడ్డీలను పోలీసులు ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టుపరచుకొన్నారు. తాను లోనాయిమండి వస్తున్నట్టు ప్రయాణికుడు చెప్పినట్టు తెలుస్తున్నది.

అనంతపురంలో వైద్య కళాశాల స్థాపనకు జిల్లా పరిషత్తు విజ్ఞప్తి

అనంతపురం. ఆగస్టు 1

గత నెల 25వ తేదీన అనంతపురం జిల్లా పరిషత్ సమావేశం చైర్మన్ శ్రీ టి రామచంద్రారెడ్డి అధ్యక్షతన క్రింద జరిగింది. జిల్లా కలెక్టరు శ్రీ వి. నారాయణరావు సమావేశానికి హాజరైనారు.

శ్రీ ఎ చిదంబర రెడ్డి, జిల్లాలో మెడికల్ కాలేజిని స్థాపించవలసిన ఆవశ్యకతను గురించి ఈ క్రింది తీర్మానమును పరిశీలనకు పెట్టారు "అనంతపురం జిల్లాలో మెడికల్ కాలేజి లేనందువల్ల అనేక మంది విద్యార్థులు పెద్ద మొత్తాలు చెల్లించి ఇతరచోట సీట్లు సంపాదించుకొనవలసిన పరిస్థితి నెలకొనుచున్నది. ఈ జిల్లాలో అన్నివిధాల తగిన ప్రభుత్వ పెద్ద ఆస్పత్రి ఉన్నది ప్రక్కనే అస్పత్రికి చెందిన విశాల భూభాగము ఉన్నది. మెడికల్ కాలేజి అవశ్యకతను గుర్తించి ఈపట్టణములో వెంటనే ప్రభుత్వముతో సంప్రతింపులు జరపాలని తీర్మానించడమైనది"

శ్రీచిదంబర రెడ్డి తీర్మానం పై మాట్లాడుతూ అనంతపురంలో వైద్య కళాశాల స్థాపన ఆవశ్యకతను ప్రభుత్వం గుర్తించేటట్లు పరిషత్ చైర్మన్ తగిన కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు

శ్రీయుతులు పి. వి. చౌదరి వి. కె ఆదినారాయణరెడ్డి. జి పి. వెంకన్న తీర్మానమునలపరుస్తూ మాట్లాడారు

నౌకనుండి పనాయమైన బాలిక పరణించినట్టు ధృవీకరణ

బొంబాయి ఆగస్టు 1 యుఎన్ ఐ

జూలై 24వ తేదీన మొరాంబాయి నుండి బొంబాయికి వెళ్ళవచ్చి "తప్పిపోయిన అమ్మాయి" కనబడకుండా పోయిన రహస్యాలు నేడు విడిపోయింది. తమకు అభించిన ఉడుపులనుబట్టి జూలై 24వ తేదీన ఇక్కడి కొలాబా రేవుకు కొట్టుకొని వచ్చిన అమ్మాయే తప్పిపోయిన అమ్మాయిఅని తాము తెలుసుకొన్నట్లు పోలీసులు చెప్పారు.

తప్పిపోయిన అమ్మాయి కుమారి భాను పటేల్ ఎస్. ఎస్. స్టేట్ అప్రాంటీ షిప్ నౌకలో జూలై 24వ తేదీన ఇక్కడకు వచ్చింది. ఆ నౌక రేవుకు చేరుకొన్న తరువాత ఆ అమ్మాయి కనిపించలేదు. పోలీసులు జరిపినదర్యాప్తులో జూలై 24వ తేదీన నౌక రేవుకు కొట్టుకొనివచ్చిన ఒక అమ్మాయి శవం నుండి ఒక నూలు ప్రాక్ ను తదితరవస్త్రములను పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు.

పోలీసులకు లభించిన ఉడుపులతో జూలై 26వ తేదీన గుజరాత్‌కు వెళ్ళిన ఒక ప్రత్యేక పోలీసు అధికారి తప్పిపోయిన అమ్మాయితోపాటు ఆ నౌకలో పనిచేసిన ఇతర ప్రయాణికులకు వాటిని చూపించారు. ఆ అమ్మాయితోపాటు ప్రయాణంచేసిన వారిలో నలుగురు ఈ ఉడుపులు కుమారి పటేల్ వేసినవి చెప్పారు. నౌక బొంబాయి తీరానికి చేరుకున్న రోజున ఆ అమ్మాయి ఈ నూలు ప్రాక్ వే ధరించిందని వారు ధృవపరచారు.

జడ్చర్ల సమితి గ్రామంలో పెచ్చుపంట

మహబూబ్‌నగర్, ఆగస్టు 1

జడ్చర్ల పంచాయతి సమితి ప్రాంతంలోని కుర్వేర్ కలే గ్రామానికి చెందిన అభ్యుదయకృషికుడు శ్రీ ఆర్. రామచంద్రారెడ్డి 1966-68 రాబికరుణంలో తనకు గల 8 యకరాల భూమిలో 67 బస్తాలు మిరపకాయలు పండించారు. అంటే ఒక యకరానికి 21.21 క్వింటాల్స్ దిగుబడి వచ్చినట్లు పండించారు. ఇదేవిధంగా ఈ పంచాయతి ప్రాంతంలోని అలూరు గ్రామానికిచెందిన మరొక అభ్యుదయ రైతు రాజి శరుణంలో తనకుగల 75 సెంట్లు భూమిలోను 86 బస్తాలు పైచుంగ్ రకం ధాన్యం పండించారు. ఒక యకరానికి 35.25 క్వింటాల్స్ ధాన్యం పండింది.

వాణిజ్య చర్చలకై అరబ్ ప్రతినిధివర్గం త్వరలో ఢిల్లీకిరాక

న్యూఢిల్లీ, ఆగస్టు 1 (యుఎన్ ఐ)

రూపాయివిలువ తగ్గింపు కారణంగా భారత-అరబ్ దేశాల వాణిజ్య సంబంధాలలో ఉత్పన్నమయ్యే సమస్యలనుగురించి భారత ప్రభుత్వ అధికారులతో చర్చలు జరపడానికి అరబ్ రిపబ్లిక్ నుండి త్వరలో ఒక వాణిజ్య వాణిజ్య ప్రతినిధివర్గం ఇక్కడికివస్తూంది.

భారత ప్రభుత్వం రూపాయివిలువ తగ్గింపు అనంతరం పోలియట్ యూనియన్, హంగేరి చెకోస్లోవాకియా, పోలాండ్ దేశాలతో వాణిజ్యపత్ర మీద సంతకాలుచేసింది తూర్పు జర్మనీతో ఈ సందర్భంలో సంభాషణలు కొనసాగుతున్నాయి.

రేడియోద్వారా ఎన్నికల ప్రచారంపై చర్చలకు ఏడు పార్టీలసుఆహ్వానం

న్యూఢిల్లీ, ఆగస్టు 1 (పిటిఐ)

ఎన్నికల సమయంలో రేడియో ద్వారా పోటీదారులకు తమ ప్రణాళికలను వివరించేవిషయంపై చర్చలు జరుపడానికి ఎలక్షన్ కమిషన్ ఆగస్టు 2వ నేడు జాతీయపార్టీల ప్రతినిధులను ఆహ్వానించింది.

ఎన్నికల ప్రచారాలపై నిబంధనల్లో మార్పు ఒక ఉదాహరణ. కుదుర్చడానికి ఈ సమావేశం తొలిచర్య అని వార్తాసంస్థల డిప్యూటి మంత్రి శ్రీ సి. ఆర్. పట్టాభిరామన్ నేడు రాజ్యసభలో శ్రీ ఎస్ ఆర్. ఎం. స్వామి ప్రశ్నకు ప్రశ్నకు సమాధానమిస్తూ అన్నారు. ఈ సమావేశం ప్రాంతీయపార్టీలకు దృష్ట్యా గుర్తించబడిన ఇతర పార్టీలతో కూడా సమాలోచనలు సాగిస్తారని ఆయన తెలిపారు.

ఆగస్టు 20వ తేదీ సమావేశానికి ఆహ్వానిని పలికిన పార్టీలు కాంగ్రెసు భారతీయ కమ్యూనిస్టుపార్టీ స్వతంత్ర. పి యస్ పి ఎస్.ఎస్ పి జనసంఘం, మార్క్సిస్ట్ కమ్యూనిస్టుపార్టీ.

బియ్యం సేకరణ విధానంపై రాజ్యసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 1 (పి టి.ఐ)

ఒక నిర్దిష్ట లక్ష్యం నిర్ణయించకపోయినప్పటికి. ప్రభుత్వ శాఖాలో పార్యమైనంత ఎక్కువ మొత్తంలో బియ్యం సేకరించడమే ప్రభుత్వవిధానమని ఆహార వ్యవసాయశాఖ సహాయమంత్రి శ్రీ పి. గోవిందమీనన్ నేడు రాజ్యసభలో శ్రీ యలా రెడ్డికి సమాధానంగా చెప్పారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల శాఖాలలో ఇంతవరకు 27.68 లక్షల టన్నుల బియ్యం సేకరించడం జరిగినదని ఆయన చెప్పారు.

ఈ సంవత్సరం పంటలు దెబ్బతిని దిగుబడి చాలా తక్కువగా ఉన్నందువల్ల వివిధ రాష్ట్రాలలో సేకరణకార్యక్రమం సంతృప్తికరంగా లేదని అనుకోవాదని మంత్రి అన్నారు.

సిమెంటు రవాణా చార్జీల క్రింద రోజుకు అరలక్ష

మాచర్లకు ఫ్యాక్టరీ సమ్మెవల్ల నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఖర్చుపై సత్యనారాయణరెడ్డి అంచనా

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 1

మాచర్ల సిమెంటు ఫ్యాక్టరీలో సమ్మె ఫలితంగా నగరంలో సిమెంటు బస్తా ధర దాదాపు 16 రూపాయిలకు పెరిగింది

ఆంధ్ర ప్రదేశ్ కేడి యూనియన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్ సత్యనారాయణరెడ్డి నేడిక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలోమాట్లాడుతూ సిమెంటు బస్తాను కొమ్మిది రూపాయిల చిల్లరకు అమ్మాలని పరిపాలనా అంగీకరించి ఉన్నప్పటికీ. మార్కెట్టులో 18 రూపాయలకు అమ్ముతున్నారని చెప్పారు.

మాచర్ల సిమెంటు ఫ్యాక్టరీ కార్మికులు 47 రోజులుగా సమ్మెజరుపుతున్నారని. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు కావలసిన సిమెంటును విజయవాడ కాకినాడ పల్లి, ఇతర ఫ్యాక్టరీలనుండి పరిపాలనా చేసుకుంటున్నారని శ్రీసత్యనారాయణ రెడ్డి చెప్పారు.

దూరప్రాంతాలనుండి నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు సిమెంటును సరఫరా చేసుకోవడంవల్ల రవాణా చార్జీలక్రింద రోజుకు 60 వేల రూపాయిలు ఖర్చు అగుతుందని శ్రీ సత్యనారాయణరెడ్డి అంచనా వేశారు.

మాచర్ల ఫ్యాక్టరీ కార్మికుల సమ్మె విరమణకు ప్రభుత్వం శ్రద్ధతో కృషి చేయలేదని ఆయన విమర్శించారు. మాచర్ల ఫ్యాక్టరీ కార్మికులు ఈ వేలాదురులో ప్రధాని జాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వచ్చినప్పుడు. ఆమె జోక్యం చేసుకోవాలని కోరనున్నారని. ఈ యత్నం విఫలమైతే కార్మికులు ప్రదర్శన జరుపుతారని శ్రీ సత్యనారాయణరెడ్డి చెప్పారు.

27 లక్షల వస్తువులు కస్టమ్స్ స్వాధీనం

న్యూఢిల్లీ, ఆగస్టు 1

గడచిన జూన్ నెలలో కస్టమ్స్ అధికారులు సుమారు 27 లక్షల 40 వేల రూపాయలు ఖరీదుచేసేవస్తువులు డబ్బులను స్వాధీనపరచుకున్నారు. క్రిందటేడు జూన్ నెలలో కస్టమ్స్ అధికారులు సుమారు 66 లక్షల రూపాయలుఖరీదు చేసే వస్తువులను స్వాధీన పరచుకోవడం జరిగింది. అంతర్జాతీయ ధర పరిశీలనం సుమారు 7 లక్షల 67 వేలరూపాయలు ఖరీదు చేసే బంగారం కూడా దీనిలో వుంది.

పదకొండు కేసులలో పేరన్నులను వ్యాయస్థాపాలు దోషులుగానిర్ణయించి జైలు శిక్ష విధించారు.

కరుణామయి సాహిత్య సమితి

కొత్త పాలపంచ జూలై 1

'కరుణామయి సాహిత్య సమితి' అనే పేరుతో ఇటీవల ఇక్కడ సాహిత్య అభిమానుల సమాఖ్య ఒకటి ప్రారంభం అయింది. ప్రారంభ సమావేశానికి శ్రీ వి. నీలకంఠస్వామి అధ్యక్షత వహించారు.

శ్రీ పి. వెంకటేశ్వరరావు సమితి ఆదర్శాలను వివరించి, సభ్యులకు స్వాగతం పలికారు. సంస్కృతి. సాహిత్యము. నవన యిటువంటి కళాత్మక విషయాలలో అభిరుచి వున్న వారందరూ యీ సమాఖ్యద్వారా ఒకచోట చేరితే మానవ విశ్వాసం పొందటానికి అవకాశం ఉంటుందని అయన అన్నారు.

శ్రీ జి వెంకటరామయ్య సమాఖ్య ఉద్దేశాలను ప్రకటించారు.

శ్రీ గన్ని శెట్టి వెంకటేశ్వరరావు 'మహా పాదకునకు సన్మానం' అన్న తమ స్వీయ హాస్యరచనను చదువుతూ వినిపించారు.

శ్రీ యస్.పి రామానుజాచార్యులు అభినందనంతో కార్యక్రమం ముగిసింది.

అయూబ్‌ను వ్యతిరేకించే ప్రతిపక్ష పార్టీల ఐక్యసంఘటన ఏర్పాటు

ఢాకా ఆగస్టు 1 (పి. టి. ఐ)

పాకిస్తాన్ ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్‌ను వ్యతిరేకించే ఆరు ప్రధాన రాజకీయ పార్టీలు ఐక్య ప్రతిపక్ష ఫ్రంటుగా వెలకొల్పడానికి నిన్నటిరాత్రి ఇక్కడ సమావేశం జరిపినాయి.

పేషావర్ అవామీ ప్రతిపక్ష నాయకుడు మౌలానా అమీన్ నేతృత్వంలో జరిపిన ఈ సమావేశంలో మూడు గంటలపేపు చర్చించిన తరువాత దేశంలో ప్రభుత్వ పార్టీకి, సర్వాధికారత్వపదవి ఏర్పరిచి ఎన్నికలు జరిపించే నిమిత్తం ఉద్యమాన్ని ప్రారంభించేవిధంగా చర్చలు కొనసాగించాలని నిర్ణయించారు.

వివిధ పార్టీలమధ్య కొనసాగుతున్న సంప్రదింపులు విజయవంతమైనట్టయితే మాతకంగా వెలకొల్పాలని సంకల్పించిన అరవైమూడు వర్గానికి ఆరు పార్టీలు కట్టుబడి ఉంటాయని. ఈ సమావేశ ప్రతినిధి ఒకరు తరువాత చెప్పారు.

అవామీలీగ్, పేషావర్ అవామీజాతీయ పేషావర్ డెమొక్రటిక్ ప్రధాన కౌన్సిల్ ముస్లిం లీగ్, జమాత్ ఇస్లామ్ నిజామి ఇస్లామ్ పార్టీలు ఈ సమావేశంలో పాల్గొన్నాయి.

ఎనభై వేల మంది లేదిక్ డెమొక్రట్ ఎన్నికలలో పద్నాలుగు సంవత్సరాలు అనుసరించి క్రిందటి సంవత్సరారంభంలో కొత్తగా ఐదు సంవత్సరాల వరకు అధికార నిర్వాణ చేయడానికి ప్రెసిడెంటు అయూబ్ ఖాన్, పేషావర్ అసెంబ్లీ ఎన్నికలు జరిగినాయి

ప్రస్తుత రాజ్యాంగ రాష్ట్ర రీత్యా పూర్తాధికారంగల ప్రెసిడెంటు పార్లమెంటరీ పరిపాలనను, పరోక్షన ఓటింగును కోరే పాతిమా జిన్నాను ఓడించారు.

చన్నారావుపేట దొమ్మీ కేసులో 22 మంది అరెస్టు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 1

గత నెల 29 వ వరంగల్ జిల్లా చన్నారావుపేట గ్రామంలో కమ్యూనిస్టులు దొమ్మి జరిపినట్టు ఆరోపించబడుతున్నది ఈ సందర్భంలో పోలీసులు ఇంతవరకు 22 మందిని అరెస్టు చేసినట్టు తెలుస్తున్నది.

దొమ్మి సంఘటనలో 8 మంది గాయపడ్డట్టు నేడు అక్కడి వార్త అందింది. ఈ సంఘటనకు కారకులుగా పేర్కొనబడ్డ మరో ఇద్దరి కొరకు పోలీసులు గాలిస్తున్నారు.

ఇంగ్లీషు అధ్యయనం అవసరమని తాసుపిల్లై వివరణ

త్రివేంద్రం, జూలై 31 (యు.ఎన్.ఐ)

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ పట్టం తానుపిళ్ళై నేడిక్కడ ఒక పాఠశాలకు ప్రారంభోత్సవంచేస్తూ ఇంగ్లీషు భాషను నేర్చుకోవలసిన అవశ్యకతను వివరించారు. ఇంగ్లీషు భాషను అధ్యయనం చేయడంవల్ల మనకు ఎట్టిహానీ జరుగదనీ దేశ అవసరాలధృష్ట్యా ఇంగ్లీషు ప్రమాణాలను మెరుగు పరచాలని ఆయన అన్నారు.

విద్యార్థులందరూ విరిగా ఇంగ్లీషుతో పాటు హిందీని, మాతృభాషను కూడా అధ్యయనం చేయాలని గవర్నర్ అన్నారు.

విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలో తిమ్మారెడ్డి పర్యటన

హైదరాబాద్, ఆగస్టు 1 (పి.టి.ఐ)

ఎ. పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డి ప్రదేశ్ కిసాన్ కాంగ్రెస్ కన్వీనర్ శ్రీ సి. జాలిరెడ్డి ఈనెల 31వ తేదీ నుండి విశాఖపట్నం శ్రీకాకుళం జిల్లాలలో పర్యటిస్తారు. శ్రీ తిమ్మారెడ్డి రేవ తేదీన నగరానికి తిరిగివస్తారు. శ్రీ జాలిరెడ్డి ఒక్కరే కృష్ణా పశ్చిమ గోదావరి జిల్లాలలోని మరికొన్ని ప్రాంతాలలో పర్యటిస్తారు.

నాయకర్‌పై చర్య తీసుకోవడం అవసరమని సూచన

మద్రాసు, ఆగస్టు 1 (యు.ఎన్.ఐ)

ద్రవిడ కళగం నాయకుడు శ్రీ ఇ. వి. రామస్వామినాయకర్ రామాయణ ప్రవచనాల ముసుగుతో చేస్తున్న రెచ్చగొట్టే ప్రసంగాలను అరికట్టడానికి తక్షణ చర్యలు చేపట్టాలని పలువురు కాంగ్రెస్, ప్రతిపక్ష సభ్యులు నేడు ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు.

ఈ ప్రసంగాలు బుద్ధిపూర్వకంగా హిందువుల మనస్సులను గాయపరచడానికే జరుగుతున్నాయని వారు అన్నారు.

ప్రభుత్వానికి ఈ విషయం తెలుసునని కానీ ఇంకా సమస్యను పరిశీలిస్తున్నామని ముఖ్యమంత్రి శ్రీ యమ్. భక్తవత్సలం చెప్పారు. విభిన్న దృక్పథాలు కలిగిఉన్నంత మాత్రాన వారిపై చర్యతీసుకోవడం సాధ్యంకాదని అయన చెప్పారు.

ఈ విషయంలో ఏదైనా తర్వ తీసుకోవడానికి ప్రభుత్వం వద్ద చాలినన్ని సాక్ష్యాధారాలు ఉంటాలని అయన చెప్పారు.

హైదరాబాద్ హిందీ ప్రచార సభ రజతోత్సవాలు

హైదరాబాద్, ఆగస్టు 1 (ఎ ఎన్.ఎన్)

హైదరాబాదు హిందీ ప్రచార సభ రజతోత్సవాలు వచ్చే నెల 10. 11. 12 తేదీలలో ఇక్కడ జరుగుతాయి. ఉత్సవ సభలకు రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి అధ్యక్షత వహిస్తారు. రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ ఉత్సవ కార్యక్రమాలను ప్రారంభిస్తారు. హిందీ ప్రచారాన్ని రజతోత్సవాల సందర్భాలలో భారీ ఎత్తున జరుగుతున్నాయి.

రాష్ట్ర రాజకీయాలపై చేనేత కాంగ్రెస్ ప్రకటన పట్ల నిరసన

హైదరాబాద్, ఆగస్టు 1

ఆంధ్ర ప్రదేశ్ చేనేత కాంగ్రెస్ వ్యవస్థాపక కార్యదర్శి శ్రీ బి. శ్రీరాములు ఈ క్రింది విశ్లేషణ చేస్తున్నారు:

"ఆంధ్ర రాష్ట్ర చేనేత కాంగ్రెస్ పక్షం, విడుదలైన వారు రాష్ట్ర కాంగ్రెస్ గ్రూపు రాజకీయాలలో తలదూర్చి, తమ రాజకీయ స్వప్రయోజనాలను సాధించుటకొరకు యిటీవల శ్రీ యుతులు యన్. సంజీవరెడ్డి. డి. సంజీవయ్యగార్లు రాయకీయాన్ని బలపరుస్తూ చేసిన తీర్మానం పత్రికలలో ప్రకటించబడింది. దీనిని యీ కమిటీ వారు గమనించారు.

క్షీణపరిస్థితులలో, ఆర్థిక, కామికి, దైనందిన సమస్యలతో సతమత మగుచున్న చేనేత పారిశ్రామికులను పాలక రాజకీయాల దుమారం లోనికి లాగి, వారికి మరింత నష్టం కల్గించ పూనడం విద్రోహ చర్యతప్ప మరేమీ కాదు.

చేనేత ఉద్యమాన్ని ఎట్టి గ్రూపు రాజకీయాలకు అంటగట్టరాదు.

రాష్ట్ర చేనేత పారిశ్రామికులకు హానికరమైన ఇటి చర్యలన్నిటికి చేనేత వర్గాలు జాగరూకులై ఉండవలసినదిగా కోరుతూ, ఆంధ్ర ప్రదేశ్ చేనేత కాంగ్రెస్ కమిటీవారు పరిశీలనముగాతీర్మానం చేస్తున్నారు."

మానేరుకు వరదలు

సిరిసిల్ల, ఆగస్టు 1

సి

వాణిజ్యభూమి

నగరస్టాక్ మార్కెట్‌లో సర్ సిల్క్ పేర్లధరస్వల్పంగా పెరుగుదల

హైదరాబాదు, ఆగస్టు 1

నేడు హైదరాబాదు స్టాక్ ఎక్స్ఛేంజి వ్యాపారంలో సిల్క్ వాటాలు కిందటి ముగింపుధర 6-00 నుండి 0-37 పెరిగి చేతులు మారాయి మిగిలిన అన్ని కంపెనీల వాటాల ధరలు కిందటి ముగింపు ధరల స్థాయిలోనే ఉన్నాయి.

ముగింపు ధరలు (ఆగస్టు 1)

అడ్డపరి వాటాల జాబితా:- బెస్ట్ యిల్స్: అజమ్‌జాహిమిల్స్ 47-00, డి. సి. ఆర్. మిల్స్ 72-50, ఎమ్. ఎస్. కె. 1-87, సిర్ సిల్క్ 6-87, ఉస్మాన్ సాహిమిల్స్ 85-00, మార్య అక్కి 10-00, ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 100-00, తెలంగాణా స్పిన్నింగ్ 10-00, వెస్టగన్ బెస్ట్ యిల్స్ 100-00 స్పిన్నింగ్ 7-50 ఆంధ్రాబాటన్ 100-00

పేపర్స్:- సిర్పూర్ పేపర్ 12-12

షుగర్స్:- నిజామ్‌షుగర్ 60-00.

కెమికల్స్:- కెమికల్ అండ్ ఫార్మ్యూటికల్ 15-00. కెమికల్ వెర్క్స్ లైట్ అర్స్ 7-87 బయో కెమికల్ అండ్ సింథెటిక్స్ 4-40. కోరమాండల్ పెర్టిలైజర్స్ 10-12.

మిశ్రమజాబితా:-

సింగరేణి కాలరీస్ 8-40, వజీర్ సుల్తాన్ 57-00 తుంగభద్రా ఇండస్ట్రీస్ 11-60. రోలర్ ఫ్లోర్ 5-75 హైదరాబాదుఆస్బెస్టాస్‌సిమెంట్స్ 58-00 హైదరాబాదు హోటల్స్ 12-00 పద్మ సిమెంట్స్ 92-00 ఇండియన్ టెలాస్టిక్స్ 98-50 ఇండియన్ టెలాస్టిక్స్ కొంతభాగం రద్దుచేసినది 50-00 ఆటో ఏజ్ లిమిటెడ్ 45-00. ఉపా రిఫరీ రేడియో 10-00.

ఇంజనీరింగ్స్:- ఆల్విన్ మెటల్స్ 11-25, మోడెస్క్ ఇండియా 10-00. ఆంధ్రాఫౌండ్రి 10-00

గవర్నమెంట్ సెక్యూరిటీలు:-ఆంధ్ర ప్రదేశ్ రుణాలు 4 3/4 శాతం (1976) 88-00 41/2శాతం(1974)88-00 41/4 శాతం (1976) 88-00. 4 1/4 శాతం (1972) 88-00 4 శాతం (1967) 94-00 (1968) 94-00, 4 శాతం (1969) 92-00. 4 శాతం (1971) 88-00 5 1/2శాతం (1977 98-00.

హైదరాబాదు స్టేట్ రుణాలు 4 శాతం (1967) 97-00: (1968) 97-00.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బాండ్లు 4 1/4 శాతం (1970) 92-00 1 3/4 శాతం (1975) 94-00 5 శాతం (1976) 98-00

ఏపరస్ వాటాల జాబితా:-

నిజామ్ షుగర్స్ 5 శాతం 17-58 నిజామ్ షుగర్స్ 4 శాతం 14-02 సిర్పూర్ పేపర్ 4 శాతం 81-00 వజీర్ సుల్తాన్ 7 శాతం 82-00 వజీర్ సిల్క్స్ 6 శాతం 125-00 పద్మసిమెంట్ 9.3 శాతం 92-55 ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 9.3 శాతం 100-00 మార్యలక్కి బాటన్ 9.5 శాతం 10-00, వెస్టగన్ బెస్ట్ యిల్స్ 9.5 శాతం 100-00 ఆంధ్రా ఫౌండ్రి 9.5 శాతం 10-00 తెలంగాణా స్పిన్నింగ్ 9.3 శాతం 10-00. విజయా స్పిన్నింగ్ 9.5 శాతం 100-00 ఆంధ్రా బాటన్ 9.3 శాతం 100-00.

రైల్వేలు:- ఎస్. ఎస్. రైల్వే 5 శాతం 310-00, ఎస్.ఎస్. రైల్వే 6 శాతం 220-00.

సూనె గింజల ధర

హైదరాబాదు ఆగస్టు 1

రెడీధరలు:-

ఆముదాలు 158-00

ఆముదం 84-75

వేరుసెనగ గింజలు 197-00

వేరుసెనగ మూడా 60-00

వేరుసెనగ కేకు 50-00

మద్రాసుస్టాక్ ఎక్స్ఛేంజి

మద్రాసు, ఆగస్టు 1

మద్రాసుస్టాక్ ఎక్స్ఛేంజిలో ఈ వారం నేడు క్రమబద్ధంలేకుండా వ్యాపారం జరిగింది.

డక్కన్ షుగర్స్ వాటాలధర 10 పైసలు తగ్గింది.

ప్లాంటర్స్‌లో బూన్ మౌంటెన్ వాటాలధర ఐదు పైసలు రగటిస్ కబ్బాలిడేటెడ్ కాఫీవాటాలలో కిందగా ముగింపుధర స్థాయిలోనే వ్యాపారం జరిగింది.

పెక్ స్టయిల్స్‌లో ఒక్క మదురమిల్స్ వాటాలు మాత్రం 10 పైసల పెరుగుదలతో నేడులు మారాయి.

రేయాన్స్‌లో 8 రకాల స్యూడ్ రేయాన్స్ వాటాలధర 13 పైసలు తగ్గింది

మిశ్రమ జాబితాలో మెట్టూర్ కెమికల్స్ వాటాలధర ఐదు పైసలుతగ్గింది

ముగింపుధరలు (ఆగస్టు 1)

బాయిదాజాబితా:- డక్కన్ షుగర్స్ 6-60 బూమౌంటెన్స్ 2-20 కొచ్చిన్ మలబార్స్ 9-05. కబ్బాలిడేటెడ్ కాఫీ 34.35 పొక్లీ లాసీవ్యాలీ 8-30. పెరియార్ మధురై 4-81. ఇండస్ట్రీ 101-00 మదురా 31-50 సౌత్ ఇండియా విస్కోజ్ 113-25. తిరువాన్కూరు రేయాన్స్ 16-87 అలూమినియమ్ ఇండస్ట్రీస్ 17-45. ఆశోక్ లేయ్‌లాండ్ 5-95, కాల్మియాసిమెంట్స్ 13-06 ఇండియా సిమెంట్స్ 5-40 ఇట్టూర్ కెమికల్ 10-80.

నగదుజాబితా:-

సెక్యూరిటీలు: భారత ప్రభుత్వ రుణాలు 4 1/2 శాతం (1985 93-60 4 1/2 శాతం (1986 93 30 మద్రాసు ప్రభుత్వ రుణాలు 4 4/1 శాతం (1970) 92-75. 4 1/4 శాతం (1972) 92-50 4 1/4 శాతం (1974) 91-50.

బ్యాంకులు:- ఇండియన్ బ్యాంకు 144-00, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు 131-00, పంజాబ్ నేషనల్ బ్యాంకు 24-40.

మగర్స్:- అంబికా 11-37, కాసిరి 85-00, ఇ.ఐ.డి. 33-90, కె.సి.పి. 11-13. మైసూరు 11-16,

రబ్బర్స్:- కైలాస్ 5-15. మలంకరా 25-25 రాజగిరి 32-10, సైకుందం 38-00.

టీ:- దేవపోలా 21-25 హైరేంజ్ బూకియా 18-29 హైల్యాండ్ 15-60. వాన్‌సుక్ 22-50 పార్క్‌సైడ్ 30-75 పిరిమేడ్ 25-65, యునైటెడ్ నీలగిరి 20-62.

కాఫీ:- కాఫీ ల్యాండ్స్ 23-00 రాజేంద్ర 15-12

టెక్స్‌టైల్స్:- తెంగుమరాపు లెస్ 251-00. బకింగ్‌హామ్ 248-00 కోయంబత్తూరు కాటన్ 139-15 కోయంబత్తూరు పయోనీర్ 87-20. దినలక్ష్మి 164-20. మెట్టూరు 178-00. ప్రిమియర్ 248-00. రాజలక్ష్మి 74-52. శ్రీవంత 168-00 వెంకటేశ్వర 127-76.

సిమెంట్స్:- అరియాలూరు 11-65.

కెమికల్స్:- ఫ్యాక్టస్ 4-00, తిరువాన్కూరు కెమికల్స్ 17-62.

ట్రాన్స్పోర్ట్స్:-స్టాండర్డ్ మోటార్ 10-00. ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్ 188-00.

మిశ్రమజాబితా:-

బిన్ని 240-00. కాల్కొరన్‌డమ్ 165-20 మద్రాసు రబ్బర్ 5-10. ప్యారీ కన్వెక్షనరీ 3-44 కాస్టిల్ ఇండియా 121-00 కెఎల్‌టూల్స్ 90-00, యునైటెడ్ కాఫీకిస్ 28-75 కెనరా ఇండియా ఏయువుడ్ 182-00

కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజి

కలకత్తా ఆగస్టు 1

(ముగింపు ధరలు)

క్లియర్ సెక్యూరిటీలు:- బిల్లా జనవరి 22-69 డకలప్ రబ్బర్ 22-50 కెకె కాటన్ 5-56 హిందుస్థాన్ మోటార్స్ 16-19 ఇండియన్ పవర్ 3-20. ఇండియన్ అల్యూమినియమ్ 29-63 కైపూర్ 11-00 ఇండియన్ కేబుల్ 81-25. ఓరియంట్ పేపర్ 80-25 ఇండియన్ బరన్ 29-68 కేశోరామ్ ఇండస్ట్రీస్ 19-51. ఆర్పిస్ సిమెంట్స్ 11-69 కేశోరామ్ కోటన్ 20-19. టెక్‌స్టయిల్ మెషినరీ 18-30.

కాన్డిషనర్డ్ సెక్యూరిటీలు:-

3 శాతం గవర్నమెంట్ పేపర్ 52-25. కాలరుణాలు (1970-75) 86-90 3 శాతం రుణం (1966-68-60

బ్యాంకులు:- హిందుస్థాన్ కమర్షియల్ బ్యాంకు 8-62 యునైటెడ్ కమర్షియల్ 65-50,

కాటన్స్:- దన్‌కాడ్ 19-44

బొగ్గు:- అమాల్గామేటెడ్ 18-87, భారత్ 1-09 సెంట్రల్ 19-06, సెలెక్టెడ్ ఇన్వెస్ట్‌మెంట్ 110-00.

జవదారు:- ఢిల్లీ 88వ50, అగర్వాల్ 6-18, నేషనల్ 12-75, న్యూసెంట్రల్ 5-81 పెనిడెన్స్ 2-29,

ఇంజనీరింగ్:- బర్న్ 280-00 కెస్టడ్ 20-25, కమర్ డూబి 4-00, సెన్ రాలీ 15-37 వెల్ మన్ ఇన్ కాండిసెంట్ 8-25.

బొంబాయి మార్కెట్లు

బొంబాయి, ఆగస్టు 1

లోకమాన్యతిలక్ వర్ధంతి కారణంగా బొంబాయిలోని బులియన్ మార్కెట్ మినహా మిగిలిన అన్ని ప్రధానమార్కెట్లు నేడు మూసివున్నాయి

నేడు మధ్యాహ్నం 3గంటలకు ఆనధికార ధరలు.

స్టాక్ మార్కెట్

కాశాట్టిల 169-50, ఇండియన్ బరన్ 29-50. సెంచరీమిల్స్ 550-00 నేషనల్ రేయాన్స్ 437-00, కాశాలోకోమోటివ్స్ 246-75 హిందుస్థాన్ మోటార్స్ 17-96,

పత్తి ధర

పత్తి (ఆగస్టు, 928-50,

నూనెగింజల ధరలు

ఆముదాలు (సెప్టెంబరు) 124 [illegible]

అలిసెలు (సెప్టెంబరు) 149-50.

వేండి బంగారం ధరలు

వెండి 9ఖర్, 357-00, (916) 351-00.

బంగారం 148-50

పసరత్ 118-00

బ్రాడ్ట్ వీటి కౌన్సిల్ నిర్వహించిన వివిధ కొయ్యల శిక్షణను పూర్తిచేసిన అభ్యర్థులకు గవర్నర్ 29వ తేదీన మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి సర్టిఫికేట్‌లను ప్రదానం చేసిన దృశ్యం

(ఫోటో:లిబర్టీ స్టుడియో)

అవిశ్వాసతీర్మానంపై లోక్‌సభలో చర్చ

(1వ పేజీ తరువాయి)

అట్టే తెలియదని, చెప్పుకోదగ్గ రాజకీయ చరిత్రలేని కొందరు ముఖ్యులు కుట్ర చేసి దేశాన్ని వెన్నుపోటు పొడవడమే రూపాయి విలువ తగ్గింపు అని, వారే ఈ విధానం అవలంబించి మన దేశాన్ని డాలర్ భూమికి అమ్మేశారని శ్రీ హిరేన్ ముఖర్జీ అన్నారు

రూపాయి విలువ తగ్గించడం జరగనప్పుడు పార్లమెంటు గత సమావేశంలో జరిగ మంత్రి ప్రణాళికా మంత్రి పదే పదే ప్రకటనలు చేశారని, పార్లమెంటు సమావేశాలు ముగియగానే అదను చూసుకొని "రాత్రిపూట దొంగ ఇంటిలో ప్రవేశించినట్టు"వీరు రూపాయి విలువను తగ్గిస్తూ ప్రకటనలు చేశారని ఆయన అన్నారు.

పార్లమెంటును కొంతకాలం వరకు మోసపుచ్చడానికి ప్రభుత్వం బుద్ధిపూర్వకంగా, క్రమబద్ధమైన పద్ధతి ప్రకారం ప్రయత్నించిందని ఆయన అన్నారు. పార్లమెంటుకు మాత్రం తెలియనియ్యకుండా. దేశంలోనూ, విదేశాలలోను ఉన్న కొందరు స్వార్థపరులకు ఈ విషయం ముందుగానే సమాచారం అందజేశారని ఆయన అన్నారు.

ప్రభుత్వం తన వైఫల్యాన్ని కప్పిపుచ్చడానికి సర్వవిధాలా ప్రయత్నించినప్పటికీ, అమెరికాలోని "అతి క్రూరమైన సహాయకులు" ఒత్తిడి వల్ల రూపాయి విలువ తగ్గించడం జరిగిందనీ అందరికీ తెలిసిపోయిందనిఆయిన అన్నారు

రూపాయి విలువ తగ్గింపు అనేక క్షణం దురాన్యాయాలకు నాంది మాత్రమే నని దీని వల్ల దేశ ఆర్థికశక్తి బలహీనమై క్షీణమై చివరికి మన స్వాతంత్ర్యమే అంతరించి పోతుందని ఆయన అన్నారు.

ఈ విషయంలో ప్రణాళికా మంత్రి నిర్వహించిన పాత్రను గురించి వివరిస్తూ "అమెరికా పాదాలు నొక్కుకోవడానికి తన చేతులు పరిచాడియన ఆది మరొక ఈస్టిండియా కంపెనీ రూపంలో మన దేశంలో అడుగు పెట్టడానికి ద్వారాలు తెరిచాడాయన. ఈయనను దేశం ఎన్నటికీ క్షమించదు." అని శ్రీ ముఖర్జీ అన్నారు,

ఇతర విధానాల విషయంలో కొంత ఆందోళన చెందుతున్నట్టు కనిపించిన ప్రధాన మంత్రి ఈ కొత్త ఆర్థిక విధానాలను మాత్రం పూర్తిగా బలపరిచారనీ, ఆమె ఆశయాలు, ఆదర్శాలు ఏమైనప్పటికీ ఆమెకు ఈ దేశానికి ప్రధానిగా ఉండే అధికారం మాత్రం లేదని ఆయన అన్నారు,

విదేశ వ్యాపారాన్ని జాతీయం చేసే ధైర్యం ప్రభుత్వానికిలేదు. ఈ పనిచేసి ఉంటే రూపాయి విలువ తగ్గించే పరిస్థితి వాపురించేదికాదు. జాతీయీకరణ వ్యవస్థను క్రమబద్ధం చేయడంలో ప్రభుత్వం విలవమైంది. అధికోత్పత్తిని పాడించడానికి, సంపదను సమానంగా పంచిపెడ్డి చేయడానికి అవసరమైన విశ్వాసంకాని ప్రయోజనాత్మక కృషిచేసే ఆలోచన కాని ఈ ప్రభుత్వానికి లేవు అని ఆయన అన్నారు,

రూపాయి విలువ తగ్గించిన తరువాత ధరలు పెరిగినట్టుగా రాజాలా కనిపించడం లేదని ప్రధాని ప్రకటిస్తున్నారు. కాని, ఈ పని జరిగిన తరువాత నేడు వారాలలోనే 15 నుండి 30 శాతం వరకు ధరలు పెరిగాయని వర్తే వెల్లడి చేసిందని ఆయన అన్నారు.

"వాయిస్ ఆఫ్ అమెరికా"ఒప్పందం సాధక బాధకాలను వివరించి చెప్పినప్పుడు దానివల్ల నష్టాలున్నాయని శ్రీ నెహ్రూ అప్పట్లోగానైనా అంగీకరించారు కాని, ప్రస్తుత ప్రధాని నుండి ఇటువంటి విషయాలను ఆశించడం కేవలం అజ్ఞానం. ఆ మె సమాచార, ప్రసారశాఖల మంత్రిగా ఉన్నప్పుడు అమెరికా శాంతి సేవాదళం సుమారు వెయ్యిమంది మన దేశంలో టాస్క్ మిటర్లు వెలకొల్పడానికి అంగీకరిస్తూ కొత్తరకం వాయిస్ ఆఫ్ అమెరికాను ఆమె ప్రవేశపెట్టారు అని ఆయన పేర్కొన్నారు.

నిరుద్యోగ సమస్యలో ఈ ప్రభుత్వాన్ని సమర్థించే అధికారం ఎవరికీలేదని ఆమె కిరా ప్రసంగించాలి నేనే సవాల్ చేసింది. అంతర్జాతీయ పర్యవేక్షణ సంఘం అధ్యక్షస్థానం కాద్యతలను పురస్కరించుకొని భారత దేశం చేయవలసిన కనీసపు పని వియత్నామ్‌లో ఏమి జరుగుతున్నదో ప్రపంచానికి తెలియజెప్పడం అని ఆయన అన్నారు.

ప్రధాని పరస్పర విరుద్ధమైన అనేక ప్రకటనలు చేశారు. విషయాన్ని శ్రద్ధాపూర్వకంగా పరిశీలించి ఈ ప్రతిపాదనలన్నిటినీ చేయడమేదుకు? భారత దేశం "శాశ్వత రాజనీతి"ని ప్రదర్శిస్తున్నదని ఇప్పటికే కొందరు అవహేళన చేస్తున్నారు అని శ్రీ ముఖర్జీ అన్నారు.

పరిపక్వత తన మౌలిక పాంప్రదాయాలను, విశ్వాసాలను ఆశయాలను వదలుకొని, ఎప్పటికప్పుడు ఏవో మార్పులు చేసుకొంటూ రెండు బాల్కాలతో మాట్లాడుతుండడం వల్ల మనం ఇటు నుంచి అటు, అటు నుంచి ఇటు తిరుగుబడుతున్నామని, మన దేశం పరాధీనమే కాదు. పతనమైపోయే కాలం కూడా దాదా దగ్గరికి వచ్చిందనీ ఆయన అన్నారు.

చైనాతో ఇంకా చర్చలు జరపాలనే ప్రతిపాదనలను శ్రీ మాదురీ విమర్శించినప్పుడు కాంగ్రెసు సభ్యులు హర్షధ్వనాలు చేశారు. "ఆత్యంత పరమజఘన్యమైన" కొందరు పరిపాదనలు ఆధారం చేసుకోవడానికి కూడా చైనా అంగీకరించనప్పుడు ఇంకా చర్చలు జరపడం ఎట్లా సాధ్యం అని ఆయన అన్నారు.

భారత దేశంపై దురాక్రమణచర్యలు జరపడానికి పాకిస్తాన్‌ను పేరేపిస్తూ చైనా ఇప్పటికీ దురాక్రమణ తత్వాన్నే ప్రదర్శిస్తున్నదని ఆయన అన్నారు.

వ్యక్తిగతంగా తానురూపాయివిలువ తగ్గింపును వ్యతిరేకిస్తున్నానని శ్రీ మాదురీ చెప్పారు. మన ఆర్థిక వ్యవస్థలోని లోపాలు కాల్పనికమైనవనీ వాటిని నివారించుకోవడం సాధ్యమేనని ఆయన అభిప్రాయపడ్డారు.

1962 నుంచి 65వరకు మనం చైనాతోనూ పాకిస్తాన్‌తోనూ పోరాడుతూ వచ్చామనీ, ఇప్పుడు పరాజితి మన నైతిక ప్రదర్శించటం సమర్థనీయం కాదని ఆయన అన్నారు.

ప్రభుత్వరంగ పరిశ్రమలపై శ్రీ రంగా చేసిన విమర్శ సమంజసమైనదికాదని ఆయన అన్నారు. అయితే ప్రభుత్వరంగ పరిశ్రమలన్నీ సక్రమంగా పనిచేయడం లేదని ఆయన అంగీకరించారు. నిర్వహణా సామర్థ్యం లోపించడమే దీనికి కారణమని ఆయన అన్నారు.

వచ్చే ఫిబ్రవరిలో దేశవ్యాప్తంగా జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ మరింత ఎక్కువ మెజారిటీతో గెలుస్తుందని ఆయన విశ్వాసం వెలిబుచ్చారు.

19 సంవత్సరాలు పరిపాలన లో ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయిందనీ, అది ఎంత తొందరగా గద్దె దిగితే దేశానికి అంత మంచిదనీ శ్రీ యు. ఎస్. ప్రసాద్ (జన సంఘం) అన్నారు.

ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలలో ఏ ఒక్కటికూడా మెచ్చుకోదగింది లేదని ఆయన నిశితంగా విమర్శించారు. భారత దేశం ఇజ్రాయెల్ గుర్తించడం అరబ్ రాజ్యాలకు భయపడి చేసిన పనేనని ఆయన విమర్శించారు.

వాగా మితో తిరుగుబాటుదార్ల పట్ల ప్రభుత్వం మితకవిధానం అవలంబిస్తున్నదని, దేశంలో అనిశ్చితి. దుర్వరీహాలను అరికట్టకుండా కళ్ళు మూసుకొని జవంచేస్తున్నారని ఆయన అన్నారు.

అవిశ్వాస తీర్మానానికి వెనుక బలమైన వాదమేదీ లేదని, దీనిని ఇప్పుడు ప్రవేశ పెట్టడంలో అర్థంలేదనీ కాంగ్రెస్ సభ్యుడు శ్రీ భగవత్ ఝా ఆజాద్ అన్నారు.

పంచవర్ష ప్రణాళికలుతుండకూడదని దిగుమతుల పై నిర్బంధాలు ఎత్తివేయాలని స్వతంత్రపార్టీ నాయకుడు చేసిన సూచనలు మన దేశ ఆర్థిక వ్యవస్థకు పనికిమాదకరమైనవని ఆయన అన్నారు.

ఈ తీర్మానంపై మాట్లాడుతూ శ్రీ రంగా మొదలికన్నీ కళ్ళు కాపాడాలనీ ఆయన కన్నీళ్ళు నీరసముద్దరణ కోసం కాక, పెట్టుబడి దారీదేశాల ప్రయోజనాల సిద్ధికోసమేనని శ్రీ ఝా అన్నారు

అంగీకార యోగ్యంకాని సవరణలకు గాని ఓట్లకుగాని లొంగిపోయిఅమెరికా లేక రష్యా సహాయాన్ని భారత దేశం స్వీకరించలేదని వామపక్షాన్ సమాన వుత్పత్తి గురించిడం మంచిదని ఆయన అన్నారు

పి.ఎస్.పి. సభ్యుడు శ్రీ హేమ్ కారువా ప్రసంగిస్తూ పాలకవర్గం మన స్వాతంత్ర్యాన్ని నిర్వీర్యంచేయకుండా జాగ్రత్తపడాలని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ నాయకుల వ్యక్తిగత విభేదాలకు సంఘర్షణ జరుగుతూండడం వల్ల గాంధీ తత్వానికి పాతర పోతున్నదని ఆయన అన్నారు.

అన్నిటికంటే విదేశకరమైన విషయమేమిటంటే ప్రధాని వదలిన శ్రీమతి ఇందిరాగాంధీ అభ్యర్థిత్వాన్ని కమ్యూనిస్టులే మెచ్చుకొని ప్రచారం చేశారనీ. వారి ఆశలే ఆమె నమ్ముచేశారని ఆయనఅన్నారు

రష్యా, పాకిస్తాన్ రెండూ కలిసికుట్ర పన్ని భారతదేశానికి చేసిన మోసమే తాష్కెంట్ ప్రకటన. బహ్యరాజ్య సమితిలో కాశ్మీర్ సమస్యపై విటో చేసినందుకు ఆయన రష్యాను కృతజ్ఞత తెలియజేశారు. పాకిస్తాన్ తో చెల్మిని పెంచుకొంటూ తన పరువును నిలబెట్టుకోవడానికే రష్యా జోక్యం అనుకూలతను ఏర్పాటు చేసిందని ఆయన అన్నారు.

స్వదేశీయ (శ్రీ) లాల్ బహదూర్ శాస్త్రి ఉదాత్త పురుషుడు. ఆ ప్రకటనపై సంతకంచేసిన తరువాత ఆయనకు కలిగిన మనోవేదన ఆయన ప్రాణాలను తినేది. అంతేకాని ఆయన శారీరికంగా శక్తిహీనుడై పోలేదు అని ఆయనచెప్పారు.

ఈ తీర్మానంపై చర్చ రేపుకూడా కొనసాగుతుంది.

మైనారిటీభాషావర్గాలకు ఇచ్చిన హామీల అమలు

న్యూఢిల్లీ, ఆగస్టు 1 (పి టి ఐ)

రాజ్యాంగంలో మైనారిటీ భాషా వర్గాలకుఇచ్చిన హామీలను అమలు జరపడంలో ప్రభుత్వం కాలాన్నివరకు కృషియత్నం సాధించినదని హోంమంత్రి ఉపమంత్రి శ్రీ వి. సి. శుక్లా నేడు రాజ్యసభలో అన్నారు.

మైనారిటీ భాషావర్గాల నివేదికపై చర్చకు సమాధానమిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

న్యాయవాదుల చట్టం సవరణకు బిల్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 1 (యు ఎన్.ఐ)

న్యాయ శాఖమంత్రి శ్రీ సి ఆర్. పట్టాభిరామన్ నేడు లోక్‌సభలో న్యాయవాదులచట్టం సవరణ బిల్లును ప్రతిపాదించారు.

బార్ కౌన్సిల్ సభ్యుల పదవీకాలాన్ని గురించి జారీ చేసిన ఆర్డినెన్సు స్థానే ఈ బిల్లును ప్రవేశపెట్టారు.

సొలిసిటర్ జనరల్ రాజీనామా లేఖపై రాజ్యసభలో ప్రస్తావన

న్యూఢిల్లీ, ఆగస్టు 1 (యు ఎన్ ఐ)

సొలిసిటర్ జనరల్ తన రాజీనామా లేఖను ఉపసంహరించుకునేలా చేయడం అయనకు తనకు మధ్యజరిగిన ప్రైవేటు సంభాషణను గురించి ప్రస్తావించారు. రాజ్యసభలో కాంగ్రెస్ శాసనసభ్యుడు శ్రీ నిదిక్ నేడు రాజ్యసభలో సభ్యులు అనుమతి పొందారు.

ప్రభుత్వానికి సొలిసిటర్ జనరల్ కు మధ్య అభిప్రాయాలు లేదనీ ఉన్నాయనీ, దాటిని రాజీనామా లేఖలో పేర్కొనకుండా పోగా మిట్టూరు రాసారని ఒక సభ్యుడు అడిగిన మీదట పాత్రక సభాధ్యక్షుని అనుమతి పొందారు.

రాజీనామాను ఉపసంహరించుకోవలసిందిగా తాను సొలిసిటర్ జనరల్ కు కోరానని తనకు సొలిసిటర్ జనరల్ కు మధ్య జరిగిన విషయాలు ప్రైవేటు సంభాషణ జరిగినదనీ ఆయన చెప్పారు.

పాకిస్తాన్ చర్యలను గమనిస్తున్నామని చవాన్ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 1 [పి టి ఐ]

ఇస్లామిక్ దేశాలు వంటి మరికొన్ని దేశాలను పాకిస్తాన్ ప్రతిపాదిస్తున్నట్టు వార్తలు వచ్చినవని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

ఈపరిణామాలన్నిటినీ ప్రభుత్వంగమనిస్తూనే ఉన్నదని. మన సరిహద్దుల రక్షణకు కావలసిన చర్యలనుగురించి ఎప్పటికప్పుడు ఆలోచిస్తూనే ఉన్నామని శ్రీ చవాన్ అన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించడానికి విలులేదని ఆయన చెప్పారు.

సిటీ సివిల్ కోర్టుకు త్వరలో కొత్తభవనాలు

హైకోర్టుప్రధాన న్యాయమూర్తి ఆశాభావం

హైదరాబాద్, ఆగస్టు 1 ఎ.పి.ఎన్.ఎస్

సిటీసివిల్ కోర్టులకు మా తన నభవనాలు త్వరలో ఏర్పాటు అగలవన్న ఆశాభావాన్ని హైకోర్టుప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. జగన్మోహన రెడ్డి ఇక్కడ వెల్లడించారు.

ఈ హాయంత్రం జరిగిన సిటీ సివిల్ కోర్టు న్యాయాధికారుల సమావేశంలో శ్రీ జగన్మోహన రెడ్డి ప్రసంగిస్తూ తాను హైదరాబాదులో న్యాయవాది వృత్తిని ప్రారంభించి నప్పటినుండి ఈ కోర్టుల పరిస్థితి ఇదేవిధంగా వున్నదన్నారు ఈ పరిస్థితిని మెరుగు పరచడానికి అవసరమైన చర్యలు గైకొనేందుకు ధనాభావం అవరోధంగా వున్నట్టు ఆయన పేర్కొన్నారు.

న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు శ్రీహరిహరరావు దేశపాండే సమర్పించిన స్వాగతపత్రానికి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జవాబు చెబుతూస్వాగత పత్రంలో పేర్కొన్న వివిధ సమస్యలను ప్రస్తావించి వాటిని గురించి వెంటనేమీ చెప్పలేనని అయితే ఈ ఇబ్బందులనుపరిశీలించి వాటిపరిష్కారానికి శక్తివొలది కృషి చేయగలనని అన్నారు. అంతకు ముందు సిటీసివిల్ కోర్టు న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు తన స్వాగతపత్రంలో కోర్టుభవనాల దుస్థితిని వివరించారు. రెండువేల కేసులు రెంట్ కంట్రోలరు వద్ద అపరిష్కృతంగా నిలిచి వున్నట్టు ఆయన తెలిపారు.

ఒరిజినల్ సివిల్ కోర్టులలో పనిచేయు న్యాయవాదులు వృత్తిరీత్యా ఎదుర్కొంటున్న ఇబ్బందులు సమస్యలను ప్రస్తావించారు. న్యాయవాదుల సంఘ సంయుక్త కార్యదర్శి శ్రీ నజీర్ అహ్మద్ వందన సమర్పణ చేశారు. తర్వాత చీఫ్ జస్టిస్ శ్రీ జగన్మోహన రెడ్డి గౌరవార్థం ఏర్పాటైన అల్పాహార విందుకు నగరంలోని వివిధ కోర్టుల జడ్జీలు పెద్దమంది న్యాయవాదులు హాజరైనారు.

హైదరాబాదు హైకోర్టు ప్రస్తుత స్థితి లావస్థలోవున్న సిటీసివిల్ కోర్టులో ఖాళీ పాలలోవుండేదని. ఇది 1911వ సంవత్సరంనాటిమాటలని హైకోర్టు చీఫ్ జస్టిస్ శ్రీ పి.జగన్మోహన్ రెడ్డి సిటీసివిల్ కోర్టు న్యాయవాదుల సభలో వెల్లడించారు. తర్వాత దీనిని ఇప్పుడు అకౌంటెంట్ జనరల్ కార్యాలయంవున్న భవనాలలోకి మార్చారని అనంతరం దానికి స్వతంత్రభవనాలు ఏర్పాటు అయ్యాయని ఆయన చెప్పారు.

దివిసీమ అభివృద్ధికి బృహత్ పథకం అవసరమని విజ్ఞప్తి

మచిలీపట్నం ఆగస్టు 1 (పి టి ఐ)

ఇటీవల దివిసీమ ప్రకృతి వైపరీత్యాలతో అభివృద్ధి సాయపడానికి బృహత్తర పథకాన్ని రూపొందించి దానికి అవసరమైన నిధులు కేంద్రప్రభుత్వాన్ని కోరుతూ ఇటీవల అవనిగడ్డలో జరిగిన దివిసీమ అభివృద్ధి సమీక్ష సమావేశంలో ఒక తీర్మానం తీసుకున్నట్టు సమావేశానికి అధ్యక్షత వహించిన ఉపాధ్యక్షుడు శ్రీ మండలి కృష్ణారావు అధ్యక్షత వహించారు. అయన ప్రసంగిస్తూ మత్స్య పరిశ్రమ అభివృద్ధికి 40 లక్షల రూపాయల ఖర్చుతో మార్కెట్ ఫామును అమలు జరిపితే సుమారు 22 వేల నుండికి లాభం చేకూరుతుందన్నారు 80 వేలయకరాలలోపల్లపు భూములు లేని పేదలకు పంపిణీచేసి వాటిలో 1-సిలోటి రూపాయలఖర్చుతో సమష్టి వ్యవసాయం చేసేలాగు ఏర్పాటుచేయాలని అయన అన్నారు. దీనిని సర్వాటు చేయడం వల్ల FC లక్షల మంది పేదలకు ఉపాధి లభించగలదన్నారు ఈ కాలూకాలూ పాంతంలోని మహిళలకు అంబర్ చరకాలను న్యూఢిల్లీకి నిర్దేశించిన పథకాన్ని ఖాదీగ్రామీణ పరిశ్రమల బోర్డు పరిశీలిస్తున్నట్టు శ్రీ కృష్ణారావు వెల్లడించారు సభలో శ్రీయుతులు చక్కా సత్యనారాయణ పి. కాలా రావు. ఎ. సత్యనారాయణ ఉపన్యసించారు.

ఢిల్లీలో లోకమాన్య తిలక్ వర్ధంతిసభ

న్యూఢిల్లీ, ఆగస్టు 1 (పి.టి.ఐ)

లోకమాన్య తిలక్ వర్ధంతి సందర్భంగా మహారాష్ట్ర సాంస్కృతిక సమితి ఏర్పాటు చేసిన సభలో వివిధరాజకీయపార్టీలవాయకులు ఆయన స్మృతికి జోహారులర్పించారు

కేంద్ర రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ అధ్యక్షత వహించిన ఈ సభలో శ్రీ యుతులు హిరేన్ ముఖర్జీ, జనసంఘ్ కాల్ రాజ్ మధోక్, ఆచార్య కృపలానీ ఇంకా ఇతరులు ప్రసంగించారు

లోకమాన్యతిలక్ గొప్ప అత్మనిర్వాణల మహావ్యక్తి అని, అందరికంటె ముందు స్వరాజ్యానికి పోరాడి పాతంత్ర్యపోరాటానికి ప్రజల వాయత్నం దేశభక్తిని భారతీయ సాంస్కృతిక పారంపర్యాన్ని దాటూరని ఉపన్యాసకులు అన్నారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ శ్రీ చవాన్, శ్రీ వి పి. నాయక్ ఢిల్లీ మేయర్ శ్రీ మాదుర్దీక్ అహమద్ పాల్గొనవలసిన సమీపంలో గల లోకమాన్య విగ్రహానికి పుష్పమాలలు వేశారు.

మేడిపల్లి సర్కార

ఇబ్రాహీం పట్నం ఆగస్టు 1

ఇబ్రాహీం పట్నం తాలూకాలోని మేడిపల్లి సర్కార్ గ్రామ ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘ ఎన్నికలు పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యత జరిగినవ

పెండ్లికన్న ముందు

పెండ్లి తరువాత సైతం మీ కెట్టి కారణము వల్ల సైతం స్త్రీపురుష సంబంధము లైన గుప్త రోగములు వచ్చిన యెడల 45 సంవత్సరముల అనుభవమును, పరిశోధనమును పొందిన డా॥ దౌహాన్ (GOVT. REGD.) గారిని సంప్రదించిన కొత్త యౌవనము మనుష్యుని పొందగలరు. మీ కెట్టి సంకోచము అవసరము లేదు. ఔషధములతోపాటు విద్యుత్ యంత్రములతో గూడా చికిత్స అందువలదును. చికిత్స విషయములు రహస్యముగానుంచబడును. సంప్రదించు వేళలు ఉదయం గం॥ 9 నుండి రాత్రి 9 మేనేజర్

కుల్దీప్ మెడికల్ హాల్

మొఘ్రంబజార్ రోడ్
హైదరాబాద్
(1947 స్థాపితము)

సెంట్రల్ రైల్వే నోటీసు

ఇప్పటినుంచి లోకాయి దివిజన్ లో వున్న స్టేషన్లలో కూలీ ఛార్జీలు దిగువ తెలిపిన విధంగా మార్పు చేయబడినవి:

దిగువ స్టేషన్లలో 40 కి. గ్రా వరకు మోత బరువుకు ఒక ట్రిప్పుకు 40 పైసలు;

లోకాయివిటి, మస్జిదీ, పాంట్ హార్బర్‌రోడ్, కైకుల్లా, దాదర్, మాటుంగా, సయాన్, కోల్వాడా, కుర్లా, తెలూరీ, ఘట్కోపార్, భాండుప్, ములుండ్, థాణా, కుంబ్రా, దోంబివ్లీ, కాకుర్లి, కల్యాణ్ పూనా.

సెంట్రల్ రైల్వే దాదర్ స్టేషన్ నుంచి వెస్టర్న్ రైల్వే దాదర్ స్టేషన్ వరకు 40 కి. గ్రా. మోత బరువుకు ఒక ట్రిప్పుకు 50 పైసలు.

దిగువ తెలిపిన స్టేషన్లలో 6-8-66 తేదీనుంచి మోత బరువుకు 40 పైసలు ఛార్జీలు.

బాసిక్ రోడ్, భూసావల్, గుల్బర్గా యాద్‌గిరి, మదన్‌మహాల్, అగ్రా కంటోన్మెంట్, రాజాసాంసి, హైదరాబాద్, మహ్మదీ, ఇటార్సీ, పాకాడ్, భాగపూర్, మధుర, భూపాల్, గాంధియర్, కాచిగూడ, అల్గాన్, సోలాపూర్, వాడి, అజిల్ పూర్, ఝాన్సీ, అగ్రాఫిట్, రేగంపేట, సికింద్రాబాద్.

పైన తెలిపిన స్టేషన్లుగాక ఇతర స్టేషన్లన్నిటిలో 40 కి. గ్రా. మోత బరువుకు ట్రిప్పుకు 8కి పైసలు కూలీ వుంటుంది.

రు. 10/-కే రేడియో

బ్యాటరీ సెట్టుతో పనిచేసే పోర్టబుల్ ట్రాన్సిస్టర్ మా అపూర్వమైన స్కీము పై రు. 10/-కి మాత్రమే లభించగలదు. విభాగాలన్నీ అసెంబ్లీలో తయారయ్యాయి. ప్రపంచంలో ఎక్కడ యిలా ప్రసారమయ్యే సంగీతం, వార్తలు మొదలైనవి వినవచ్చును పోస్టేజి, ప్యాకింగుకు రు. 2-50 అదనం వి.పి.పి.కి అయింది. అమోదంకాని పక్షంలో ధరవాపసు ఇవ్వబడును.

AMERICAN TRADING AGENCY,
Burglana (R-2) Amritsar.

నేడే చూడండి !

శ్రీనివాస్-వరంగల్

కర్నూలుకు అక్రమంగా రవాణాఅవుతున్న భారీ సారా నిల్వలు జప్తు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాదు, ఆగస్టు 1

సుమారు 18వేల రూపాయలు విలువ చేయు సారాపొరాయిని దొంగతనంగా రవాణా చేస్తున్న ఐదుగురిలో ముగ్గురిని వార్నిబారీ డివిజన్ పోలీసు అధికారులు నేడు పట్టుకొన్నారు.

ఈ ఐదుగురు మధ్యనిషేధం అమలులో వున్న కర్నూలుకు కార్లలో వెయ్యి లీటర్లు సారాపొరాయిని దాచి వెళ్తున్నట్టు సమాచారం పోలీసులు సారాపొరాయిని తీసుకొని వెళుతున్న కార్లను మూడు మైళ్ళు మేర వెంటాడి పాత్తుల్ వద్ద ముగ్గురిని పట్టుకొన్నట్టు తెలుస్తున్నది. కర్నూలుకు సారాపొరాయి నిల్వలను భారీ ఎత్తున తరలిస్తున్నట్టు సమాచారం అందగానే పోలీసులు సైదాబాద్ కార్లకొరకు పాత వంతెన వద్ద కాపలా కాచారు ఈ రెండు కార్లను అవడానికి పోలీసులు ప్రయత్నించిన సమయంలో సారాయిని తీసుకొని వెళ్లుతున్న కారు కార్లను వేగంగా తోలించారు అయితే పోలీసులు మీర్ ఆలం చెరువు సమీపంలోని రోడ్డువద్ద మరో ప్రయత్నం చేసి రెండు కార్లను నిలిపివేసారు. సారాయితో సహా రెండు కార్లను పోలీసులు వశపరచుకొని సారాయి అక్రమ రవాణా పై కేసు రిజిస్టరు చేసారు. పోలీసు దర్యాప్తు జరుగుచున్నది.

అస్సాం రైఫిల్స్ దళం సైనికులు ఆరుగురి మరణవార్త ఖండన

ఏల్లాగ్, ఆగస్టు 1 (పి. టి. ఐ)

మిజో విద్రోహులతో పోరాటంలో అస్సాం రైఫిల్స్ దళానికి చెందిన ఆరుగురు సైనికులు మరణించినట్టుముగ్గురు గాయపడినట్టు వెలువడినవార్త ఎంత మాత్రం నిజం కాదని అధికార ప్రతినిధి ఒకరు తెలియ చేసారు.



పౌర్ ఇండియన్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యాన గత నెల 30 వ తేదీన జరిగిన సంగీత కార్యక్రమం సందర్భంలో శ్రీమతి రామవమ్మ బ్రహ్మానందరెడ్డి శ్రీమతి కాధరు, శ్రీమతి జయలక్ష్మిని సన్మానించిన దృశ్యం.
(ఫొటో : ఇంటర్నేషనల్ ప్రెస్ ఫొటోస్)

నానావస్తు విక్రయశాల పరిపాలనా యంత్రాంగంపై నేడు మంత్రివర్గ పరిశీలన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఆగస్టు 1

నగరంలో త్వరలో ఏర్పాటు చేయబోతున్న నానా వస్తు విక్రయశాల పరిపాలనా యంత్రాంగం ఏ విధంగా ఉండాలనే విషయంపై ఆర్థిక మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి అధ్యక్షతన నేడిక్కడ జరిగిన సమావేశంలో చర్చించారు.

సహకార శాఖామంత్రి శ్రీ తోట రామస్వామి, విశాల హైదరాబాద్ విని యోగదారుల సహకార విక్రయశాల అధ్యక్షులు కె. గోవిందసింగ్, సహకార శాఖ ఉన్నతాధికారులు కూడా సమావేశానికి హాజరైనారు. రేపు ఇక్కడ సమావేశం జరుపనున్న మంత్రివర్గం పరిశీలించడానికి వీలుగా ఒక పత్రం తయారు చేయవలసినదిగా అధికారులను కోరారు.

నానా వస్తు విక్రయశాల పరిపాలనా యంత్రాంగాన్ని గూర్చి రెండు మాటలు చెపారు విశాల హైదరాబాద్ విని యోగదారుల సహకార వస్తు విక్రయశాల వంటి టోకు వ్యాపార సంస్థకు దీని పరిపాలనా బాధ్యతను అప్పగించాలా లేక మరొక కొత్త సంస్థను ఏర్పాటు చేయాలా అని చర్చించారు. ఈ నానా వస్తు విక్రయశాల పరిపాలనకు ఒక ప్రత్యేక బోర్డును ఏర్పాటుచేసిన పక్షంలో కొంతమంది సభ్యులను ప్రభుత్వం నామినేట్ చేయాలని సూచించారు.

విజయవాడలో ఏర్పాటు చేయాలని ప్రతిపాదించిన నానా వస్తు విక్రయశాలను విశాఖపట్టణంలో ఏర్పాటు చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు చేసినదని. సమావేశానంతరం డాక్టర్ చెన్నారెడ్డి పత్రికా ప్రతినిధులకు చెప్పారు.

హైదరాబాద్‌లో ఏర్పాటు చేయబోయే విక్రయశాలకు పెట్టుబడి వాటాలుగా 10 లక్షల రూపాయలు, వస్తువుల కొనుగోలుకు 7 లక్షల రూపాయలు, రోజు వారీ అవసరాలకు బ్యాంకులలో 90 శాతంవరకు పరపతి సౌకర్యంకల్పించడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించినదని ఆయన చెప్పారు.

ఇంతవరకు 16 జిల్లాల ప్రధాన కేంద్రాలలో సహకారవినియోగదారుల విక్రయశాలలు ఏర్పాటు చేసామని మిగిలిన ఐదు జిల్లాలలోను కూడా త్వరలో ఏర్పాటు చెస్తున్నామని మంత్రి మంత్రి చెప్పారు.

భారీ ఎత్తున వ్యవసాయ పరికరాలు కొనుగోలు చేయడానికికూడా చర్యలు జరుగుతున్నాయని ఆయన చెప్పారు.

తిరుగుబాటు వర్గం అభ్యర్థికి 20 వోట్లు మెజారిటీ రాగలదని ఎ.సి.సుబ్బారెడ్డి అంచనా

తెనాలి ఆగస్టు 1 (పి. టి. ఐ)

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌లోని ప్రస్తుత విభేదాలు అంతం కావడానికి రాజీ మార్గం కుదిరితే తాను పంతోపిస్తానని వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నిన్న ఇక్కడ చెప్పారు.

రాష్ట్ర కేంద్ర కాంగ్రెస్ పార్టీ పటిష్టత దృష్ట్యా రాజీ కుదరడం మంచిదని మేము కోరుకున్నాము. రెండు వర్గాల మధ్య రాజీ కుదర్చగలిగిన ఒకే ఒక వ్యక్తి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్ అని ఆయన చెప్పారు.

కేంద్ర మంత్రులు శ్రీ సంజీవరెడ్డి (శ్రీ సంజీవయ్యల మధ్య రాజీ కుదిర్చే ప్రయత్నానికి శ్రీ సుబ్బారెడ్డి పూనుకొన్నారు. ప్రదేశ్ ఎన్నికల సంఘం ఎన్నికలలో తమ వర్గం అభ్యర్థి 20 ఓట్ల కంటే ఎక్కువ మెజారిటీతో గెలుస్తాడని ఆయన విశ్వాసం వెలిబుచ్చారు. (శ్రీ అంజయ్య వెంకట రామయ్య మృతి కారణంగా ఈ కాళీ ఏర్పడింది. ఈ స్థానం కోసం ఆగస్టు 18వ తేదీన ఎన్నిక జరగనున్నది.)

తమ వర్గం అభ్యర్థి పేరు చెప్పాలని కోరగా, ఈ విషయంలో ఎన్నికకు ఒక రోజు ముందుగా మాత్రమే అంతిమ నిర్ణయం తీసుకొంటామని ఆయన చెప్పారు.

ఆర్. టి. సి. కండక్టర్ల నిరాహారదీక్ష కొనసాగింపు

హైదరాబాదు, ఆగస్టు 1 (ఎ.ఎన్.ఎస్)

సికింద్రాబాద్ ఆర్.టి.సి. బస్ డిపోలోని ఇద్దరు కండక్టర్లు శ్రీయుతులు హనుమంతరావు ఇస్మాయిల్ డిపోమేనేజరు పిబ్బందిపట్ల అవలంబించిన పైఖరికి నిరసన సూచకంగా నిన్న నిరాహారదీక్షను ప్రారంభించారు. నేడు మరో ఐదుగురు కండక్టర్లు నిరసన దీక్షను ప్రారంభించారు నిరాహారదీక్షను కొనసాగిస్తున్న కండక్టర్లను ఆర్.టి.సి. సిబ్బంది సంఘ అధ్యక్షుడు శ్రీ మక్దుం మొహియుద్దీన్ అభినందించారు.

సరిహద్దులలో విష ప్రచారం ఆపాలని పెకింగ్‌కు హెచ్చరిక

రైవాకు ఇండియా ఆక్షేపణ

న్యూఢిల్లీ ఆగస్టు 1 (పి. టి. ఐ)

సిక్కిమ్ కు టిబెట్ సరిహద్దులలో కార్డ్ స్పీకర్లద్వారా ప్రచారం చేయడం ద్వారా దేశ అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోవడం పట్ల ఆక్షేపణ తెలియచేస్తూ భారత దేశం చైనాకు ఒక ఆక్షేపణ పత్రం పంపినది

ఢిల్లీలోని చైనా రాయబారికి అందచేసిన ఒక పత్రంలో యీ రెచ్చగొట్టే చర్యలను విష ప్రచారాన్ని వెంటనే నిలిపివేయాలని ఇండియా గట్టిగా చెప్పినది.

చైనాపట్ల అమెరికా విధానంపై లోక్‌సభలో ప్రశ్న

న్యూఢిల్లీ, ఆగస్టు 1 (పి.టి.ఐ)

చైనాపట్ల అమెరికా విధానంలో మార్పు వచ్చినదీ లేనిదీ ప్రభుత్వానికి తెలియదని విదేశాంగ వ్యవహారాల మంత్రి స్వరణ్ సింగ్ నేడు శ్రీమతి రేణుకా దేవి ప్రశ్నకు సమాధానమిస్తూ అన్నారు.

చైనా-పాకిస్తాన్ కుట్ర పట్ల అమెరికా వైఖరిని గురించి శ్రీమతి రే ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు.

అగ్నిగుండాల గనుల ప్రాజెక్టుపై అమెరికా సంస్థ ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నవని

రాజ్యసభలో వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 1 (పి టి ఐ)

ఆంధ్రప్రదేశ్ లోని అగ్నిగుండాలవద్ద రాగి గనుల ప్రాజెక్టు సంయోజిత నిర్వహణను ఒక అమెరికా వ్యాపార సంస్థకు అప్పగించడానికి సంబంధించిన ప్రతిపాదనపై గనుల లోహాల శాఖ మంత్రి శ్రీ ఎస్. కె. దేవ్ రాజ్యసభలో సభ్యులు గుచ్చి గుచ్చి ప్రశ్నలు అడిగారు.

అమెరికాలోని కెల్సాస్‌లో ఉన్న అప్‌లాండ్ ఆయిల్ అండ్ రిఫైనింగ్ కంపెనీ లిమిటెడ్‌తో భాగస్వామ్యం కుదుర్చుకోవడానికి సంబంధించిన ఈ ప్రతిపాదన ఇప్పుడు ప్రభుత్వం వివరంగా పరిశీలిస్తున్నదని ఈ విషయంపై శ్రీ ఎ.డి. మణి ప్రతిపాదించిన శాల్ అటెన్షన్ తీర్మానానికి సమాధానంగా శ్రీ దేవ్ చెప్పారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన విదేశీ మారకద్రవ్యాన్ని సమకూర్చగల ఈ వ్యాపారసంస్థ తనవల్ల 49 శాతం వాటాలు, విదేశీ వారకు సాంకేతిక నిర్వహణాధికారం" కావాలని కోరుతున్నదని ఆయన చెప్పారు.

దేశంలోని రాగి గనులను పెంచడం తక్కువ సమయంలోనే అభివృద్ధి పరచడం, ప్రాథమికదశ నుంచి లోహ ఉత్పాదనదశ వరకూ అన్ని దశలలోనూ స్వదేశీ నిపుణులకావడం అవసరమైన విదేశీ మారకద్రవ్యాన్ని సమకూర్చుకోవడంలో గల ఇబ్బందులు ఈ ప్రతిపాదనను పరిశీలించడానికి ప్రధాన కారణాలని ఆయన చెప్పారు.

ప్రభుత్వరంగంలోని జాతీయ గనుల అభివృద్ధి కార్పొరేషన్‌తో సహా అన్నిటిలో కూడా భారతీయ భాగస్వామిగా చేరుతామని ఈ అమెరికా వ్యాపారసంస్థ తెలియ జేసినదని ఆయన చెప్పారు.

ఆర్.టి.సి. వర్క్‌షాపులో తయారైన మొదటి బస్ బాడీకి ప్రారంభోత్సవం

హైదరాబాద్, ఆగస్టు 1

ఆర్.టి.సి. వర్క్‌షాపులో నిర్మాణమైన మొదటి బాడీ అమర్చిన బస్సును సర్వీసులో ప్రవేశపెట్టే కార్యక్రమానికి రోడ్ రవాణా కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ వి. బి. రాజు గత వారం 29న ప్రారంభోత్సవం చేసారు. ఈ కార్యక్రమానికి కార్పొరేషన్ బోర్డు సభ్యులు కూడా హాజరైనారు. శ్రీ రాజు ప్రసంగిస్తూ బస్సులకు బాడీలు నిర్మించే కార్యక్రమం స్వయం సమృద్ధిగా కొనసాగుతున్న దనడానికి వర్క్‌షాపులో తయారైన ఈ బాడీయే ప్రత్యక్ష నిదర్శనమన్నారు. బస్సు బాడీలు తయారు చేయడానికి స్వంత యూనిట్ ను ఏర్పాటు చేసుకొనడానికి ఆర్.టి.సి. నిశ్చయించిందన్నారు.

బస్సులకు అవసరమయ్యే విడి భాగాలను తయారు చేసే కార్యక్రమాన్ని ఆర్.టి.సి. అమలు పరుస్తుందని ఆయన తెలిపారు. విజయవాడలోని బస్ సైడ్ రిపేరింగ్ ఫ్యాక్టరీ పనిచేస్తున్నట్టు ఆయన చెప్పారు.

ఉత్పత్తి పెంచడానికి పరిశ్రమలమధ్య సమన్వయ దృష్టి

హైదరాబాద్, ఆగస్టు 1 (ఎ.ఎన్.ఎస్)

ఆయిల్ ఇంజన్లు, పంపుసెట్టు మొదలైన వ్యవసాయ పరికరాలను అధిక సంఖ్యలో సరఫరా చేయడానికై వాటి ఉత్పత్తి విషయంలో పరిశ్రమలమధ్య సమన్వయ దృక్పథాన్ని ఏర్పాటు చేయడానికి కృషి జరుగుచున్నది.

రాష్ట్ర ప్రణాళికల మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి అధ్యక్షతన నేడు ఇక్కడ జరిగిన సమావేశం ఈ అంశాన్ని చర్చించింది.

కమిటీ సమావేశాలకు మౌర్యానురానివ్వాలన్న అభ్యర్థన తోసివేత

న్యూఢిల్లీ, ఆగస్టు 1 (యు.ఎన్.ఐ)

రిపబ్లికన్ పార్టీనాయకుడు శ్రీ బి. పి. మౌర్యాను పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ సమావేశాలలో పాల్గొనడానికి అనుమతించాలని ఎస్.ఎస్.పి. నాయకుడు శ్రీ మణిరామ్‌శాస్త్రి చేసిన అభ్యర్థనను స్పీకర్ శ్రీ హుకుమ్‌సింగ్ తోసిపుచ్చారు.

శ్రీ మౌర్యాను గతవారం సభనుండి సస్పెండ్ చేశారు. ఆయన కమిటీ సమావేశాలకు కూడా హాజరు కారాదని ఆంక్ష విధించారు.

అనుమతి లేకుండా ప్రారంభించిన విశ్వవిద్యాలయాలు

గ్రాంట్ కమిషన్ సహాయం లభించదని చాగ్లా ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 1 పి. టి. ఐ

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్, కేంద్ర ప్రభుత్వాల అనుమతి లేకుండా ప్రారంభించిన ఏ విశ్వవిద్యాలయానికి కమిషన్ నుండి ఆర్థిక సహాయం లభించదని కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎమ్. సి. చాగ్లా నేడు రాజ్యసభలో వివరించారు.

ఏ రాష్ట్ర ప్రభుత్వాన్ని కూడా ఒక బిల్లును ఆమోదించి, ఒక విశ్వ విద్యాలయాన్ని వెలకొల్పుకోకుండా అవడం సాధ్యంకాదని ఆయన చెప్పారు. అయితే ఆ పరిస్థితుల్లో యు.జి.సి. నుండి ఆర్థిక సహాయాన్ని ఎంతమాత్రమూ ఆశించకూడదని ఆయన హెచ్చరించారు.

గ్రాంట్స్ కమిషన్ ఆమోదం పొందకుండా ప్రారంభించిన ఏ విశ్వ విద్యాలయానికీ గ్రాంట్లు ఇవ్వకుండా ఆదేశించడమే యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (సవరణ) 1964 బిల్లు ఉద్దేశ్యమని ఈ బిల్లును ప్రతిపాదిస్తూ ఆయన చెప్పారు.

ఎ. బి. ట్యూటోరియల్ కాలేజి

టూరిస్ట్ బజార్, హైదరాబాద్-1

మధ్యప్రదేశ్ హయ్యర్ సెకండరీ "ఎ" కోర్సు 1966లో
(అనగా మెట్రిక్ లేకుండా పి.యు.సి.)
మా కాలేజీ సాధించిన ఫలితాలు

పరీక్షకు వెళ్ళినవారు: 56. ఉత్తీర్ణులైనవారు: 88. 17 సబ్జెక్టులలో ఒకటి స్పెషల్ నిలిపివేసిన ఫలితాలు-8



ఎ. రామారావు
రోల్ నెం 7862

మధ్యప్రదేశ్ పి. యు. సి తెలుగు మీడియం తరగతులు మొదటిసారిగా మేమే ఆరంభించామని సగర్వంగా తెలియచేస్తున్నాము. తెలుగు మీడియం (హ్యుమానిటీస్) లో మా వద్ద చదివిన ఇద్దరు విద్యార్థులు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు ఆ విద్యార్థులయిన శ్రీయుతులు పి. ప్రభాకరరెడ్డిని ఎ. రామారావును మేము అభినందిస్తున్నాము.

పి. ప్రభాకరరెడ్డి
రోల్ నెం. 8442

ద్వితీయ శ్రేణి		తృతీయ శ్రేణి		సప్లి. ఒక సబ్జెక్టు	
1. సయ్యద్ హుస్సేన్	- 8880	1. బి. దయాకర్ రెడ్డి	- 7188	1. మహ్మద్ అలీ	- 8069
2. మహమ్మద్ నూరుద్దీన్	- 19796	2. అహమ్మద్ షరీఫ్	- 7092	2. డి. దశరథరాములు	- 8879
3. ఇమ్తియాజ్ అహ్మద్	- 7697	3. అబ్దుల్ మహమ్మద్	- 6941	3. పి. వినయకుమార్	- 8479
4. జి. నారాయణరెడ్డి	- 7486	4. ఎమ్. అయూబ్ ఖాన్	- 8066	4. వి. శ్యామాచారి	- 9203
5. కె. ఎమ్. రామదాస్	- 7717	5. ఎ. గోవిందరెడ్డి	- 7098	5. ఎ. రామోదర్ రెడ్డి	- 7097
6. జి. నరసింహారెడ్డి	- 7606	6. ఎమ్. జనార్దన్ రెడ్డి	- 8888	6. మహ్మద్ అబ్దుల్లా	- 8016
7. టి. జీవానందం	- 7627	7. వెంకట్‌రెడ్డి	- 8070	7. ఉమాపతి	- 9288
8. ఎమ్. నజీరుద్దీన్ ఛిస్తీ	- 8017	8. మహమ్మద్ యూసుఫ్	- 8000	8. ఎస్. అర్షద్	- 8321
9. పి. కుటుంబరావు	- 8444	9. పి. హెచ్. ఆనందరెడ్డి	- 7940	9. జి. మజాజ్ గౌడ్	- 7525
10. ఆర్. బాలయ్య	- 8640	10. ఎ. గోవిందస్వామి	- 7618	10. కె. శ్రీనివాస్	- 7684
11. జాజా మొయినుద్దీన్	- 8808	11. సయ్యద్ నసిరుద్దీన్	-11562	11. పి. హెచ్. జాల్ రెడ్డి	- 7267
12. జి. సంజీవరెడ్డి	- 7460	12. మహ్మద్ అబ్దుల్ జాని	- 9417	12. అబ్దుల్ సాదిఖ్ ఖాన్	- 7096
13. కొమిరెడ్డి రాములు	- 7687	13. మీర్జా రహీంబేగ్	- 7952	13. ఎమ్. ఎ. హాదీక్	- 8246
14. రంగ భాధన్	- 8641	14. డి. సుబ్రహ్మణ్యం	- 7868	14. అసిస్ సుల్తానాబేగ్	- 7068
15. మహ్మద్ సరవర్ అలీ	- 7950			15. అబ్దుల్ వాహిద్	-20655
16. అహమ్మద్ ఖాన్	- 7085			16. సయ్యద్ ఖాలెద్ అహమ్మద్	- 11661
17. అహమ్మద్ మొహియుద్దీన్	-7079				

1967 మార్చి పరీక్షలకు తరగతులు ప్రారంభమయ్యాయి

వయస్సు; విద్యార్హతతో ప్రమేయం లేదు.
సబ్జెక్టులు: (1) ఇంగ్లీషు. (2) తెలుగు లేక హిందీ లేక ఉర్దూ (3) హిస్టరీ (4) సివిక్సు (5) ఎకనామిక్స్
(ఎమ్ పి సి-బి పి సి)
బోధన భాష; తెలుగు-ఇంగ్లీష్-ఉర్దూ
కొరిపాటి సీట్లు ఉన్నాయి. తెలుగు మీడియంలో ఎవిలియేషన్ హాస్టల్ ట్యూషనుకూడా ఉన్నాయి.
1967 కు తరగతులు ప్రారంభమయ్యాయి. కొత్త అడ్మిషన్లు త్వరలో పూర్తిచేయబడుతాయి.
మరిన్ని వివరాలకుగాను ఎన్ వి. ద్వారా ఒక రూపాయి పంపండి

ఎమ్. వీ. బాసిత్
ఎమ్ కామ్ ఎల్ ఎల్ బి (ఉస్మానియా)
ఎఫ్ సి ఐ ఐ (లండన్)
ప్రిన్సిపాల్

(BAP)



తదుపరి మార్పు

దీపక్
హైదరాబాద్

రాజేశ్వర్
సికింద్రాబాద్

రామా-వరంగల్

అశోక్-నిజామాబాద్

Printed by K. R. Pattabhiram B.A. for the Proprietors of the Deccan Chronicle Press 36, Sarojini Devi Road, Secunderabad Managing Editor & Publisher: K. R. Nandagopal I.M.E.R. Editor: Gora Sastry.